

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం  fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 116 పేజీలు: 12 వెల: 8.00


తొలి ఓటరుగా విదేశాంగమంత్రి జైశంకర్

చార్‌ధామ్ యాత్రలో 56 మంది మృతి 5లో

# ముంచెత్తిన వాన

విజయవాడలో భారీ వర్షం

అనంతపురం, శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, నెల్లూరుకూడా జలమయం

రేమాల్ తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులు వర్షాలకు అవకాశం

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక



శనివారం విజయవాడలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రోడ్లు

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేమాల్ తుఫాన్‌గా మారుతున్న క్రమంలో సముద్ర తీర ప్రాంతాల్లోను, ఇతర ప్రాంతాల్లో శనివారం వానలు దంచి కొట్టాయి. విజయవాడలో శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉన్నా తీవ్ర ఉక్క పోతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.ఉన్నట్లుండి భారీ వర్షం ఎడతెరపి లేకుండా కురిసింది.దీంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్ని వాననీటితో నిండిపోయాయి.పలువురు పాదచారులు వానకు తడిసి ముద్దాయి పోయారు.వాన కొద్దిగా వెలసిన తరువాత రోడ్లన్ని పిల్లకాల్వలుగా మారి ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వచ్చింది. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి చేరడంతో బందరు, ఏలూరు రోడ్డుల నడుమ క్రాస్‌దారుల్లో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.గొల్లపూడి సమీపంలో 65వ జాతీయ రహదారిపైకి వాన నీరు వచ్చి చేరడంతో ద్విచక్ర వాహనాలు,కార్లు,లారీలు ముందుకు కదలడానికి ఇబ్బంది ఏర్పడింది. బెంజి సర్కిల్, మొఘల్రాజ పురం, ఏలూరు రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, బెంచి సర్కిల్,కరెన్సీనగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు >>2



భగ్గుమన్న

# 'గేమింగ్ జోన్'

- రాజ్‌కోట్‌లో భారీ అగ్ని ప్రమాదం
- ఇద్దరు చిన్నారులు, మహిళ సహా 27 మంది దుర్మరణం
- పలువురికి తీవ్రగాయాలు
- రాత్రి పొద్దుపోయే దాకా మంటలను ఆర్పుతూనే ఉన్న ఫైరింజన్లు
- మిగిలిన అన్ని 'గేమింగ్ జోన్'ల మూసివేతకు ఆదేశాలు

**రాజ్‌కోట్(గుజరాత్),మే 25:** రాజ్‌కోట్‌లో ఉన్న టిఆర్‌పి గేమ్‌జోన్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 27 మంది చనిపోయినట్లు తేలింది. వీరిలో ఇద్దరు చిన్నారులు ఒక మహిళ కూడా ఉన్నారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే హుటా హుటిన ఫైరింజన్లు ఆప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేపనిలో పడ్డాయి. అగ్నిప్రమాదానికి కల అసలు కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం మంటలనార్పే ప్రయత్నంలో ఉన్నామని, ఆచూకీ తెలియని వ్యక్తుల సమాచారం కానీ ఎలాంటి మెసేజ్‌లు బంధువులనుంచి తమకు అందలేదన్నారు. మంటలనార్పడం సమస్యాత్మకంగా మారిందని, ఏర్పాటుచేసిన తాత్కాలిక కట్టడం కూలిపోవడం,పైగా పెద్ద ఎత్తున వస్తున్న ఈదురు గాలులు కూడా మంటలను అదుపుచేసేందుకు అడ్డంకి అవుతున్నట్లు అగ్నిమాపక అధికారి ఐవిఖేర్ తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు.
మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ అధికారులకు ఆదేశాలు జారీచేసామని తీవ్రంగా గాయపడినవారికి తక్షణమే వైద్య సహాయం అందేటట్లు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పటేల్ ఆదేశించారు. ప్రమాద స్థలంలో రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజుభార్గవ్ స్వయంగా సహాయకకార్యక్రమాలను పర్య వేక్షిస్తున్నారు. ప్రమాదానికి గల కారణా >>2



## 56 మంది ప్రత్యేక పోలీసు అధికారులు

ఎన్నికల కౌంటింగ్‌కు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

పల్నాడు జిల్లాకు 8 మంది అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డిఎస్పీలు

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే నెల 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమిస్తున్నారు.ఆ మేరకు ఎపి డిజిపి హరిష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు.మొత్తం అన్ని జిల్లా ల్లోను ఇద్దరు ప్రత్యేక పోలీసు అధికారులు ఉంటారు.వీరిలో ఒకరు అడిషనల్ ఏస్పీ స్థాయి అధికారి,ఒకరు డీఎస్పీ స్థాయి అధికారులు ఉంటారు. ఎపిలో పోలింగ్ రోజు,తరువాత పలు హింసాత్మక ఘటనలు జరిగాయి. తిరుపతి, పల్నాడు, అనంత >>2

## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన 'గన్‌పౌడర్'

17 మంది దుర్మరణం

సహాయక చర్యలు ముమ్మరం



**చర్ల, మే25, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన వారం రోజుల్లో ఇది రెండవ ప్రమాదం తునికాకు సేకరణకు వెళ్లిన ఆదివాసీలు బొలెరో పికప్ వాహనం బోల్తా పడిన ఘటనలో 19 మంది చనిపోయిన ఘటన మరవక ముందే తాజాగా శనివారం ఉదయం మారో ఘోర ప్రమాదం జరిగింది. బెమెతారా జిల్లా బెర్లా బ్లాక్‌లోని పరిధిలోని బోర్సీ గ్రామంలో ఉన్న గన్‌పౌడర్ తయారీ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో బిల్డింగ్ మొత్తం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చాలా మంది వరకు భవన శిధిలాల కింద చిక్కుకున్నారు. ఫ్యాక్టరీలో పేలుడు శబ్ధం వినిగానే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. ఘటనపై వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది >>2

# ఆధారాలతోనే కేసులు నమోదు



పోలింగ్ అల్లర్ల నిందితులపై తగిన చర్యలు

ఇసి వద్ద ఉన్న సాక్ష్యాలు ఎవరికీ ఇవ్వలేదు

పిన్నెల్లిపై 10 సెక్షన్లతో కేసు నమోదు

రాష్ట్ర ఎన్నికల అధికారి ఎంకె మీనా

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు చోటు చేసుకున్న అల్లర్లలో ఎవ్వరిని అన్యాయంగా కేసుల్లో ఇరికించలేదని స్పష్టం చేసారు.ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదులతో పాటు,నేరారోపణలకు సంబంధించి కచ్చితమైన సాక్ష్యాధారాలున్నాయన్నారు. నిందితులు నేరానికి పాల్పడుతున్న అంశాలకు సంబంధించి సిసి పూటేజీలు, వెబ్‌కాస్టింగ్, వీడియోలు అన్ని పరిశీలించిన తరువాతనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అనుచిత విమర్శలు సరికాదన్నారు.ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసులో తామెవ్వరికి వీడియోలు ఇవ్వలేదన్నారు.తమ దగ్గర ఉన్న ఆధారాలు ఎవ్వరి దగ్గర లేవన్నారు. కొన్ని వీడియోలు వెళ్లాయంటున్నారు.వాటిని పరిశీలించేటప్పుడు, ఇతర మార్గాల్లో బయటకు వెళ్లాయో తమకు తెలియదన్నారు. ఇసి సమాచారాన్ని విచారణలో ఉండగా ఎవ్వరైన బయటకు పంపిస్తే అది నేరమే అవుతుందన్నారు. ఆ దిశలోను పరిశీలన,శిక్షలు ఉంటాయన్నారు. పిన్నెల్లి కేసులో పక్కా ఆధారాలున్నందునే ఆయనపై 10 సెక్షన్లతో కేసు నమోదు చేసామన్నారు.హైకోర్టు ఆదేశాల కారణంగా ఆయన అరెస్ట్ జరుగలేదన్నారు.హైకోర్టు తదుపరి ఉత్తర్వులను అనుసరించి ఆయన విషయంలో చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి ఆయన నరసరావుపేట పట్టణాన్ని దాటి వెళ్ళకూడదన్నారు.
జూన్ 4న ఎన్నికల కౌంటింగ్‌కు అనుమతి లేదన్నారు.రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ, ఘటనలు, ప్రసంగాలు,అల్లర్లపై అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు.వాటి పరిశీలించి సాక్ష్యాలను బట్టి ఇసి చర్యలు తీసుకుందన్నారు.ఏ ఫిర్యాదును నిర్లక్ష్యం చేసింది లేదన్నారు.రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన వారికి ఎన్నికల నిబంధనవళిని అనుసరించి హెచ్చరికలు జారీ చేసామన్నారు.పోలింగ్ అత్యధికంగా జరగడానికి వీలుగా ఓటరు అవకాశం కల్పించామన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిలో అత్యధికులకు గుర్తింపు కార్డులు ఇచ్చామన్నారు.ఎక్కడా రిగ్గింగ్ జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.



## వైఎస్సార్సీకి భారీ మెజారిటీ తథ్యం

కూటమికి భంగపాటు తప్పదు: సజ్జల

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్ అంచనాలకు అనుగుణంగానే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎ, ఎంపీ సీట్లు గెలుచుకుంటున్నామని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.కూటమికి ఈ ఎన్నికలు తీవ్ర భంగపాటును కలిగిస్తాయన్నారు.ఈ ఎన్నికలో వైనాట్ 175 అనే >>2



ఓటువేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఓటువేసిన సిఇసి రాజీవ్ కుమార్

# ఆరో విడతలో 60 శాతం

58 నియోజకవర్గాల్లో పోలింగ్

బెంగాల్‌లో చెదురుమదురు ఘటనలు

**న్యూఢిల్లీ, మే25:** సార్వత్రిక ఎన్నికల్లో జరుగుతున్న చిట్టచివరి రెండు విడతల ఎన్నికలపై రాజకీయ పార్టీల అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం 58 నియోజకవర్గాల్లో జరిగిన ఆరో విడత ఎన్నికల పోలింగ్ సగటున 59.12 శాతం నమోదయింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలితప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ చెదురుమదురు సంఘటనలమధ్య పూర్తి అయింది. పోలింగ్‌ముగిసినప్పటికీ అనేకచోట్ల ఇప్పటికీ ఓటర్లు క్యూల్లో నిలుచునే ఉన్నారు. ఆరోవిడత పోలింగ్‌లో పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 78శాతం ఓటింగ్ నమోదయింది. బీహార్‌లో 53.190శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03శాతం పోలింగ్‌నమోదయినట్లు వార్తలందాయి. ఈ రెండురాష్ట్రాల్లోను పోలింగ్ మందకొడిగా సాగింది. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలకు ఒకేవిడతలో పోలింగ్‌ముగిసింది. మొత్తంగాచూస్తే 54.37శాతం పోలింగ్ ఉన్నట్లు తేలింది.
హర్యానాలో 58.24శాతం, ఒడిశాలో 59.92 శాతం, జార్ఖండ్‌లో 62.66శాతం పోలింగ్ నమోదయింది. ఇక జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్ రాజౌరి లోక్‌సభ నియోజకవర్గంలో 51శాతం పోలింగ్ నమోదయింది. జమ్ము కాశ్మీర్‌లో మిలిటెన్సీ ప్రారంభం అయిన 1989 తర్వాత ఇదే అత్యధిక పోలింగ్‌శాతం అని అధికారులు చెపుతున్నారు. ఎన్నికల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి జైశంకర్, పిడిపి అధినేత్రి మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ, ఢిల్లీ సిఎం >>2

## మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

నక్సల్స్ స్వచ్ఛందంగా లొంగిపోవాలి

వారికి గిరిజనుల సహకారం లేదు

అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



శనివారం స్వాధీనం చేసుకున్న మావోయిస్టుల డంప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ, ఎఎస్పీ

**పాడేరు,మే25,ప్రభాతవార్త:** పోలీస్ పార్టీ బలగాలను హతమార్చాలని లక్ష్యంతో సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నామని డంప్‌లో మందుగుండు పాత్రలు, పేలుడు పదార్థాలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ బావజాలాలతో కూడిన విప్లవ సాహిత్యాలు, కరపత్రాలు లభ్యం అయ్యాయని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎస్పీ డంప్‌లో స్వాధీనం చేసకున్న వివరాలనువెల్లడించారు. అల్లూరి జిల్లా జికెవీధి మండలం గాలికొండ పంచాయితీ సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పనసలబంద గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో మావోయిస్టులు కోసం కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను ముందస్తు సమాచారం మేరకు స్పెషల్ పార్టీతో బలగాలతో వెళ్లి గుర్తించి వెలికితీయడం జరిగిందన్నారు. ఈ భారీ డంప్‌లో స్టీల్‌క్యారేజ్ మందు పాత్రలు-6, డైరెక్షనల్ మైన్స్-2, పేలుడు పదార్థాలు-150 మీటర్లు పొడవుగల ఎలక్ట్రీకల్ వైర్,మేకులు మరియు ఇనుపనట్లు-5 కేజీలు,మావోయిస్టులు సాహిత్య పత్రాలు, >>2

## నేడు జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష

ఎపి నుంచి 21,844, తెలంగాణ నుంచి 24,121 మందికి అర్హత

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న ఐఐటీల్లోని ఇంజనీరింగ్ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2024 పరీక్ష నేడు(ఆదివారం) జరగనుంది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17,385 బీటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 2,50,284 మంది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించగా.. వారిలో 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకి ఏపీలో26 కేంద్రాలను, తెలంగాణలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి >>2

ఫ్రాన్స్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సమ్మె

70% విమానాలు రద్దు 5లో



ఓటువేసిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



ఓటువేసిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ

# ఆరో విడతలో 60 శాతం

>> అరవింద్‌కేజ్రీవాల్‌కుటుంబంతోసహా వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. క్రికెటర్లు కపిల్‌దేవ్, మహేంద్రసింగ్ ధోనీలు కూడా తమ ఓట్లు ఉన్న పోలింగ్ బూత్‌లకు వచ్చి ఓటువేసి అందరినీ ఆకర్షించారు. ఆరోవిడతలో బెంగాల్‌లోని ఝర్‌గ్రామ్‌లో బిజెపి అభ్యర్థిపై రాళ్లురువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇదిలా ఉంటే జార్ఖండ్‌లోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాల్లో 62.16శాతం పోలింగ్ నమోదయింది. జార్ఖండ్ లోని గిరిధ్, ధన్‌బాద్, రాంచి, జంషెడ్‌పూర్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. జంషెడ్ పూర్‌లో అత్యధికంగా 66.79శాతం, గిరిధ్‌లో 65.44శాతం, ధన్‌బాద్‌లో 58.90శాతం, రాంచిలో 58.80శాతం పోలింగ్ నమోదయింది. ఇక బీహార్‌లో 52.80శాతం నమోదయింది. 1.49 కోట్లమంది ఓటర్లు 8 నియోజకవర్గాల్లో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పశ్చిమ చంపారన్‌లో అత్యధికంగా 56.96శాతం నమోద యింది. తర్వాత వైశాలిలో 56.11శాతం, పూర్వి చంపారన్‌లో 55.80శాతం, వాల్మీకి నగర్‌లో 54.81 శాతం, షియోహార్‌లో 54.37శాతం, మహరాజ్‌గంజ్‌లో 49.15శాతం,గోపాల్‌గంజ్‌లో 48.71శివాన్‌లో 47.49శాతం ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పూర్తి స్థాయిలో మొత్తంముగిసే సరికి పోలింగ్‌శాతంలో మార్పులు ఉండవచ్చని కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇక ఒడిశాలో అయితే ఆరు లోక్‌సభ స్థానాల్లో 59.72శాతం పోలింగ్ నమోదుకాగా 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు సైతం ఇదేస్థాయిలో పోలింగ్ నమోదయింది.

సంభల్‌పూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 66.67శాతం పోలింగ్ నమోదయిందని, అసెంబ్లీ సెగ్మెంట్‌లో పల్లహారాలో 73.86శాతం ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి తెలిపారు. మొత్తం 18.36 లక్షలమంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్న జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్ రాజౌరిలో 52శాతం పోలింగ్ నమోదయింది. సురాన్‌కోట్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 68.56శాతం నమోదు కాగా రాజౌరిలో 67.09శాతం నమోదయింది ఇక అనంతనాగ్, అనంతనాగ్‌వెస్ట్, కుల్గాం అసెంబ్లీ నియోజకవర్గాలపరిధిలో 35శాతం మాత్రమే ఓటర్లు పోలింగ్‌లోపాల్గొన్నారని తేలింది. కొన్ని వందలమంది తమ పార్టీకార్యకర్తలను అదుపులోనికి తీసుకుని పోలింగ్‌కేంద్రాలకు వెళ్లనీయకుండాపోలీసులుఅడ్డుకున్నారని రాజౌరి పిడిపి అభ్యర్థి మాజీ సీఎం మహబూబా ముఫ్తీ నిరసనప్రదర్శన నిర్వహించారు.

# 'గన్‌పౌడర్'

>> స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శిధిలాల క్రింద చిక్కుకున్న వారి కోసం యుద్ధ ప్రాతిపదికపైన సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యలు చేపడుతున్న కొద్ది ఒక్కొక్క మృతదేహం లభ్యమైంది. ఈ పేలుడు ఘటనలో 17 మృతదేహాలను శిధిలాల నుంచి బయటికి తీసారు. అనంతరం అంబులెన్స్ సహాయంతో పోస్టు మార్టానికి పంపించారు. గాయాలపాలైన పలువురిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పేలుడు సంభ వించడానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. గన్ ఫౌడర్ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడు ఘటనపై ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## SINGAM KUIL WHITE SATURDAY

DrawDate on:25/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 697157
2nd Prize Rs.7000/- 95386
3rd Prize Rs.3500/-
22488 34810 37553 40728 41707
44202 52700 52781 66951 92508
4th Prize Rs.200/-
0617 2323 2370 3719 3878 4864 5769
5868 8067 9838
5th Prize Rs.100/-
0265 1874 1897 5577 7247 7388 7509
7700 8708 9918
6th Prize Rs.50/-
0006 2222 4047 5471 6231 7952 8967
0131 2269 4101 5544 6423 7978 9011
0165 2452 4125 5552 6573 8322 9108
0307 2592 4519 5610 6705 8373 9142
0356 2666 4578 5619 6718 8453 9202
0416 3272 4594 5625 6722 8454 9279
0552 3274 4702 5719 6922 8481 9437
0854 3305 4762 5797 7008 8491 9489
1163 3416 4861 5867 7250 8561 9553
1183 3783 4962 5898 7618 8573 9946
1703 3866 4981 5932 7677 8606
1905 3954 5091 5970 7697 8664
2019 3970 5114 6153 7771 8757
2061 3984 5291 6169 7817 8772
2075 4009 5391 6217 7887 8811

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 712416
2nd Prize Rs.7000/- 96981
3rd Prize Rs.3500/-
14140 19939 24786 28481 45257
48282 51690 67231 76453 84743
4th Prize Rs.200/-
0511 2458 2512 3659 4592 7705 8520
8857 9101 9769
5th Prize Rs.100/-
0064 0785 1137 1945 2266 2565 2673
4737 6291 6644
6th Prize Rs.50/-
0026 2167 3999 5432 6034 8035 9073
0163 2405 4079 5522 6163 8276 9118
0341 2438 4211 5565 6265 8311 9369
0619 2672 4220 5578 6301 8358 9506
0766 2727 4300 5615 6348 8376 9550
0810 2967 4326 5616 6475 8573 9645
1064 2991 4436 5660 6656 8649 9666
1128 3051 4659 5713 6693 8657 9703
1181 3118 4691 5717 7555 8706 9814
1470 3227 4697 5727 7681 8774 9908
1549 3367 4734 5805 7683 8846
1780 3433 4796 5807 7900 8870
1871 3472 4867 5892 7913 8886
1872 3548 5036 5923 7917 8905
2052 3891 5304 6002 7950 8908

## ROSA DEAR DIAMOND SATURDAY

DrawDate on:25/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 945591
2nd Prize Rs.7000/- 85440
3rd Prize Rs.3500/-
05535 09330 10735 27611 43319
66147 70219 92789 95003 95513
4th Prize Rs.200/-
1563 1640 2703 5068 5878 6592 7280
7547 9029 9086
5th Prize Rs.100/-
0799 0911 1396 1484 1746 2522 6046
6277 9613 9889
6th Prize Rs.50/-
0098 2273 3347 4714 6572 8137 9006
0618 2326 3425 4868 6722 8160 9052
0761 2396 3472 4898 6777 8218 9135
0914 2422 3510 4963 6837 8279 9140
1067 2577 3811 5112 7045 8303 9518
1072 2590 4018 5142 7092 8400 9535
1108 2657 4046 5166 7172 8491 9701
1171 2662 4049 5175 7234 8565 9798
1190 2843 4165 5185 7256 8619 9819
1245 2884 4189 5726 7430 8721 9959
1251 2933 4198 6030 7487 8745
1646 2938 4235 6260 7856 8785
1834 3057 4257 6433 7917 8869
2050 3125 4422 6478 8046 8975
2218 3309 4469 6551 8086 8981

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 188788
2nd Prize Rs.7000/- 01294
3rd Prize Rs.3500/-
29528 43352 45936 50243 56677
66856 76508 78413 80215 85572
4th Prize Rs.200/-
0869 1878 2267 2840 4962 6019 6249
7188 7900 8919
5th Prize Rs.100/-
0040 0244 0892 2151 2363 2490 4890
5751 6958 8930
6th Prize Rs.50/-
0118 1771 3416 4175 5061 7749 9184
0342 1869 3554 4231 5421 7851 9293
0350 1911 3566 4233 6301 8144 9508
0387 2038 3620 4357 6362 8243 9651
0557 2095 3709 4361 6422 8277 9667
0580 2217 3819 4458 6469 8490 9721
0583 2225 3910 4479 6572 8501 9820
0641 2297 3921 4521 6754 8618 9981
1047 2378 3935 4658 6905 8638 9987
1095 2395 3967 4825 7143 8709 9996
1118 2568 4024 4892 7447 8897
1142 2623 4067 4930 7468 8993
1297 2798 4143 4953 7613 9072
1608 2984 4149 4967 7639 9137
1761 3140 4153 5024 7655 9163

## THANGAM VAIRAM SKILL SATURDAY

DrawDate on:25/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 672207
2nd Prize Rs.7000/- 52016
3rd Prize Rs.3500/-
08670 18559 34718 35569 58576
66417 82248 82535 96992 99544
4th Prize Rs.200/-
0857 1181 1213 1398 1450 1760 2974
5438 6081 6843
5th Prize Rs.100/-
3473 3605 4780 5336 6058 7139 7882
7911 9066 9309
6th Prize Rs.50/-
0000 1151 2672 4154 5487 6251 8292
0089 1196 2953 4159 5517 6341 8387
0181 1444 3018 4315 5593 6360 8457
0209 1494 3102 4352 5630 6372 8772
0212 1495 3112 4433 5636 6627 8951
0234 1593 3135 4474 5673 6830 9019
0274 1669 3166 4786 5696 7385 9033
0338 1688 3348 4797 5722 7506 9542
0372 1831 3362 5062 5797 7691 9781
0475 1989 3470 5120 5864 7924 9914
0814 2005 3600 5135 5926 7955
0838 2187 3758 5282 6034 8030
1067 2202 3917 5283 6093 8043
1073 2451 3968 5323 6184 8138
1134 2483 4051 5453 6185 8154

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 863683
2nd Prize Rs.7000/- 94440
3rd Prize Rs.3500/-
11827 44496 51798 57664 82274
82986 84425 89821 90340 98086
4th Prize Rs.200/-
0145 0633 2230 2539 2824 4022 4989
7327 8899 9847
5th Prize Rs.100/-
1289 1494 2793 2810 3491 7047 7502
7908 8347 8719
6th Prize Rs.50/-
0029 1694 3713 4662 6213 7863 9120
0285 1797 3725 4718 6379 7988 9123
0323 1803 3764 4752 6698 8194 9321
0326 1905 3883 4769 6813 8291 9339
0486 2054 3928 4920 6900 8319 9565
0660 2280 3929 4963 6927 8520 9653
0678 2366 4048 5029 7186 8572 9681
0696 2553 4101 5191 7190 8628 9728
0823 2712 4106 5253 7222 8676 9764
0841 2887 4272 5290 7305 8768 9938
1298 3090 4301 5555 7425 8820
1359 3211 4336 5644 7480 8853
1470 3235 4513 6001 7485 8869
1555 3367 4552 6181 7692 8932
1557 3463 4558 6196 7746 8957

## NALLANERAM MANI SKILL SATURDAY

DrawDate on:25/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 624432
2nd Prize Rs.7000/- 44466
3rd Prize Rs.3500/-
05817 07250 45803 59473 65138
74127 89448 89841 94305 97012
4th Prize Rs.200/-
0050 0107 0145 0478 0484 0999 2728
4803 8307 8653
5th Prize Rs.100/-
0256 0425 0861 3062 3387 6427 7077
8693 8848 8872
6th Prize Rs.50/-
0044 1462 2681 4246 5479 7103 9217
0047 1469 2783 4260 5606 7276 9391
0079 1872 2853 4453 5629 7365 9397
0226 1943 2859 4488 5682 7533 9410
0315 2022 2986 4732 5852 7727 9614
0336 2085 3051 4752 5927 7768 9650
0354 2192 3101 4814 6023 7842 9693
0400 2196 3254 4860 6121 7943 9708
0508 2296 3602 4899 6293 8212 9859
0620 2325 3763 4959 6536 8365 9879
0640 2326 3770 4984 6675 8490
0808 2516 3821 5064 6695 8698
0911 2566 3875 5289 6728 8899
1061 2568 4016 5291 6800 9158
1337 2628 4156 5411 7010 9198

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 574787
2nd Prize Rs.7000/- 88772
3rd Prize Rs.3500/-
00884 22944 24506 24770 26215
26991 46248 57191 75021 95567
4th Prize Rs.200/-
0951 1278 3780 5709 7153 8120 8246
8430 8862 9514
5th Prize Rs.100/-
0493 1702 3943 4133 4548 4842 7364
7728 8451 9754
6th Prize Rs.50/-
0051 1667 3075 3932 5178 7097 8728
0130 1707 3155 3992 5225 7247 8741
0173 1715 3169 4103 5275 7368 8900
0417 1855 3351 4104 5383 7388 9101
0529 1870 3518 4348 5425 7466 9157
0536 2135 3537 4424 5573 7648 9283
0574 2143 3542 4492 5895 7927 9334
0668 2361 3567 4508 6450 7966 9357
0733 2392 3627 4597 6531 7973 9869
0770 2489 3648 4631 6652 8000 9959
0869 2774 3654 4758 6666 8404
1026 2816 3713 4884 6829 8533
1265 2831 3776 4971 6865 8622
1342 2849 3808 4999 6913 8655
1384 2925 3829 5025 6929 8673

## KUMARAN VISHNU WAVE SATURDAY

DrawDate on:25/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 374789
2nd Prize Rs.7000/- 47914
3rd Prize Rs.3500/-
06726 15788 22845 31670 36075
44381 51801 62259 86644 93804
4th Prize Rs.200/-
0845 1792 5914 6192 6699 6757 8089
8659 8682 8789
5th Prize Rs.100/-
1263 1506 1879 2056 2370 2605 3631
4369 6325 6414
6th Prize Rs.50/-
0251 1668 3253 4024 5716 7287 9270
0347 1699 3264 4027 5718 7304 9429
0493 1711 3366 4171 5719 7683 9468
0541 1880 3411 4347 5753 7856 9498
0552 1896 3594 4408 5842 7870 9512
0640 2280 3614 4627 6067 7904 9600
0766 2304 3632 4703 6117 8090 9780
1007 2678 3645 4776 6131 8398 9932
1176 2698 3652 4910 6145 8480 9972
1285 2772 3679 5142 6486 8543 9991
1382 2890 3682 5389 6534 8672
1383 2925 3759 5492 6598 8696
1419 2989 3908 5651 6912 8775
1470 3027 3939 5657 6970 8934
1507 3067 3975 5668 7052 9002

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 738334
2nd Prize Rs.7000/- 53561
3rd Prize Rs.3500/-
00681 31025 33330 35766 52603
75174 78682 90650 99443 99845
4th Prize Rs.200/-
1403 2167 2445 3011 3324 3963 5484
6718 7085 9498
5th Prize Rs.100/-
0971 2656 3610 4003 4289 5173 7405
7648 9844 9984
6th Prize Rs.50/-
0282 2189 3511 4964 6498 7770 8712
0585 2192 3590 5102 6576 7853 8777
0697 2259 3669 5319 6754 7941 9033
0974 2458 3715 5439 6826 8044 9376
1132 2484 3856 5533 6969 8046 9403
1301 2640 3954 5536 7103 8106 9408
1318 2646 4012 5654 7149 8124 9502
1347 2852 4121 5814 7265 8224 9663
1379 2902 4169 5836 7333 8235 9678
1499 2925 4186 6134 7416 8396 9951
1543 2961 4276 6232 7456 8518
1808 3018 4349 6298 7548 8552
1821 3312 4610 6339 7584 8564
1846 3465 4644 6392 7597 8607
2028 3476 4819 6433 7697 8646

## SWARNALAXMI LION GOLD SATURDAY

DrawDate on:25/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 153422
2nd Prize Rs.7000/- 64330
3rd Prize Rs.3500/-
18507 29222 31492 42351 53889
64760 75446 86540 97412 97525
4th Prize Rs.200/-
1600 2088 3629 4642 5335 6914 9237
9649 9773 9811
5th Prize Rs.100/-
0137 1210 1369 2156 3337 3980 5168
5367 5421 9315
6th Prize Rs.50/-
0048 1609 3019 4794 6430 8235 8987
0050 1763 3021 4882 6436 8315 9007
0270 1773 3061 4885 6521 8414 9174
0314 1867 3204 4992 6631 8421 9266
0547 1879 3531 5077 6679 8473 9386
0560 2021 3549 5204 6694 8491 9607
0608 2228 3665 5214 6980 8513 9689
0654 2307 3950 5684 7148 8576 9743
0770 2372 4142 5954 7386 8753 9779
0857 2397 4324 6109 7436 8797 9865
1069 2540 4344 6147 7529 8832
1083 2686 4379 6249 7689 8844
1088 2734 4618 6291 7729 8857
1276 2790 4626 6317 8083 8863
1328 2797 4644 6395 8183 8951

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 863134
2nd Prize Rs.7000/- 85898
3rd Prize Rs.3500/-
17471 28664 39419 41327 41832
52628 63383 74862 85579 96388
4th Prize Rs.200/-
1154 1488 5767 6270 6680 6912 8548
9051 9215 9839
5th Prize Rs.100/-
2680 2868 3015 3706 4838 4915 5646
5941 6742 9661
6th Prize Rs.50/-
0245 2068 3533 4616 5828 7274 8228
0295 2133 3762 4619 5940 7284 8441
0296 2402 3799 4657 5981 7345 8492
0312 2484 3996 4810 6174 7367 8884
0445 2494 4030 4821 6222 7441 8902
0515 2698 4206 5097 6231 7529 9045
0786 2786 4209 5144 6400 7552 9303
0856 2800 4262 5259 6495 7652 9402
0978 2911 4352 5287 6501 7713 9540
1450 3064 4353 5355 6651 7771 9940
1517 3140 4369 5439 6721 7892
1675 3172 4374 5479 6921 7927
1696 3285 4418 5505 6955 8088
1806 3396 4533 5732 6990 8105
1982 3415 4584 5779 7107 8155

# ముంచెత్తిన వాన

>> ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది.కొర్నేస్ నగర్,సుందరయ్యనగర్ ప్రాంతాల్లో వాన నీరు రోడ్డు మీదకు చేరడంతో జనం ఇబ్బంది పడ్డారు.వాన దెబ్బకు తోపుదు బండ్లు,టిక్కిల్లో వ్యాపారాలు చేసుకునే వారికి ఇబ్బంది కలిగింది.అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో భారీ వర్షం కురిసింది.ఈ వానలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూడగవి చెరువు అలుగుపారుతోంది. విడపనకల్లు మండలంలో పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు నెలకు ఒరిగాయి.దీంతో 19 గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. పెంచులపాడు-పొలికి, పాల్తూరు-గోవిందవాడ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. మచిలీ పట్టణం, శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో వాన ప్రభావంతో ప్రజలు ఇబ్బంది పడ్డాయి. నెల్లూరులో వానలకు రోడ్లలన్ని జలమయంగా మారాయి.రోడ్లపై వాహనాలు వాన నీటి కారణంగా నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది.కాకినాడ నగరంపైన వాన తీవ్ర ప్రభావం చూపింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని పలు ప్రాంతాలపై వాన ప్రభావం ఉంది.మరో రెండు రోజులు వానలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖాధికారులు తెలుపుతున్నారు.రేమాల్ తుఫాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోమవుతున్నందున మత్స్యకారులు ఎవ్వరు చేపల వేటకు వెళ్ళవద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.తీర గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తుంది.

సముద్ర సందర్శకులు కుడా తీర ప్రాంతానికి చాలా దూరంలో ఉండాలని హెచ్చరించింది.ఇక వర్షపాతం విషయానికి వస్తే ఈ ఉదయానికి వాతావరణ శాఖ ప్రకటించిన సమా చారాన్ని అనుసరించి కర్నూలు జిల్లా తాళ్ళగోకుల పాడులో 147 మిల్లిమీటర్లు, కాకినాడ రూరల్‌లో 103 మిల్లి మీటర్లు, పిఠాపురంలో 67.75 మిల్లిమీటర్లు, శంఖవరంలో 67 మిల్లిమీటర్లు వర్షం కురిసింది.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణ నుంచి భారీ స్థాయిలో వానలు తెరిపిస్తూ కురుస్తున్నాయి.

# జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష

>> 24,121 మంది అర్హత సాధించగా.. మొత్తం అర్హత సాధించిన వారిలో 9.6 శాతం మంది ఉన్నారు. ఏపి నుంచి జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో 8.7 శాతంగా ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా.. అర్హత సాధించిన వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి 18.3 శాతం మంది ఉన్నారు.

**అడ్వాన్స్‌డ్‌కి 2,50,284 మంది అర్హత..**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కి ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు స్వీకరించారు. జెఇఇ అడ్వాన్స్‌కి ఏప్రిల్ 25న ప్రకటించిన మెయిన్ ఫలితాల అనంతరం కటాఫ్ మార్కులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జనరల్ కేటగిరి విద్యార్థులకు 93.23 పర్సంటైల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 81.32 పర్సంటైల్, ఓబీసీ కేటగిరిలో 79.67 పర్సంటైల్, ఎస్సీ కేటగిరిలో 60.09 పర్సంటైల్, ఎస్టీ కేటగిరిలో 46.69 పర్సంటైల్, దివ్యాంగులకు 0.0001గా నిర్ణయించారు. జేఈఈ మెయిన్-2024లో రెండు సెషన్‌లలో పైన తెలిపిన కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2,50,284 మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించగా.. 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు పేపర్-1(బీటెక్) పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 (బీఆర్క్, ప్లానింగ్) పరీక్షను నిర్వ హించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 9న ప్రకటించనున్నారు.

**జూన్ 9న ఫలితాలు.. 10 నుంచి జోసా కౌన్సెలింగ్**

జేఈఈ అడ్వాన్స్‌డ్ -2024 ఫలితాలను జూన్ 9న విడుదల చేయనున్నారు. ఆ తరువాత జూన్ 10 నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు. ఆదివారం అడ్వాన్స్‌డ్ పరీక్ష ముగిసిన తరువాత ఈ నెల 31న అభ్యర్థుల రెస్పాన్స్‌షీట్స్ అందుబాటులో ఉంచనున్నారు. జూన్ 2న ప్రాథమిక కీని విడుదల చేయనున్నారు. జూన్ 3 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 9న తుది కీని విడుదల చేసి.. ఫలితాలను ప్రకటించనున్నారు.

**అభ్యర్థులకు సూచనలు..**

అభ్యర్థులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్‌ను అమలు చేయాలి. షూలుధరించి పరీక్షకి హాజరు కాకూడదు. పెద్ద పెద్ద బటన్‌లతో కూడిన వస్త్రాలను సైతం ధరించకూడదని నిబంధనలు అమలు చేయనున్నారు. నిమిషం నిబంధనను అమలు చేయనున్నారు.



శనివారం మావోయిస్టుల డంప్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్‌ఐలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ

# డంప్ స్వాధీనం

>> కరపత్రాలతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టులు బావజాలాతో ఉన్న పుస్తకాలు లభ్యం అయ్యియని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.అయితే ఈ భారీ డంప్‌లో ఉన్న పేలుడు పదార్ధాలు మావోయిస్టులకు ఎలా లభించాయి దీనికి ఆర్థిక సహాయం ఎవరు అందించారనే కోణంలో ధర్యాప్తు జరుపుతున్నామని వివిద ప్రాంతాలలో ఆధారాల కోసం గాలింపు చర్యలు పోలీస్ శాఖ చేపట్టినట్టు ఎస్పీ తెలిపారు.మావోయిస్టుల డంప్ పోలీస్ పార్టీల బలగాలను హాతమార్చాలనే ఉద్దేశ్యంతోనే నిషేదిత సిపిఎం మావోయిస్టు పార్టీ సీనియర్ కేడర్ పెట్టినట్టు గుర్తించామని ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేసారు.

అలాగే అల్లూరి జిల్లా పరిధిలో మావోయిస్టు పార్టీ దాచిన డంప్‌లన్నీ అతి త్వరలో రికవరీ చేస్తామని ఎస్పీ తెలిపారు.గిరిజన ప్రజలంతా ప్రశాంత జీవనాన్ని గడపాలని మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు కాలం చెల్లిందని, గిరిజన ప్రజలు కూడా ఈ మావోస్టు పార్టీకి దూరంగా ఉండి వారి కుట్రపూరిత ప్రణాళికలపై జాగ్రత్తగా ఉండాలని గిరిజనులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.మావోయిస్టుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని గిరిజన ప్రాంత యువతీ యువకులు గిరిజన ప్రాంత అభివృద్ధికి పాటు పడాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.ప్రభుత్వం మావోయిస్టుల కోసం జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియను ప్రారంభించిందని కొనసాగిస్తుందని మావోయిస్టులు మావోయిజాన్ని విడిచిపెట్టి స్వచ్ఛంధంగా లొంగిపోవాలని లొంగిపోయిన మావోయిస్టులకు, సభ్యులకు ప్రభుత్వం పరంగా వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.అల్లూరి జిల్లాలో మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని వారికి గిరిజన ప్రజల నుంచి సహాయ సహకారాలు అందటం లేదని ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.

ఈ సందర్భంగా డంప్ స్వాధీనం చేసుకున్న చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్ శివకిశోర్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, చింతపల్లి ఆర్ఎస్ఐ జాన్ రోహిత్ జిమెయిల్,ఎస్ఐ శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.అంతేకాకుండా ఎస్ఐలకు ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులను ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు.ఈ సమావేశంలో ఎస్‌బి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్,హిమగిరి,పాడేరు ఎస్ఐ రంజిత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

**సంగారెడ్డి బ్యూరో మే 25,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల్ల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలో శనివారంసాయంత్రం బారీ అగ్గిప్రమాదం జరిగింది. స్థానిక పారిశ్రామిక వాడలోని ఒక స్క్రాప్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద మంటలు చెలరేగాయి. ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు .స్థానిక మైత్రీ డ్రగ్స్ ఎదురుగా ఉన్న స్క్రాప్ షాపులో జరిగిన అగ్నిప్రమాదంలో ఆస్తీనష్టం విలువ తెలియాల్సి ఉంది.ప్రమాదం జరిగిన స్క్రాప్‌షాపుకు ఏలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని స్థానికులు ఈసందర్భంగా మాట్లాడుతూ ఆరోపించారు. అగ్నిమంటలను ఆర్పడానికి మూడు ఫైర్ ఇంజన్‌లతో, అధికారులు శ్రమించారు. పారిశ్రామిక వాడలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు వినతులు చేసిన ప్రయోజనంలేకపోయిందని స్తానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా స్క్రాప్‌షాపులు నిర్వహిస్తున్నాప్పటికి సంబందిత అధికారుల తనిఖీలు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈవిషయమై జిల్లా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఫైర్ ఇంజన్లను ఘటన స్థలానికి పంపించామని అన్నారు.

# భగ్గుమన్న 'గేమింగ్ జోన్'

>> లపై దర్యాప్తు జరుపుతున్నామని ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఏదేని అజ్ఞాతవ్యక్తుల విద్వంసక చర్యలా అన్న కోణంపైనా దర్యాప్తుచేస్తామని రాజుభార్గవ్ తెలిపారు. మంటలను అదుపుచేసి సహాయకచర్యలు పూర్తయిన తర్వాతమాత్రమే ఎంతమంది చనిపోయారన్న సంఖ్య వెలుగులోకి వస్తుందన్నారు. అంతేకాకఉండా నగరంలో ఉన్న గేమింగ్‌జోన్లు అన్నింటిని మూసివేయాలని ఆదేశాలు కూడా జారీచేసామని కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉంటే వెల్లువలా ఎగిసిపడిన మంటలకు తోడు దట్టమైన పొగలు సుమారు ఐదు కిలోమీటర్లు దూరం వరకూ వానయపించాయి. మంటల్లో ఎక్కువమంది భయపడి చనిపోయినవారు చిన్నపిల్లలే అని భావిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం 30 మంది చిన్నారులు వారి తల్లితండ్రులు ఈ కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి ఉన్నారని తేలింది. గేమింగ్‌యూనిట్‌లోని ఎయిర్‌కండిషనింగ్ యూనిట్‌లో పేలుడు సంభవించి మంటలకు కారణం అయింది. మొత్తం గేమింగ్‌జోన్‌కు ఈమంటలు వ్యాపించి దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఎసిలోని షార్ట్‌సర్క్యూట్‌వల్లనే ఈప్రమాదంజరిగిందని ప్రాథమికంగా చెపుతున్నారు.

# వైఎస్సార్సీకి భారీ మెజారిటీ తథ్యం

>> నినాదంతో ప్రజల మధ్యకు వెళ్లామన్నారు. సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోను, కేంద్రంలోను ఇసి పనితీరు అనుమానం కలిగించేదిగా ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేయాలంటే జగన్‌నే ఉండాలని ఆశించారన్నారు.అందుకే వృద్దులు,మహిళలతో సహా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ పార్టీకి ఓటు వేసారన్నారు.పెరిగిన పోలింగ్ శాతం తమ పార్టీకి అనుకూలమన్నారు. ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు అమలు సాధ్యంగాని పథకాలతో మేనిఫెస్టో జనం ముందుకు తీసుకుని వచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని నమ్మలేదన్నారు.గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు.ఈ విషయం ప్రజలకు తెలుసునన్నారు.తామేప్పుడు వర్గ రాజకీయాలు చేయలేదన్నారు.అందుకే ప్రజలందరు తమతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాల్లో చోటు చేసుకున్న అల్లర్లుకు టిడిపి బాధ్యత వహించాలన్నారు.జరిగిన ఘటనలపై ఒక దృష్టి కోణాన్ని టిడిపి అనుకూల మాధ్యమాలు ప్రచారం చేస్తున్నాయన్నారు.ఘటనల్లో తమ పార్టీ ఉన్నారా? లేదా? అనే విషయంపై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు.కొందరు రాజకీయ వేత్తలు తమ పార్టీ వారిపై అభూత కల్పనలు చేయడంతో పాటు,ఏ శిక్ష వేయాల్లో కూడా బహిరంగంగానే చెబుతున్నారన్నారు.అంటే వ్యవస్థలు వారి చేతిలోకి వచ్చాయనే భ్రమలో ఉన్నారా? అని సజ్జల ప్రశ్నించారు.

నేరం చేసేది,ఇతరుల మీద నెట్టేది తెలుగుదేశం పార్టీనేనన్నారు. కొన్ని వ్యవస్థలను మేనేజ్ చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలని వారు ప్రయత్నిస్తున్నారన్నారు.ఈ ఎన్నికలు వారి ఆటలకు,అహంభావానికి అడ్డకట్ట వేస్తాయన్నారు. మళ్లీ జగన్ సిఎం కావడాన్ని చంద్రబాబు ఆపలేదన్నారు. ప్రజా నిర్ణయాన్ని తలకిందులు చేసే శక్తి అతని లేదన్నారు. సిఎం జగన్‌పై పనికిమాలిన చోటా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు.వారికి ఎన్నికల ఫలితాలే గట్టి బుద్ది చెబుతాయన్నారు.

మాచర్ల పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వాస్తవాలను బయటకు రాకుండా ఏకపక్షంగా ఇసి నిర్ణయాలు తీసుకుందన్నారు. ధ్వంసం చేసే అంశంపై వీడియోలను గోప్యతను తాము పాటించామని, వెబ్‌కాస్టింగ్ ద్వారా అవి తీసుకున్నట్లు సిఇఒ చెప్పారన్నారు.ఈ విషయాన్ని ఇసి కన్నా ముందు లోకేష్ అనడమేకాకుండా కొన్ని మార్ఫింగ్ వీడియోలు విడుదల చేసారన్నారు. ఇదెలా సాధ్యమన్నారు.తమ వద్ద నుంచి వీడియో ఎలా వెళ్లిందో తమకు తెలియదని సిఇఒ అనడం బాధ్యతా రహితమన్నారు.

# ప్రత్యేక పోలీసు అధికారులు

>> పురం జిల్లాల్లో అల్లర్లు తీవ్ర స్థాయిలో జరిగాయి.వీటిని అదుపులోకి తీసుకుని రావడానికి పోలీసు శాఖ ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో కౌంటింగ్ సందర్భంగా గొడవలు జరగకుండా పోలీసులు పటిష్టమైనప చర్యలు తీసుకుంటుంది.ఈ క్రమంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమించింది.ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమితులైన శనివారం అంటే ఈరోజు రాత్రికల్లా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని డిజిపి ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించాలని డిజిపి తన ఉత్తర్వులో స్పష్టం చేసారు.ఇదే సందర్భంలో డిజిపి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ఒకటిగా ఉన్న పల్నాడు జిల్లాకు 8 మంది ప్రత్యేక పోలీసు అధికారులను నియమించారు. వారిలో ఆరుగురు అదనపు ఎస్పీలు,ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు. డిజిపి ఇప్పటికే నిఘా వర్గాల హెచ్చరికలను అనుసరించి అల్లర్లు జరగడానికి అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు ప్రాంతాల్లో బలగాలను భారీగా మోహరింపచేస్తున్నామన్నారు. అనుమానితులను గమనించి అదుపులోకి తీసుకుంటున్నారు. కీలకంగా జాతీయ రహదారులపైన, గ్రామీణ రహదారుల్లోను నిఘాను తీవ్రం చేసారు. అనుమానిత వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నెంబరు ప్లేట్‌లేని వాహనాలను,తగిన దృవీకరణ లేని వాహనాలను ఎక్కడికక్కడ సీజ్ చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
తదియ సా.6.07
మూల ఉ.10.35
వర్జ్యం రా.9.00-10.36
దు.సా.4.55-5.47, 2) రా.8.02-9.37
శుభసమయం ఉ.11.39-12.02,
2) సా.6.40-7.41
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సామాజికాంశాలు ఆందోళనకు గురి చేస్తాయి. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ఇంటర్వ్యూలలో విజం సాధించగలుగుతారు. పొదుపు మీద దృష్టిని సారిస్తారు.

**మిథునం:** నిష్ణాతుల నుండి సలహాలను, సూచనలను తీసు కుంటారు. మీ ఆత్మవిశ్వాసమే మీకు కొండంత అండ అవుతుంది.

**కర్కాటకం :** ఎంతకష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ధార్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటు వంటి వ్యాపారస్తులకు మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

**కన్య :** ఆర్థిక భారం నుండి ఊరట లభిస్తుంది. బహుమతులను ఇవ్వడం లేక అందుకోవడం జరుగుతుంది.

**తుల :** ఎంతకష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ఆత్మవిశ్వాసం కొండంత అండగా నిలుస్తుంది.

**వృశ్చికం:** జీవిత భాగస్వామితో మాట్లాడే టప్పుడు సంయమనం పాటించండి. ముఖ పరిచయస్తులకు ఆర్థిక సహాయం అందిస్తారు.

**ధనుస్సు:** ఆధ్యాత్మికత పట్ల ఆకర్షితులవుతారు. ఉష్ణ సంబంధితమైన ఇబ్బందులు ఏర్పడతాయి.

**మకరం:** జీవితభాగస్వామితో సంయమనం పాటించండి. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి.

**కుంభం :** అనుకోని అవకాశాలు కలిసి వస్తాయి. సహోదర, సహోదరీ వర్గంతో చిన్నపాటి మాట పట్టింపులు ఏర్పడతాయి.

**మీనం :** సంఘంలో మీ స్థాయి పరపతి గౌరవాలను పెంపొందించు కోవడానికి గాను అవిశ్రాంతంగా శ్రమించవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-5Pg3exHMNWJQE.qxd:26-5Pg3exHMNWJQE.qxd 5/26/24 11:40 PM Page 1



# పలు రైళ్లు నెల రోజులు రద్దు

## నర్సాపూర్-గుంటూరు-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మ ఆర్గం కారిడార్ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడటంతో పలు రైలు సర్వీసులను నెల రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 01 నుంచి 30 వరకు రద్దు చేశారు. అలాగే డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్ జూన్ 01 నుంచి జులై 01 వరకు, రాయలసీమ జిల్లాల మీదుగా హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ నుంచి 30 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 02 న ఉంచి జులై 01 వరకు, కాచిగూడ-నడికూడి-కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక మెమో రైలు సర్వీసులను జూన్ 01 నుంచి 30 వరకు రద్దు చేశారు.

# డెల్టాలో ఖరీఫ్ పంటకు ముందస్తు ప్రణాళిక



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జిల్లాలో తక్కువ దిగుబడి వస్తున్న పంటపొలాల ప్రాంతాలను గుర్తించి సత్వర భూసార పరీక్షలు నిర్వహించాలని పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ పంటకు సంబంధించి వర్క్‌షాప్ నిర్వహించారు. రైతులకు మేలైన వరి వంగడాలను అందించాలన్నారు. రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా లాభసాటిపంట సాగుబడిపై తగిన అవగాహన, శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. ఇసుక మేటలు మేసిన కాజా డ్రైయిన్, నందమూరి అక్విడెట్ పూడికతీత పనులకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గును పూడి సౌత్, వెుగల్తూరు డ్రైయిన్‌లలో కిక్కీస, తూడు బాగా పెరిగి పోయాయని వాటిని తొలగించాలని రైతులు

> **మురుగు కాలువలు తవ్వాలని రైతుల విజ్ఞప్తి**
>
> **దిగుబడి తగ్గే ఆయకట్టులో భూసార పరీక్షలు**

కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 96,925 హెక్టారులలో వరిపంట సాగుకు నిర్ణయించారు. తద్వారా 5,740 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగలదని అంచనా వేసారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్‌కు గాను 48,463 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం ఉందని 100 క్వింటాళ్ల వరకు కిలోకి 5 లు చొప్పున సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతులకు ఎంటియు-1318, 7029,1061, 1064, స్పందన స్వర్ణ,పిఆర్126 వరి వంగడాలు అందుబాటులో వున్నాయని తెలిపారు. ఖరీఫ్ పంటకు గాను 21,272 మెట్రిక్ టన్నుల యూరియా, 23,464 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2391 మెట్రిక్ టన్నుల డీఎపి, 6,391 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి అందుబాటులో వున్నాయన్నారు. 4179 కోట్లు పంట ఋణాలు 3116 కోట్లు టర్మ్‌లోన్సు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పీడి ఎం.ప్రభాకరరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులతో తిరుమలగిరులు కిటకిట

- శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు
- శిలాతోరణం చేరిన క్యూలైన్లు

**తిరుమల,మే 25 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి భక్తులు లక్షమందికిపైగా తిరుమలకు చేరుకున్నారు. వారాంతం...వేసవిసెలవులు మధ్యకు చేరడంతో వెంకన్న మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. దీంతో సర్వదర్శనానికి శనివారం సాయంత్రానికి క్యూలైన్లు శిలాతోరణంవరకు చేరాయి. వేసవిసెలవులు కొనసాగుతుండటంతో తిరుమలలో భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం ఉదయానికి లక్షమందికిపైగా భక్తులు తిరుమలలో ఉండటంతోకొండ కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు వరకుచేరాయి. వెలుపల క్యూలైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. సాయంత్రానికి మరింత భక్తులు పెరిగి 30గటంలు నిరీక్షించాల్సి వస్తోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టే సూచనలు ఉన్నాయి. టిటిడి అధికారులు కూడా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 50వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారాంతం శుక్ర,శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ప్రముఖులు, సామాన్యభక్తులు ఈ మార్పును గమనించాలని, తిరుమలకు ప్రణాళిక మేరకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా తిరుమలలో క్యూలైన్లలో విపరీతంగా భక్తులు బారులు తీరడంతో ఇక్కడ నుండి భక్తులను ఉచితంగా శిలాతోరణం క్యూలైన్లకు తరలించారు.

# ఎన్నికల అక్రమాలపై స్పందించని ఇసి

## సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ, మే25, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అక్రమాలపై ఎన్నికల కమీషన్ స్పందించడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాపరావు ఆరోపించారు. ఎక్కడకుడా ఎన్నికల కమీషన్ దృష్టి పెట్టి పనిచేయలేదన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికలు సజావు నిర్వహించడంలో ఇసి తన అసమర్ధతను చాటుకుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఒక పక్క, బిజెపిని అడ్డుపెట్టుకుని టీడీపీలు ఓటరును తమ హక్కును వినియోగించుకోనివ్వలేదన్నారు. ఎన్నికల కమీషన్ ముందస్తు సమాచారం ఉన్నా అల్లర్లు విషయంలో స్పందించలేదన్నారు. ఏపీలో ప్రజలు తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగించకుండా కొన్ని శక్తులు చేసిన కుట్రలకు ఇసి అండగా నిలిచిందనే అనుమానాలు వ్యక్తమవుతుందన్నారు. కొన్ని అంశాల్లో ఏపీ సీఈవో చెప్పిన అంశాలు తీవ్ర ఆక్షేపణీయంగా ఉన్నారు. ఏపీలో కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన పోలింగ్ అంశంలోను అనుమానాలున్నాయన్నారు. ఏపీలో అనేక చోట్ల ఇండియా కూటమి మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపైన, వారి హక్కుల కోసం పోరాటాలు చేయడమే కాకుండా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్ధ పరిరక్షణకోసం ఎన్నికల్లో నిలిచిన ఇండియా కూటమిపైన కేసులు నమోదు చేసారన్నారు. రూ.వేల కోట్లును ఎన్నికల్లో చలామణి చేస్తున్న వారిని ఎందుకు వదిలేసారని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు ఫలితాలు ముందే న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఓటమి భయంతోనే మోడీ ఎన్నికల కమీషన్‌ని గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు.

బూత్ లెవెల్‌లో ఓటింగ్ అడిగితే ఇవ్వలేని పరిస్థితుల్లో ఎన్నికల కమీషన్ ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు తీవ్ర అక్రమాలకు పాల్పడు తుందన్నారు.

కేంద్రంలో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రధాని నరేంద్రమోడీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతికూల తీర్పును ఇస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి చింతామోహన్

# రాబోయేది కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వమే

## తిరుపతి ఎంపి అభ్యర్థి చింతా మోహన్

**గూడూరు, మే 25, ప్రభాతవార్త** రాష్ట్రం, కేంద్రంలో వైసిపి, బిజేపి పార్టీలకు అనుకూల పరిస్థితులు లేవని ప్రజల మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపి అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చింతామోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను అనేక విధాలుగా ప్రభావితం చేశారని అయితే విజ్ఞతతో ఓటర్లు ఓటు వేశారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వెంటనే దుగరాజపట్నం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావు, పూల చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,మే25,ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు శనివారంనాడు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ దంపతులు శ్రీశైలం వచ్చారు. ముందుగా వారు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో హైదరబాద్ నుంచి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద బిజేపి జిల్లా ఆధ్యక్షులు అబిరుచి మదు తదితర నాయకులు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. తదుపరి సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండు నుండి శ్రీశైలంకు రోడ్డు మార్గంలో వాహనంలో బయలు దేరారు. అక్కడ నుండి శ్రీశైలంకు చేరుకున్నా అనంతరం శ్రీశైల మల్లన్న దర్శనార్థమై సతి సమేతంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్ధప్రసాదాలను అందించారు. తదుపరి వారికి ఆలయ ఏఈఓ హరిదాసు, మొహన్‌లు శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. అనంతరం వారు ఆలయం వెలుపల విలేఖర్లతో మాట్లాడుతూ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైల మల్లికార్జునుని లింగ దర్శనం చేసుకోవడం నా యొక్క భాగ్యం అని అన్నారు. అదే విధంగా నేడు మరో జ్యోతిర్ లింగ దర్శనానికి వెళ్తుతున్నట్లు తెలుపుతూ దేశ ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి దశలో సాగుతూ ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందని అన్నారు. తదుపరి శ్రీశైలం నుండి రోడ్డు మార్గంలో వాహనంలో సుండిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకోని తిరిగి హైదరబాద్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి రాకపోకల విషయంపై ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు, ఒకట పట్టణ ఎస్.ఐ లక్ష్మణ్‌రావులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



స్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహూకరిసిస్తున్న ఎఇఒ

# ఎసిబి వలలో రావులపాలెం టౌన్ సిఐ ఆంజనేయులు

- రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- ఐదు నెలల వ్యవధిలో రెండో అధికారి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 25, ప్రభాతవార్త :** రావులపాలెం టౌన్ సిఐ సిహెచ్ ఆంజనేయులు రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గత నెల 16వ తేదీన రావులపాలెం మండలం పొడగట్లపల్లి వద్ద పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ ఘటనలో అరెస్టయిన రావులపాలెం గ్రామానికి చెందిన కుంచర్లపాటి లక్ష్మణరాజుపై రౌడీ షీట్ ఓపెన్ చేయకుండా ఉండేందుకు, చార్జిషీట్‌లో సహాయం చేసేందుకు సిఐ ఆంజనేయులు రూ.50వేలు లంచం డియాండ్ చేశారని, దీంతో ఆయన ఏసీబీని ఆశ్రయించగా శనివారం మధ్యాహ్నం రాజమండ్రి ఏసీబీ డీఎస్పీ డి.శ్రీహరి రాజు ఆధ్వర్యంలో వల పన్నారు. రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో బాధితుడి నుంచి సిఐ ఆంజనేయులు రూ.50వేలు లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తామని డీఎస్పీ శ్రీహరి రాజు తెలిపారు. రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కేవలం ఐదు నెలల వ్యవధిలో లంచం తీసుకుంటూ రెండో అధికారి ఏసీబీకి పట్టుబడటం కలకలం రేపింది. ఈ ఏడాది జనవరి 9వ తేదీన రావులపాలెం ఎస్సైగా పనిచేస్తున్న ఎం.వెంకటరమణ, కంప్యూటర్ ఆపరేటర్ సత్యప్రసాద్‌లు ఒక కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు రూ.25వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ ఘటన జరిగి కొద్ది నెలల వ్యవధిలోనే సిఐ ఆంజనేయులు పట్టుబడటం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఎస్సై వెంకటరమణ ఏసీబీకి పట్టుబడిన కొద్ది రోజులకు రావులపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ స్థాయికి అప్‌గ్రేడ్ కాగా సుమారు మూడు నెలల క్రితం తణుకు నుంచి సిహెచ్ ఆంజనేయులు బదిలీపై ఈ స్టేషన్‌కు మొదటి టౌన్ సిఐగా నియమితులయ్యారు. ఆయన కొద్ది నెలలకే ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశమైంది.

# శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,మే 25 ప్రభాతవార్త** :తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. ఓ వైపు శనివారం కావటంతో శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, మరో వైపు అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలతో ఆలయం కిట కిటలాడింది. 30వేలకు పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఐదువేలకు పైగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారని దేవస్థానం ప్రకటించింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శనివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. శనివారం ఉదయం నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది.



# నాపై దౌర్జన్యంచేసిన వైఎస్సార్సీ నేతలపై చర్యతీసుకోరెందుకు ?

- పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్ విశ్వనాధంను ప్రశ్నించిన జగ్గయ్యపేట అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి వేల్పుల విజయ్

**జగ్గయ్యపేట, మే 25, ప్రభాతవార్త :** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం వద్ద తనపై దౌర్జన్యంచేసి అవమానకరంగా ప్రవర్తించిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులపై రిటర్నింగ్ అధికారికి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని తనకు న్యాయం చెయ్యాలని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన వేల్పుల విజయ్ పోలీస్ కంప్లైంట్ అథార్టీ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి విశ్వనాధంకు (రాజమండ్రి) ఫిర్యాదుచేశారు. ఈమేరకు శనివారం వేల్పుల విజయ్ విలేకరులకు జరిగిన సంఘటన వివరాలు వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన విజయ్ ఈనెల 6వ తేదీన జగ్గయ్యపేటలోని జెడ్‌పి బాలుర హైస్కూలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ కేంద్రానికి వెళ్ళిన సందర్భంలో ఈసంఘటన జరిగినట్లు తెలిపారు. విజయ్ ఫిర్యాదులో పేర్కొన్న సమాచారం ప్రకారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేకుండా వైఎస్ఆర్‌సిపికి చెందిన మారెళ్ళ విజయ నరసింహారెడ్డి, ఎస్ వెంకటకృష్ణప్రసాద్ వచ్చారు. అక్కడ వీరు అవమానకరంగా ప్రవర్తించటంతోపాటు దౌర్జన్యం చేశారని విజయ్ అధికారులకు ఫిర్యాదుచేశారు.



వేల్పుల విజయ్

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.4కోట్లతో ఉపరితల మరమ్మతులు

**శ్రీకాళహస్తి,మే 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంపై భాగంలో దీర్ఘకాలంగా ఇబ్బంది పెడుతున్న లీకేజీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రూ.4కోట్లతో మరమ్మత్తులు చేపట్టారు. ఈ పనులు శనివారం ప్రారంభించారు. చినుకు పడితేచిత్తడి మారిన ఆలయంలో వర్షాకాలం భక్తులు తీవ్ర ఇబ్బందుపడే వారు. ఈ సమస్యను గుర్తించిన పాలకులు రూ.4కోట్లతో లీకేజీల అరెస్టు పనులను రింకు ఇంటర్నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థకు అప్పగించారు. ఈ పనులను దేవస్థానం నిధులతో కాకుండా రింకుసంస్థ స్వచ్ఛందంగా చేపట్టింది. పనులను శనివారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. మహారాష్ట్రకు చెందిన రింకు సంస్థ దాతగా చేపట్టిన పనులు పురాతన ఆలయాన్ని పురాతన పద్దతిలోనే నేచురల్ మెటిరియల్స్ వినియోగించి లీకేజీలను అరికట్టేందుకు ప్రయత్నించటం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం 11 శతాబ్దం నాటిదని చెబుతారు. అయితే 1906లో చెన్నైకు చెందిన నాటుకోటు చెట్టియార్లు మరమ్మత్తులు చేయించారు. సుమారు గత పది సంవత్సరాలుగా లీకేజీల సమస్య వేదిస్తుంది. అధికారులు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు.

# ముగురమ్మల మూలపుటమ్మ స్వరూపమే శ్రీమాత

## - శ్రీమాతా వైభవం ప్రవచనంలో చాగంటి సందేశం

**ఇంద్రకీలాద్రి, మే 25, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మయే శ్రీ మాత, ఆమెయే బెజవాడ ప్రజలననుగ్రహిస్తున్న శ్రీ దుర్గమ్మ అంటూ బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వరరావు వారి ప్రవచనం శనివారం కొనసాగింది. శ్రీమాతా వైభవం గురించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతంలో భాగంగా మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అని స్తుతించే భక్తులు ఆ అమ్మలకు అమ్మ అయిన శ్రీమాత వైభవాన్ని గ్రహించాలని ప్రవచించారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కొనసాగింది. ముందుగా ప్రాంగణానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేదికపై వుంచిన శ్రీ దుర్గ అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం కొనసాగింది. ముఖ్యంగా దుర్గమ్మ అవతార ముఖ్య ఉద్దేశ్యాన్ని భక్తులకు కనులకు కట్టినట్టు వివరించారు. ఆధ్యాత్మిక కవి బమ్మెర పోతానామాత్యుల వారు భాగవత రచనా సందర్భంగా దుర్గమ్మను ప్రార్థించిన .. అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్లోకాన్ని భక్తులకు వివరిస్తూ బీజాక్షరాలను తెలుగులోకి అనువదించి మనకు అమ్మగా అందించిన పోతనామాత్యుల రచనా వైభవాన్ని ప్రస్తుతించారు. ఆ ముగ్గురమ్మల మూలపుటమ్మయే బెజవాడ దుర్గమ్మగా వచ్చి లోకరక్షణ చేపట్టి ఎలా రాక్షస సంహారం గావించి, లోకరక్షణ చేస్తున్న విశేషాలను వివరిస్తూ పలు అంశాలను ఉటంకిస్తూ భక్తులకు సోదాహరణంగా తెలిపారు. ఈ సందర్భంగా శ్రిష్టి శ్రీ సీతారామాంజనేయ శాస్త్రి విరచిత శ్రీశైల తిరు సార: అనే గ్రంథావిష్కరణను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్, సుబ్బారెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ వంటి పలువురు ప్రముఖులు పాల్గొని చాగంటి వారిని ఘనసత్కారం చేశారు. దుర్గమ్మను శనివారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు.

వారికి ఆలయ ఇఒ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలతో, వేదమంత్ర పఠనాలతో ఆలయ మర్యాల ప్రకారం స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా చాగంటి దంపతులకు శ్రీ కనకదుర్గా వైభవం పుస్తక ప్రసాదాన్ని, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.





చాగంటి కోటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

# నాణ్యత ధృవీకరణపై ప్రజలకు అవగాహన సదస్సులు

## బిఐఎస్ రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్

**విజయవాడ, మే 25, ప్రభాత'వార్త' :** పరిశ్రమ ప్రయోజనాలకోసం ఐఎస్ 18655:2024 జిం సెంటర్ - సర్వీస్ రిక్వైర్‌మెంట్స్ అనే స్టాండర్డ్‌లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్చా కార్యక్రమా లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిర్వహిస్తోందని సంస్థ పరిశోధకులు రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ తెలిపారు. శనివారం బిఐఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువుల ప్రామాణీకరణ, మార్కింగ్, నాణ్యత ధృవీకరణ (ఐఎస్ఐ మార్క్) కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బిఐఎస్ చట్టం 2016 ప్రకారం స్థాపించినట్లు ఆయన గుర్తు చేశారు. దీన్ని ప్రతినెలా ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. నూతన ప్రమాణాలను ప్రారంభించడం, పారిశ్రామిక, వర్తకానికి పంచుకోడానికి ఉద్దేశించబడిందన్నారు. హైబ్రిడ్ (భౌతిక, ఆన్‌లైన్) మోడ్‌లో నిర్వహించిన ఐఎస్ 18655:2024 జిం సెంటర్ - సర్వీస్ రిక్వైర్‌మెంట్స్ అనే స్టాండర్డ్‌లో ప్రజలకు కొత్త మార్క్‌తో ముందుగా జింసెంటర్ సర్వీస్ రిక్వైర్‌మెంట్‌లో క్వాలిటీపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు జిమ్ సేవల కనీస అవసరాలు, జిం ట్రైన్ యొక్క సామర్థ్యం,

వ్యాయామశాల భద్రత అత్యవసర కార్యాచరణ మరియు అత్యవసర ప్రణాళికలతో నిర్దేశిస్తూ, నాణ్యమైన పరికరాల వాడకాలపై భద్రత కోసం బిఐఎస్ యొక్క కార్యకలాపాల గురించి వివరించారు.





అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

# ఏపిలో ఎన్నికల రాజకీయం హింసాత్మకం

ఏపీలో ఎన్నికల పోలింగ్ తేదీ, తరువాత రోజుల పరిణామాలపై ఏపీ పోలీసు సీరియస్‌గా ఉంది. ఇప్పటికే ఇంచుమించు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వంపైన, పోలీసు వ్యవస్థపైన కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు సమన్లు ఇచ్చింది. వారిని ఢిల్లీకి పిలిపించి ప్రత్యక్ష వివరణ తీసుకుంది. పల్నాడు, తిరుపతి జిల్లాల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు పలువురిపై చర్యలు తీసుకుంది. అంతేకాకుండా ఈసీ ఆదేశాలకు అనుగుణంగా డీజీపీ అల్లర్లపై సిట్‌ను నియమించారు. పల్నాడు జిల్లా 144వ ఐపిసి సెక్షన్ కొనసాగుతుంది. గురజాల నియోజకవర్గంలో 192 మందిపై కేసులు నమోదు చేసారు. కేసునుపల్లి, నడికుడి, ఇరికెపల్లి, మాదినపాడు, దాచేపల్లి,.ముత్యాలం పాడు గ్రామాల్లో



గొడవలు జరిగాయి. దాచేపల్లిల్లో 70మందిపై కేసులు నమోదు చేసారు.గురజాల మండలంలోని చర్లగుడిపాడు, దైద గ్రామాల్లో గొడవలు జరిగాయి.మాచవరం మండలంలో 45 మంది మీద కేసులు నమోదయ్యాయి. పిడుగు రాళ్ల మండల పరిధిలోని పెద్దఆగ్రహారం,కరాలపాడు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో మొత్తం 67 మందిపై సెక్షన్ 307,324,323 కిందకేసులు నమోదు చేసారు. సత్తెనపల్లి నియోజక వర్గం పరిధిలో 34 మందిపై కేసులు నమోదుచేసారు. అనంతపురం జిల్లాల్లో అల్లరు అధికంగా జరిగాయి. ఈ పరిస్థితుల నడుమ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఎక్కడిక్కడ పోలీసు భద్రతను పెంచుతున్నారు.ఈసీ ఆదేశాల మేరకు డీజీపీ నియమించిన వినీత్ బ్రిజ్‌లాల్ మొత్తమ్మీద ఏపీలో రాష్ట్ర ఎన్నికల అనంతరం కౌంటింగ్ రోజు ఏమీ జరుగుతుందనే దిశలో వాతావరణం ఉంది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు ఈ పర్యాయం జాతీయస్థాయిలో ప్రాచుర్యంలోకి వచ్చాయి. పోలింగ్ అత్యధిక స్థాయిలో జరిగింది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు బారులు తీరి ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. అక్కడక్కడ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇవి తీవ్రస్థాయిలో ఉద్రిక్తతకు దారి తీసాయి. కేంద్ర ఎన్నికల కమీషన్ నేరుగా ఈ వ్యవహారంలో చోటు చేసుకుని పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నంలో తలమునకలై ఉంది. ఇప్పుడిప్పుడే పరిస్థితులన్నింటిని అదుపులోకి వస్తున్నాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినా అక్కడక్కడ చోటు చేసుకున్న సంఘటనలు హింసాత్మక పరిస్థితులకు దారితీసాయి. ఈవీఎంలను ధ్వంసం చేసారు. ఇవన్నింటిపై ఘర్షణల అనంతర గట్టిచర్యలు ఇసి పోలీసు తీసుకుంది. కౌంటింగ్ ప్రశాంతంగా జరిపేందుకు పోలీసులు ఎన్నికల సంఘం జాగ్రత్తపడుతున్నాయి. పోలింగ్ రోజు ఈవీఎంల ధ్వంసం వంటివి సహించరాని అంశాలుగా ఏపీ ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ వివరించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఘటనలకు బాధ్యులపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు.ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అన్ని అంశాలపై పరిశీలకుల నుంచి నివేదికలున్నాయన్నారు. సున్నిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలులో ఉందన్నారు.ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామని తెలిపారు. తెనాలి, మాచర్ల, అనంతపురంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటలను తీవ్రంగా పరిగణించినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్ గృహనిర్బంధంతోపాటు కేసులు పెట్టాలని ఆదేశాలు జారీచేసిందని చెప్పారు. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల సంఘం తీవ్రంగానే పరిగణించింది. కీలకంగా తెనాలి, మాచర్ల,అనంతపురంలో జరిగిన సంఘటనలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్భంధం చేయటంతో కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్

**ఘంటా విజయకుమార్**

యంత్రాంగాన్ని ఆదేశించారు. పుంగనూరులో జరిగిన సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు సీఈవో ముకేష్ కుమార్ మీనా వివరించారు. ఎక్కడ రీపోలింగ్ నిర్వహించాలనే అంశంపై ఎటువంటి ఫిర్యాదులు ఇప్పటికి రాలేదన్నారు. ఆయా అంశాలపై సమగ్రనోట్ ఇస్తామన్నారు. ఓటరు జాబితా విషయంలో ఈసారి ఎటువంటి ఫిర్యాదులు లేవని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ఎన్ని



కల పోలింగ్ రోజున ఈవీఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయి.275 బీయూలు,217 సీయూలు,600ల వీవీ ప్యాట్‌లకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. పోలింగ్ కేంద్రాలు వద్ద 20వేల యంత్రాలు అదనంగా ఉంచడంతో ఆ సమస్యను పరిష్కరించారు. మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయి. ఇంజినీర్లు యంత్రాలను పరిశీలించి, డేటా వస్తుందని చెప్పారు. ఇదే నియోజకవర్గంలో 8 కేంద్రాల్లో మార్చి మళ్ళీ పోలింగ్ నిర్వహించామన్నారు. ఇక ఆ రోజు పోలింగ్ గడువు ఆరుగంటల తరువాత కూడా 3500ల పోలింగ్ కేంద్రాల వద్ద అప్పటికి క్యూలైనుల్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు వీలు కల్పించారు. అందువలన ఈ కేంద్రాల్లో రాత్రి 10గంటలకు దాటినా పోలింగ్ జరిగింది. కొన్నిచోట్ల తారీఖు మారేదాక పోలింగ్ జరిగింది.ఏపీ ఎన్నికల్లో చివరి లెక్కలను అనుసరించి 81.86శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. దాదాపు తమ అంచనాలకు అనుగుణంగానే పోలింగ్ శాతం ఉందన్నారు.ఈవీఎంల ద్వారా 80.66శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తుది పోలింగ్ శాతం వివరాలను అధికారికంగా ఆయన వెల్లడించారు. 3500ల కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటలు దాటిని తరువాత కుడా పోలింగ్ కొనసాగిందని వివరించారు. అఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి రెండుగంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్ని 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచెల భద్రత కల్పించామన్నారు. అభ్యర్థులకు చెందిన వ్యక్తి కుడా అక్కడ కాపలా ఉండవచ్చునన్నారు. పోలింగ్ కొన్నిచోట్ల ఆలస్యమైందన్నారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేసారన్నారు. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. గత ఎన్నికల కన్నా ఒకశాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32శాతం నమోదైనట్లు వివరించారు. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించినందువలన అక్కడ ఓటింగ్‌శాతం తగ్గిందన్నారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం ,అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో తెలిపారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు ముందు నుంచి సున్నిత పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి విషయంలో పోలీసు వైఖరిపై అన్ని పక్షాల నుంచి విమర్శలు తలెత్తాయి. ఎన్నికల సమయంలో సాధారణ పరిస్థితులున్నా, పోలింగ్ అనంతరం అనుహ్యంగా అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకున్నాయి.వాస్తవానికి పోలింగ్‌కు ముందు ఎన్నికల విధి నిర్వాహణలో అలసత్వం,నిర్లక్ష్యంతో వ్యవహరించారనే అభియోగాలతో డీజీపీతో సహా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఎలక్షన్ డూటీలకు దూరంగా ఉంచారు.ఈ క్రమంలో కేంద్ర నిఘా వర్గాలుముందస్తుగానే ఎన్నికల లెక్కింపు రోజున, అనంతరం ఏపీలో చోటు చేసుకునే పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసుశాఖను హెచ్చరించింది. జూన్4, తరువాత రాజకీయ వర్గాల నడుమ దాడులు జరిగే అవకాశం ఉందని సెంట్రల్ ఇంటిలిజెన్స్ విభాగం హెచ్చరించి. జూన్ 19 వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.ముఖ్యంగా తిరుపతి,పల్నాడు, చిత్తూరు.అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతోపాటు ఎన్టీఆర్ జిల్లా (,గుంటూరు, నెల్లూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఇతర జిల్లా నియోజకవర్గాలపై నిఘాపెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ సూచించింది.ప్రతి ఫిర్యాదుస్వీకరించాలి. రికార్డు చేయాలని,ఆరా తీయాలి. ఘటనా స్థలాలకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.ఏపీలో మే13న ఎన్నికల జరగ్గా,జూన్4న ఓట్లు లెక్కింపు చేపట్టనున్నారు.ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో చెలరేగిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దీనికి కారణంగా సున్నిత పరిస్థితులుంటాయని ముందుగా గుర్తించినా అక్కడ నిఘా సరిగ్గా లేకపోవడమే కారణమన్న ఆరోపణలు న్నాయి.ఈ పరిణామాల నడుమ కేంద్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇంటిలిజెన్ చీఫ్‌ను ఢిల్లీకి పిలిపించుకుని కోరింది. అనంతపురం, పల్నాడు జిల్లాల ఎస్పీలతో సహాపలువురు పోలీసులను బదిలీ చేసింది.ఇంకా కొందరికి నోటీసులు జారీ చేసింది.రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితులపై నిఘా పెట్టాలని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేసారు.ప్రతి స్టేషను పరిధిలోను గతసార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించాలని ఆదేశించారు.అవసరం అనుకుంటే వారిని బైండోవర్ చేయడం, అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టే రీతిలో వ్యవ హరిస్తున్నారనే అభియోగాలు వస్తే,వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సామాజిక పరంగా సున్నిత పరిస్థితులకు కారణమవుతారనుకుంటే వారిని గృహనిర్బంధం చేయాలని ఆదేశించారు. ఎక్కడా గుంపులు, గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు. నగరాలు, పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో గతంలో తారసపడని, అనుమా నస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ●

# అగ్ని పరీక్ష!

రాష్ట్రం

ఢిల్లీ

సార్వత్రిక ఎన్నికల సమరం చివరి అంకానికి వచ్చింది. ఏడు విడతలుగా సాగుతున్న ఈ ప్రక్రియలో నిన్నటితో ఆరు పూర్తయ్యాయి. ఇక చివరి విడత మిగిలి ఉంది.చాలా సుదీర్ఘంగా సాగుతోంది. మొదటి విడతలో పోటీచేసి నిరీక్షిస్తున్న అభ్యర్థులలో ఎడతెగని టెన్షన్.దాదాపు నెలన్నర రోజులు ఫలితాల కోసం వేచి చూడడమంటే సామాన్యమైన విషయం కాదు.జూన్ 1వ తేదీన జరిగే చివరి విడతలోని అభ్యర్థులకు కొంత ఆశాజనకమైన పరిస్థితి. తర్వాత మూడు రోజుల్లోనే భవిష్యత్తు తేలిపోతుంది. సుదీర్ఘంగా సాగడం కూడా ఒకవిధంగా మంచిదే అనిపిస్తుంది.పోలింగ్ నాటి 'ఉద్రిక్త' పరిస్థితి క్రమంగా నీరసపడుతుంది. గత ఆరు విడతల్లో మొత్తం 486 సీట్లకు పోలింగ్ పూర్తయింది. మరో 57 సీట్లు మాత్రమే ఇక మిగిలి ఉన్నాయి. ప్రముఖ నేతలందరి భవిష్యత్తు ఇప్పటికే ఇవిఎంలలోకి చేరింది.జూన్ 4న ఏ పార్టీ భవిష్యత్తు ఏమిటో, ఏ నేత అందలాన్ని అధిరోహిస్తాడో తేలిపోతుంది. ఆరు విడతల్లోను పోలింగ్ దాదాపు ప్రశాంతంగా సాగిందనే చెప్పాలి. విడతల మధ్యలో వ్యవధి ఎక్కువగా ఉండడంతో భద్రతా బలగాలను ఆయా నియోజకవర్గాలకు తరలించడం కూడా తేలికయింది. ఒక్కనాలుగో విడతలోనే పోలింగ్ కొంత హింసాత్మకం కావడం గమనించవలసిన అంశం. అది కూడా బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లోనే కనిపించింది. ఈ రెండు రాష్ట్రాలలో పోలింగ్ నాడు ఘర్షణలు చెలరేగవచ్చని ముందుగానే అంచనావేసి మునుపెన్నడు ఎరుగనంతటి భద్రతా ఏర్పాట్లుచేశారు. కానీ కొందరు ఎమ్మెల్యేలే అవాంఛనీయ ఘటనలకు పాల్పడడం విచారకరమైన అంశం. ఇసి ఎన్ని ముందు జాగ్రత్తచర్యలు తీసుకొన్నా, వివిధ పార్టీల నేతలు కూడా ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని హింసాకాండకు పాల్పడ్డారు. అయితే రీపోలింగ్ అవసరం కాకపోవడం గుడ్డిలో మెల్ల అనిచెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష కూటమి మధ్యపోరు హోరాహోరీ కావడంతో అయిదారు చోట్ల హింసాత్మక ఘటనలు తప్పని పరిస్థితి ఏర్పడింది. తర్వాత విడతలో యుపిలోని రాయ్‌బరేలి, అమేధిలో పోలింగ్‌వేళ కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినా ఇసి అధికారులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి

**ఎ.వి.వి ప్రసాద్**

వచ్చింది.అమేధి,రాయ్‌బరేలిలో తిరిగిపట్టు సాధించడానికి కాంగ్రెస్ యత్నించడం, అక్కడ తమ స్థానాన్ని కాపాడుకోవాలని బిజెపి భావించడంతో పోలింగ్ సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. అయినా చివరికి అక్కడ కూడా ప్రశాంతంగానే ముగియడం హర్షించదగిన విషయం. ఆరో విడతలో అంటే నిన్న (25,మే) ప్రధానంగా అందరి దృష్టి ఢిల్లీపైనే ఉంది. అక్కడి ఏడు పార్లమెంటు సెగ్మెంట్లలోను ఒకే దఫా పోలింగ్ జరగడంతో పాటు,ఆ ఎన్నిక దేశ రాజకీయాలను ప్రభావితం చేసేది కావడంతో రాజకీయ పరిశీలకులందరి దృష్టి దానిపైనే కనిపించింది. లిక్కర్ స్థానంలో అరెస్టులు, మధ్యంతర బెయిలు మీద జైలు నుంచి విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ యధాశక్తి పది



కేజ్రీవాల్

హేను రోజులపాటు విస్తృతంగా ప్రచారం చేసినా ఆయనలో మునుపటి ఉత్సాహం లోపించినట్లుగానే కనిపించింది. వరుసగా రెండుసార్లు క్లీన్ స్వీప్ చేసిన బిజెపి మూడోసారి కూడా అదే ఫలితం సాధించాలనే పావులు కదపగా, కనీసం మూడు చోట్లయినా అనుకూల ఫలితం సాధించాలనే లక్ష్యంతో ఆప్ పనిచేసినట్లు కనిపిస్తుంది. 2014,19లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఏడు పార్లమెంటు సీట్లలోను బిజెపియే ఆధిక్యత సాధించింది. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్,ఆప్ ఏడుసీట్లను పంచుకొని పోటీ చేస్తున్నాయి. ఆప్ 4, కాంగ్రెస్ 3 సీట్లలో పోటీచేసి అన్ని స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నా, లిక్కర్ స్కాం ఆప్ విజయావకాశాలకు గండికొట్టిందనే చెప్పాలి. కాంగ్రెస్, ఆప్‌పొత్తు, సీట్ల సర్దుబాటు కూడా చివరిదాక అయోమయంగానే కనిపించింది. లిక్కర్ స్కాంలో ముఖ్యమంత్రి, మరికొందరు మంత్రులు కూరుకొనిపోవడంతో ఆప్‌తో పొత్తువల్ల అంతానష్టమేనని భావించిన కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు విషయంలో చాలారోజులు తటస్థంగానే ఉండిపోయింది. ఆప్ కూడా కాంగ్రెస్‌తో కలవడానికి ఇష్టపడకపోవడంతో ఢిల్లీలో కూటమి దెబ్బతినగలదనే అంతా భావించారు. అయితే చివరి నిముషంలో కాంగ్రెస్,ఆప్ అగ్రనేతలమధ్య రాజీ కుదరడంతో కూటమి అభ్యర్థులను ఉమ్మడిగా రంగంలోకి దింపారు.పైకి కూటమిఅభ్యర్థులు బరిలో ఉన్నట్లు కనిపించినా, చాలా చోట్ల ఎవరి ప్రచారం వారిదే అన్నట్లుగా సాగింది. రాహుల్ గాంధీ చాలావరకు ఒంటరిగానే ప్రచారాన్నిసాగించారు. ఎవరి నియోజకవర్గాలలో వారు ప్రచారం చేసుకోవడం కనిపించింది కానీ ఉమ్మడి ప్రచారం మాత్రం జరగలేదనే చెప్పాలి. ఈ పరిస్థితిలో కూటమి అభ్యర్థుల విజయావకాశాలు ప్రశ్నార్థకంగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఆప్‌కి, కేంద్రంలో బిజెపికి ఓటు వేస్తున్న ఢిల్లీ పౌరులు ఈసారి కూడా అదే పద్ధతి అవలంబిస్తారనే ఎక్కువగా వినిపిస్తోంది. కేజ్రీవాల్ వ్యక్తిగత ప్రతిష్ట ఇప్పటికే సమస్యలలో చిక్కుకొంది.ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి దాడిచేసిన ఉదంతాన్ని బిజెపి తనకు అనుకూలంగా భాగానే ఉపయోగించుకుంటోంది. జైలులోంచి బయటకు వచ్చి పార్టీతరపున కేజ్రీవాల్ ఎంతప్రచారంచేసినా లిక్కర్ కుంభకోణం,మలివాల్ ఉదంతం ఆప్ విజయావకాశాలకు అడ్డుకట్ట వేస్తూనేఉన్నాయి. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మలివాల్ చేస్తున్న ప్రచారం పోలింగ్ రోజున ప్రభావం చూపినట్లే కనిపించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ పార్లమెంటు సెగ్మెంట్లలో లభించిన ఓట్లశాతం తక్కువే కావడంతో,ఈసారి కూడా అంతకంటె మెరుగైన ఫలితాలు ఆపార్టీకి వచ్చే అవకాశం లేదనే పరిశీలకులు భావిస్తున్నారు. మరో రెండు వారాలలోపునే అందరి భవిష్యత్తు తేలుతుంది. ఢిల్లీలో ఆప్ వ్యతిరేక ఫలితమే వస్తే, కేజ్రీవాల్ మరిన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందనే అనిపిస్తుంది. ఎన్నికల ఫలితాలను బట్టి ఆయన రాజీనామా చేసే విషయం కూడా తేలుతుంది. ●

# నెతన్యాహుకు అరెస్టుముప్పు!

దేశం

ఇజ్రాయిల్

గాజాలో ఇజ్రాయిల్ హమాస్‌మధ్య జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో ప్రమేయం ఉన్న అధినేతలపై అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసిన అరెస్టు వారంట్లు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఘర్షణల్లో ప్రమేయం ఉన్న నాయకులపై అరెస్టు వారెంట్లు జారీ చేయాలని అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు చీఫ్‌ప్రాసిక్యూటర్ ఖరీంఖాన్ ఇప్పటికే ప్రకటించారు. వారంట్లు జారీ చేయాల్సి న నేతల్లో ప్రధానంగా ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గల్లంట్‌లపేర్లు వినిపించాయి. వీరిద్దరి ఆధ్వర్యంలోనే మానవతను మంటగలిపేలా యుద్ధనేరాలు ఆకృత్యాలకు పాల్పడ్డారని అంతర్జాతీయ న్యాయస్థానం ప్రాసిక్యూటర్ తమ వద్ద ఆధారాలున్నాయని ప్రకటించారు. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ నాయకులు ముగ్గురుని గాజాలో గ్రూప్ అధిపతి అయిన యాహ్యాసిన్వార్ నాయకులు ఇస్మాయిల్ హనియే, మహ్మద్ ఆల్‌మస్రిని కూడా ఈ ఆకృత్యాలకు బాధ్యులని తేల్చారు. అయితే వీరిని ప్రాసిక్యూట్ చేసేందుకు సిద్ధం అవుతున్న ప్రాగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి ఈ పరిధిలేదని ఇజ్రాయిల్ ఇప్పుడు వాదనలు లేవదీసింది. గతంలో ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా యుద్ధ నేరాలకు పాల్పడిందని, ప్రత్యేక న్యాయస్థానం ఆధారాలున్నాయని వారంట్లు జారీచేసిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తమను విచారించే అధికారం అంతర్జాతీయ న్యాయస్థానానికి లేదని, తాము ఆ పరిధిలోనికి రాబోమంటూ కొట్టిపారేసారు. సరికదా జారీ అయిన వారంట్లకు సమాధానం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు అదేపరిస్థితి ఇజ్రాయిల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా అనుసరిస్తున్నారు. ఆనాడు పుతిన్ ఎలా వ్యతిరేకించారో ఇప్పుడు నెతన్యాహు కూడా అలాగే స్పందించడం గమనార్హం. ప్రజాస్వామ్య వ్యవస్థలున్న ఇజ్రాయిల్‌ను నరహంతకులైన హమాస్‌తో పోల్చడాన్ని అసహ్యించుకుంటున్నానని, వారంట్లను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించేసారు. అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు ఏర్పాటుకోసం చేసిన ఒప్పందం పై సంతకం చేయలేదు. అందువల్ల ఇజ్రాయిల్ భూభాగంపై ఐసిసికి ఎలాంటి

**గన్ని మోహన్**

అధికారాలులేవని అయితే అరెస్టువారంట్ జారీ చేస్తే నెతన్యాహు, గల్లంట్‌లు విదేశాలకు పరారయ్యే అవకాశాలు కట్టడి చేయవచ్చన్న భావన ఇజ్రాయిల్ పాలకుల్లో వ్యక్తమవుతోంది. యుద్ధ నేరాలుగా పరిగణించిన వాటిని ఈసందర్భంగా ఐసిసి ప్రాసిక్యూటర్ బయటపెట్టారు. పౌరుల ఆకలిచావులను యుద్ధవిధానంగా అనుసరించడం యుద్ధనేరం కిందకు వస్తుందని, ఉద్దేశ్యపూర్వకంగా శరీరానికి లేదా ఆరోగ్యానికి తీవ్రహాని కలిగించడం క్రూరంగా వ్యవహరించడం, కావాలనే నరవధ లేదాహత్య,సామాన్య ప్రజానీకంపై ఉద్దేశ్యపూర్వక దాడులు, ఆకలితో చనిపోతున్న వారిని హత్య చేయడం లేదా వారిని నిర్మూలించడం మానవత్వాన్ని విస్మరించినయుద్ధ నేరంగా పరిగణించాలని



బెంజమిన్ నెతన్యాహు

ఐసిసి ప్రాసిక్యూటర్ విశ్లేషించారు.మానవత్వాన్ని మించిహింసకు గురిచేయడం, ఇతరఅమానవీయ చర్యలన్నింటికీ ఇజ్రాయిల్ పాల్పడిందని ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఐసిసి పరిధిలో పరిశీలనకు వచ్చాయి. ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపి నదాడిలో 1200 మందికి పైగా చనిపోగా 250 మందిని బందీలుగా తీసుకు పోయారు.ఈదాటిని కట్టడిచేసేందుకే ఇజ్రాయిల్ గాజాపైదాడులకు ఉపక్రమించింది ఆహారంనిత్యావసరాలు అందకుండా చేయడంయుద్ధంలో ఆయుధంగావాడింది. హత్యలు సమూలనిర్మూలన,సామాన్య పౌరులపై కావాలనే దాడులు వంటి వాటికి పాల్పడిందని ఇజ్రాయిల్‌పై భారీగానే ఆరోపణలు వెల్లువెత్తాయి.అంతేకాకుండా మూడు సరిహద్దులుగా ఉన్న రఫాక్రాసింగ్, కెరెమ్‌షా లోమ్, ఎరేజ్‌లను పూర్తిగా మూసేసి సరిహద్దుల మీదుగా ఆహారం మందులు వంటి కనీస అవసరాలను వెళ్లకుండా ఏకపక్షంగా కట్టడి చేయడం యుద్ధనేరం పరిధిలోకే వస్తుందని సీపీపీ తన అభియోగపత్రంలో వెల్లడించిన అంశాలను ఐసిసి పరిశీలనచేస్తోంది. ఇజ్రాయిల్‌నుంచి గాజాకు వచ్చే నీటిపైపులైన్లను ధ్వంసంచేసి నీటిసరఫరాను అడ్డుకున్నదని ఇప్పటివరకూ విద్యుత్‌సరఫరాను కూడా నిలిపివేసిందన్న అభియోగాలు తీవ్ర స్థాయిలోనే ఉన్నాయి. ఈచర్యలన్నీ తమ దేశపౌరు ల భద్రత,వారి జనజీవన పరిరక్షణకోసం చేసినవేనని, ప్రత్యర్థుల నరమేధం అడ్డుకోవాలంటే తమ దేశసార్వభౌమత్వం, భద్రతను కట్టుదిట్టం చేసుకునేందుకు తాము వినియోగించిన ఆత్మరక్షణ ఆయుధాలు మాత్రమేనని ఇజ్రాయిల్‌వాదించింది. అదేవిధంగా హమాస్‌పైనా ఐసిసి చీఫ్‌ప్రాసిక్యూటర్ ఆరోపణలు చేసారు. హత్యయుద్ధనేరం,బందీలుగా పెట్టుకోవడం, రేప్, లైంగిక హింస, చిత్రహింసలకు గురిచేయడం,అమానవీయ చర్యలు,అత్యంత క్రూరంగా ప్రవర్తించడం వంటి నేరాలకు పాల్పడినట్లు హమాస్‌పైనా ప్రాసిక్యూటర్ అభియోగపత్రం దాఖలుచేసారు. కిడ్నాప్‌చేసి తెచ్చిన కొద్దిసేపటికే బందీలవద్దకువెళ్లి మరింత క్రూరమైన హింసకుపాల్పడినట్లు ఆధారాలున్నాయని ఐసిసి ప్రాసిక్యూటర్ వాదనలులేవనెత్తారు. ఈఆరోపణలన్నీ అటుంచితే ఐసిసి ఏర్పాటుకోసం జరిగిన రోమ్ ఒప్పందంపై సంతకాలుచేసిన124మందిలో రష్యా,చైనా,అమెరికా దేశాలతోపాటు ఇజ్రాయిల్ కూడాలేదు.పాలస్తీనియన్లు సంతకం చేసినందున యుద్ధంలో నేరపూరిత చర్యలపై విచారణచేపట్టే అధికారం తమకుఉందని ఐసిసి చీఫ్‌పిపి చెపుతున్నారు. ఇపుడు ఈ వారంట్లు జారీఅయితే సుదీర్ఘకాలం ఇజ్రాయిల్‌కు ప్రధానిగా పనిచేసిన నెతన్యాహుకుదేశం వీడి తనమిత్రులను కలవాలన్నా అరెస్టు వారంట్ వెంటాడుతుంది. అమెరికా మాత్రమే ఇజ్రాయిల్‌కు కొంత మినహాయింపు లభిస్తుందని చెప్పవచ్చు.రోమ్ ఒప్పందంపై సంతకం చేయకపోయినా అరెస్టువారంట్ కనుక జారీచేస్తే ఇజ్రాయిల్‌ప్రధాని, రక్షణమంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లినపుడైనా నిస్సందేహంగా అరెస్టు ముప్పు వెంటాడుతుందని చెప్పకతప్పదు. ●

# కొత్త ప్రభుత్వాలైనా నిరుద్యోగానికి సంకెళ్లు వేయగలవా?



ఐ. ప్రసాదరావు

భారతదేశ భవిష్యత్తుకు నిరుద్యోగం పెనువాసల్‌గా మారనుంది. దీనికి అనాదిగా అనేక కారణాలున్నా ఈ దశాబ్ద కాలంగా దేశాన్ని ఏలుతున్న కేంద్ర పాలకులు, వారి విధానాలు ప్రధానకారణం అని అనుటలో ఏమాత్రం సందేహం లేదు.2014ల ప్రతియేటా కోటి ఉద్యోగాలు ఇస్తాం, నల్లధనం వెనక్కి తెస్తాం, ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తాం అని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం నేటికీ పది సంవత్సరాలు నిరాటంకంగా పాలించినా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించుటలో విఫలం చెందింది. ఇక ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా 'జాబ్‌క్యాలెండర్' ప్రకటించి ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటాం అని మెగా డిఎస్సీ తరచూ వేసి ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తాం అనిచెప్పి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పాలించినా కేవలం బటన్ నొక్కే కార్యక్రమాలే తప్పా, నిరుద్యోగులకు శుభవార్త అందించలేకపోవడం బాధాకరం. ఇటువంటి పరిస్థితుల్లో పాలకులు చెబుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద 3వ ఆర్థిక వ్యవస్థగా భారత్ మారడం, వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యమా? ముఖ్యంగా కొత్త ప్రభుత్వాలు నిరుద్యోగ మహమ్మారిని మటుమాయం చేయాలి. ఇక గణాంకాల్లోకి వెళితే 2024 జనవరి నాటికి భారతదేశం 6.57శాతం నిరుద్యోగ రేటుతో ఎకానమీ (సి.యమ్.ఐ.ఈ) ప్రకటించింది. ముఖ్యంగా 83 శాతం యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారు. వీరిలో 20-24 మధ్య వయస్సుగల వారిలో 44.49 శాతం నిరుద్యోగులే అని ఉటకాయించింది. చదువుకున్న యువతలో సుమారు 62శాతం మంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో 'లోక్ నీతి సి.యస్.డి.యస్' సర్వే ప్రకారం ముస్లింలు 67శాతం, ఎస్సీ,బిసిలు 63 శాతం, ఓ.సిలు 57శాతం నిరుద్యోగులుగా ఉన్నారు అనితెలిపింది. ఇక ప్రతీ సంవత్సరం ఇంజినీరింగ్, ఇతర గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగావకాశాల కోసం వస్తున్న ఒక కోటి యాభై లక్షల మంది సంగతి ఏమిటో భవిష్యత్తులో తేలాలి? ఇప్పటికే భారతదేశంలో 90శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2017-18లో 6.1 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు కోవిడ్ కాలంలో 20.8 శాతం చేరి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు కునుకు లేకుండాచేసింది. కేవలం ఉచిత, సంక్షేమ పథకాలతోనే ప్రజలు కాలం వెలిబుచ్చారు. పట్టణాల నుంచి పల్లెలకు భారీగా జరిగింది. నేటికీ యధాస్థితికి చేరుకోలేదు. దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత లాక్‌డౌన్లు,కర్ఫ్యూ వంటి చర్యలు దేశంలో వలస కార్మికుల జీవితాలను కకావికలం చేశాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం చేసిన నల్లచట్టాలు, స్మార్ట్ మీటర్లు బిగింపునకు పన్నాగాలు, సబ్సిడీలు కోత, విద్యుత్ కోతలు, వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి, నకిలీ విత్తనాలు, ఎరువులు ఇలా పలు సమస్యలతో వ్యవసాయరంగం కుదేలు అవుతూ నిరుద్యోగం భారీఎత్తున పెరుగుతుంది. ఇక బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కేంద్ర పాలకులు అండగా నిలుస్తూ, రాయితీలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ శాశ్వత ఉద్యోగాలకు,రిజర్వేషన్లకు మంగళం పాడుతున్నారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం వార్షిక నిరుద్యోగ సర్వేకు స్వస్తి పలికింది. దీంతో నిరుద్యోగ వాస్తవాలు బయటకు తెలియకుండా జాగ్రత్తపడింది. ఈ దశాబ్దకాలంగా బడా పారిశ్రామికవేత్తలకు సుమారు 16 లక్షల కోట్ల రూపాయల మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ సొమ్ములతో పలు పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించలేదా? ఇదీ ఆలోచన చేయవలసిన అంశం. భారతదేశంలో నిరుద్యోగానికి ప్రధాన కారణాలు కులవ్యవస్థ. అసమానతల ఆర్థిక అభివృద్ధి, కుటీర పరిశ్రమలు, చేతివృత్తులు, బలహీన పడటం, వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం వలన నిరుద్యోగం



పెరుగుతుంది. 2023 మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ రిపోర్టు ప్రకారం బహుముఖ దారిద్ర్యంలో సౌత్ ఆసియాలో 389 మిలియన్ల మంది బాధపడుతున్నారు అని వీరిలో 70శాతం మంది భారతీయులే అని తెలిపింది. అయితే కేంద్ర ప్రభుత్వం ముప్పైకోట్ల మందిని ఇటీవల కాలంలో పేదరికం నుంచి బయటపడేశాం అని తెలుపుట ఎంతవరకు వాస్తవమో ప్రజలే నిర్ణయించాలి. ప్రపంచవ్యాప్తంగా 2008 నుంచి ఆర్థిక రంగం సంక్షోభంలో పడింది. ఇటీవల అంతర్జాతీయంగా యుద్ధం మేఘాలు అలుముకున్నాయి. రెండు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రావణకాష్ఠంలా తగులుతుంది. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం, గాజాపై దాడులు, హమాస్, ఐసీస్ ఉగ్రవాదుల దాడులు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య చైనా-తైవాన్ మధ్య ఉద్రిక్తతలు, భారత్-మాల్దీవులు మధ్య, భారత్-కెనడా మధ్య అంతరాలు, అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ పాలన, ఉత్తరకొరియా విన్యాసాలు, అమెరికాలో గన్‌కల్చర్ ఇటీవల కాలంలో శ్రీలంక పరిణామాలు ఇటువంటి పరిస్థితులు అన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తూ, అంతిమంగా భారతదేశంలో నిరుద్యోగం పెరగడానికి పరోక్షంగా కారణాలు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరెన్నో ఉద్యోగాలను టెర్మినెట్ చేస్తుంది. పలు కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగాలు ఊడబెరుకుతున్నాయి. భవిష్యత్తులో సేవారంగం ఎలా ఉంటుందో వేచిచూడాలి మరి. ఇక దేశీయంగా చూసినప్పుడు కేంద్రప్రభుత్వ విధానాలు ముఖ్యంగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ, ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వలన అందరికీ సమానమైన ఉద్యోగ అవకాశాలు దొరకటం లేదు. త్వరలో రిజర్వేషన్లు కనుమరుగు అయ్యే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యావ్యవస్థలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, పోస్టులు ఖాళీగా ఉండటంతో, సరైన నైపుణ్యాలు లేక చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు లభించక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. అదే సమయంలో వైద్యరంగాల్లో కూడా ప్రైవేటీకరణ భారీ ఎత్తున పెరగడంతో సామాన్య ప్రజలకు ఆరోగ్యం వసతులు లేకపోవడంతో అనారోగ్యాల బారినపడుతున్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు పెరుగటచే పేద, మధ్యతరగతి ప్రజలు పేదరికంతో మగ్గిపోతున్నారు.దీంతో ఇటు చదువుకు, అటు ఆరోగ్యానికి దూరమై యువత నిరుద్యోగంతో, నైపుణ్యాలు లేక కుటుంబాలకు, దేశానికి సమాజానికి భారంగా మారుతున్నారు. అదే సందర్భంలో మత్తులకు బానిసలై సంఘవిద్రోహశక్తులుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, సైబర్ క్రైమ్, హింసా ప్రవృత్తికి కారణం అవుతున్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే ఎక్కువ యువత ఉన్న మనదేశంలో అందరికీ విద్య, వైద్యం ప్రభుత్వం అందించాలి. నాణ్యమైన చదువు, ఆరోగ్యం అందించి నైపుణ్యాలు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలి. ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి. పరిశ్రమలు స్థాపించాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. పేరుకు మాత్రమే అన్నట్లు ఏర్పాటు చేసిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్, గతిశక్తి, వంటి కార్యక్రమాలను పునర్ వ్యవస్థీకరణ చేయాలి. ముఖ్యంగా వర్క్‌ఫోర్స్‌లో మహిళలు ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికల చదువుకు, గిరిజన, మైనార్టీ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి. వివిధ వివక్షతలను రూపుమాపాలి. రాజ్యాంగ ఆశయాలు అనుగుణంగా పాటించాలి.విభజన రాజకీయాలు మానాలి.ప్రతి ఓటరుపై 1400రూపాయలు ఖర్చుచేసి జరుపుతున్న ఈఎన్నికల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో మంచి చట్టాలు చేయాలి. సభా సమయాన్ని వృధా చేయకుండా ఉండాలి. నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్, స్వీడన్ నార్వే వలే మనదేశంలో కూడా అందరికీ విద్యవైద్యం అందించడం ద్వారా భవిష్యత్తులో మంచి నైపుణ్యాలు సాధించి ఇటు దేశంలో,అటు ప్రపంచ విపణిలో భారతీయ యువతమంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించి తలసరి ఆదాయం పెంచుకుంటూ జీవన ప్రమాణాలు పెంచుకోవాలి. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక రెమిటెన్స్ పొందుతున్న దేశంగా పేరుపొందిన భారత్, మరింత నైపుణ్య ఉద్యోగాల ద్వారా మరింత రెమిటెన్స్ పొందే దిశగా ఉండాలి. ●

# చార్‌ధామ్ యాత్రలో 56 మంది మృతి

## ఆధ్యాత్మిక యాత్రలో పెరుగుతున్న విషాద ఘటనలు

**డెహ్రాడూన్,మే 25:** చార్‌ధామ్ యాత్రలో విషాదం చోటుచేసుకుంటున్నది.యాత్ర ప్రారంభమైన 16 రోజుల్లో 56 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 50 ఏళ్లపైబడిన 40 మంది ఉన్నారు. 47 మంది గుండెపోటు, పల్మనరీ సంబంధిత వ్యాధులతో మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించారు. అత్యధికంగా కేదార్‌నాథ్‌ధామ్ యాత్రమార్గంలో ఇప్పటివరకూ గరిష్ఠంగా 27 మంది చనిపోయారు. శుక్రవారం సాయంత్రం కూడా నలుగురు గుండెపోటుతో చనిపోయారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి సముద్రమట్టానికి ఎత్తున హిమాలయ పర్వప్రాంతాల్లో ఉన్నాయి. చలితోపాటు ఆక్సిజన్ అందక శ్వాసతీసుకోవడంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మే 10న మొదలైన ఛార్‌ధామ్‌యాత్రలో 15 రోజులకే 52 మంది యాత్రీకులు గుండెపోటు, పల్మనరీ సంబంధిత రుగ్మతలతో చనిపోయారు. అల్పోష్ణస్థితి సయయంలో తలకు బలమైన గాయాల కారణంగా మరణించారు. ఇప్పటి వరకూ 56 మంది భక్తులు యాత్రకోసం వచ్చి ప్రాణాలు కోల్పోయారని గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే ధృవీకరించారు. మృతుల్లో అత్యధికంగా 60 సంవత్సరాలు నిండిన వ్యక్తులే ఉన్నారని, అందులోనూ గుండెపోటు బాధితులే ఎక్కువ మంది ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం సజావుగా లేని వ్యక్తులు యాత్రకు వెళ్లకపోవడమే మంచిదని పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు చెపుతున్నారు.అయినా ముందుకు వెళ్లాలనుకునే వ్యక్తుల నుంచి రాతపూర్వకంగా ఫారం నింపేలా చర్యలు తీసుకుంటున్నారు. హిమాలయపర్వతాల ఎత్తయిన ప్రాంతాల్లో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పర్యాటకులకు ఆరోగ్యశాఖ సూచించింది. కేదార్‌నాథ్, యమునోత్రి ధామ్‌లకు కాలినడకన వెళ్లేసమయంలో ఒకటినుంచి రెండు గంటలమధ్యలో ఐదు పదినిమిషాలు విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు. వెచ్చని బట్టలు, వర్షంలో తడవకుండా రెయిన్‌కోట్స్, పల్స్ ఆక్సీమీటర్,థర్మామీటర్ వెంట ఉండాలని, గుండె జబ్బులు, అధికరక్తపోటు, ఉబ్బసం మధుమేహంతో బాధపడే ప్రయాణీకులు అవసరమైన మందులు డాక్టర్‌నంబర్‌ను తమ వద్ద ఉంచుకోవాలని చెప్పారు.

ప్రయాణంలో ఛాతినొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలతిరగడం, వాంతులు వచ్చినపుడు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స తీసుకోవాలని ఆరోగ్యశాఖ సూచించింది.



# ప్రధాని పదవి హుందా తనాన్ని తగ్గించుకుంటున్న మోడీ



## ముజ్రా వ్యాఖ్యలపై ప్రియాంక ధ్వజం

**న్యూఢిల్లీ, మే 25:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై చేస్తున్న వ్యాఖ్యలతో నియంత్రణ కోల్పోతున్నారని, ప్రధాని హోదాకు తగినట్లుగా ఆయన మాట్లాడటంలేదని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా మండిపడ్డారు. ఇండియా కూటమి తన దాస్యాన్ని చాటుతూ ఓటుబ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారి ముందు ముజ్రా చేస్తోందని మోడీ ఘాటు విమర్శలుచేసారు. ముజ్రా అంటే పురుషులను ఆకట్టుకునేందుకు మహిళలు చేసే ఒకరకమైన నృత్యాన్ని ముజ్రా అంటారు. ఈ వ్యాఖ్యలపట్ల ప్రియాంక తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. ప్రధాని పదవి మర్యాద పాటించాల్సిన బాధ్యత ఆయనకు లేదా అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై మోడీ అభ్యంతరకర భాషను ప్రయోగించారని ప్రతిపక్ష నేతలను దారుణంగా అవమానించారు. చరిత్రలో ఏ ప్రధాని అయినా ఇలాంటి పదాలుఉపయోగించారా ప్రధాని పదవి మర్యాదను పాటించాల్సిన బాధ్యతాయనకు లేదా ప్రధాని హోదాను మేం చాలా గౌరవిస్తాం. కానీ ఎన్నికల్లో ఆయన అసలు స్వరూపం బయటపడింది. ఈ దేశప్రజలకు ప్రతినిధిని అన్న విషయాన్ని ఆయన మరిచిపోతున్నట్లున్నారు. ఇలాగైతే భావితరాలు మన గురించి ఏం చెప్పుకుంటాయని ప్రియాంక ధ్వజమెత్తారు. ప్రధాని వ్యాఖ్యలను విపక్షనేతలు కూడా ఖండించారు. రాజ్యాంగపరమైన ఉన్నతపదవిలో ఉన్న మోడీ తన మాటలపై నియంత్రణ కోల్పోతున్నారని ఇది దురదృష్టకరమని ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్ అన్నారు.



# కదులుతున్న ట్రక్కు నుంచి దారి దోపిడీ..

## మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో ఘటన

**భోపాల్, మే 25:** ఆగిన రైలు కిటికీలోంచి చైన్లు లాగడం, పార్క్‌చేసిన కార్లలో అద్దాలు పగులగొట్టి డబ్బు దోచుకెళ్లడం వంటివి నిత్యం చూస్తూనే ఉన్నాం. కానీ కదులుతున్న ట్రక్కు నుంచి సామాన్లు తస్కరించి ఆపై సినీ ఫక్కీలో ముగ్గురు వ్యక్తులు బైక్‌పై పరారయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో ఈ ఘటన జరిగింది. ఆగ్రా, ముంబయి జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు పై నుంచి ఇద్దరు వ్యక్తులు ఓ మూటను తొలుత రహదారిపై జారవేయడం వీడియోలో కనిపించింది. ఆపై ఆ వెనుకే ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి రాగా వారిద్దరూ కదులుతున్న వాహనం నుంచే ప్రమాదకరంగా బైక్‌పై దిగడం గగుర్పాటుకు గురిచేస్తోంది. అటుగా వెళుతున్న వ్యక్తి దీన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు ధూమ్ మూవీలో చూపించిన దోపిడీ సీన్లు దిగదుడుపే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# కార్లతో ఢీకొట్టి.. కర్రలతో కొట్టుకుని వీరంగం

## బెంగళూరులో అర్ధరాత్రి హైవేపై గ్రూప్‌ఫైట్

**బెంగళూరు, మే 25:** కర్ణాటకలో కొందరు యువకులు రాత్రివేళ రోడ్డుపై హల్‌చల్ చేశారు. కార్లతో పరస్పరం ఢీకొట్టుకున్నారు. కర్రలతో దాడులు చేసుకున్నారు. మే 18న ఉడుపి ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఉడుపి , మణిపాల్ హైవేపై ఈ ఘటన చోటుచేసుకుంది. రెండు కార్లలో వచ్చిన ఆరుగురు యువకులు వీరంగం సృష్టించారు. మొదల ఓ కారు వేగంగా వెనక్కి వచ్చి మరో వాహనాన్ని ఢీకొట్టింది. అందులో నుంచి యువకులు దిగి కర్రలతో కొట్టుకున్నారు. ఈ క్రమంలోనే కర్ర పట్టుకున్న ఓ యువకుడిని మరో గ్రూప్‌కు చెందిన కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమీపంలోని అపార్ట్‌మెంట్ నుంచి ఈ తతంగాన్ని వీడియోలో రికార్డు చేశారు. కర్ణాటకకు చెందిన ఓ డాక్టర్ దీన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేస్తూ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వీడియో కాస్త వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ఇద్దరిని అరెస్టు చేశామని, మరో నలుగురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.



ఆ రెండు గ్రూప్‌ల మధ్య ఆర్థికపరమైన వివాదాలున్నాయని, దాని వల్ల ఈ గొడవ జరిగిందని పోలీసులు వెల్లడించారు.



# అబద్ధాల వ్యాప్తికి దేవుడు దూతను పంపిస్తాడా?

## మోడీ వ్యాఖ్యలపై మమత ఛలోక్తులు

**కోల్‌కత్తా, మే 25:** దేవుడు తనను పంపించాడని చెపుతున్న ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యలను పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఎద్దేవా చేసాడు. మధురాపూర్ ఎన్నికలప్రచారంలో మాట్లాడుతూ ఓటమి తప్పదనే భయంతో ఆఫోబియాలో బిజెపి నాయకులు అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడాయన తనను తాను దేవుడి బిడ్డగాను, మనలాగా ఆయనకు తల్లితండ్రులు లేరని,భగవంతుడు ఆయన్ను పంపించాడని చెప్పుకుంటున్నారన్నారు. అల్లర్లను ప్రేరేపించడానికి ప్రకటనల ద్వారా అబద్ధాలు వ్యాప్తిచేయడానికి జాతీయ పౌరపట్టికద్వారా జనాన్ని జైళ్లలో వేయడానికి దేవుడు ఎవరినైనా పంపిస్తాడా అని తాను ప్రశ్నిస్తున్నానన్నారు. పౌరసత్వ సవరణచట్టం ద్వారా హింసనునప్రోత్సహించడానికి ఉపాధి హామీ పథకానికి నిధులు ఆపడానికి, పేదలకు ఇళ్లనిర్మాణాన్ని అడ్డుకోవడానికి దేవుడు తన దూతను పంపుతాడా అని మమత వ్యంగ్యోక్తులు విసిరారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలచొప్పున జమచేస్తాననే హామీపై భగవంతుడు వెనక్కు తగ్గుతాడా అని ఎద్దేవా చేసారు. ప్రధానిమోడీ ఒకజాతీయ ఛానల్‌తో మాట్లాడుతూ మా అమ్మ బతికున్నంతవరకూ నేను సాధారణంగా అందరిలాగే జన్మించిన వాడినని, ఆమె మరణించాక నా అనుభవాలు పరికించి చూసుకుంటే నన్ను దేవుడు పంపాడని నేను నిశ్చితాభిప్రాయానికివచ్చానన్నారు. ప్రధాని పేరెత్తకుండానే మమత ఆయనపై చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అయ్యాయి.

# ఫ్రాన్స్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల సమ్మె.. 70 శాతం విమానాలు రద్దు

**పారిస్, మే 25:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఓర్లీ విమానాశ్రయం ఒక్కసారిగా బోసిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సామూహిక సమ్మెకు దిగడంతో దాదాపు 70 శాతానికిపైగా విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు ఫ్రాన్స్ పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు విమానాల రాకపోకలు నిలిచిపోనున్నాయి. దీంతో ప్రయాణికులు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని డిజిఎసి సూచించింది. జూలై 26న పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవానికి నగరం సిద్ధమవుతున్న తరుణంలో ఈ సమ్మె జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఓర్లీ విమానాశ్రయ నిర్వాహకులు తక్కువ సిబ్బందితో కాలం వెల్లదీస్తున్నారని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు ఆరోపిస్తున్నారు. ఒప్పందం ప్రాతిపదికన కొందరిని నియమిస్తున్నారని, ఇదే కొనసాగితే 2027 నాటికి రెగ్యులర్ సిబ్బంది కొరత ఏర్పడుతుందని, ఖాళీల భర్తీపై స్పష్టమైన ప్రకటన వచ్చేంతవరకు విధుల్లోకి చేరబోమని వారు స్పష్టం చేశారు. ఉద్యోగుల చర్యను అక్కడి ప్రభుత్వం ఖండించింది. కొంతమంది స్థానిక ఏజెంట్ల మాటలు వినే ఉద్యోగులు సమ్మెకు దిగారని, ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమానయాన శాఖ డిప్యూటీ మంత్రి ప్యాట్రిస్ వెర్గ్రిట్ మీడియాకు తెలిపారు. సిబ్బందితో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విమాన సిబ్బంది ఇలా హఠాత్తుగా సమ్మెకు దిగడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి. మే ప్రారంభంలో సమ్మె కారణంగా యూరప్ దేశాలకు పెద్ద



సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయిన సంగతి తెలిసిందే. విమానాశ్రయ అధికారులు, అక్కడి ప్రధాన లేబర్ యూనియన్ ఎస్ఎన్‌సిటిఎ మధ్య చర్చలు సఫలమవడంతో అప్పటి వివాదం ముగిసింది. తాజాగా రెండో అతిపెద్ద లేబర్ గ్రూప్ యుఎన్ఎస్ఎ-ఐసిఎన్ఎ సమ్మెకు పిలుపునిచ్చింది.

# ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతోన్న రష్యా

## రైలుపట్టాలు, మౌలిక వసతులు ధ్వంసం

**కీవ్, మే 25:** ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి. దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను



తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘా తంగా మారింది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటం లేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50 వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# రఫాపై సైనికచర్య తక్షణమే ఆపండి: ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశం

**ది హేగ్, మే 25:** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో ఇజ్రాయెల్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. రఫాపై సైనిక చర్యను తక్షణమే నిలిపివేయాలని శుక్రవారం ఐసిజె ఆదేశాలిచ్చింది. అంతేకాదు గాజాకు మానవతాసాయం అందేలా రఫా క్రాసింగ్‌ను తెరవాలని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి (ఐరాస) దర్యాప్తు సంస్థలను, నిజనిర్ధారణ కమిటీలను గాజాలోకి అనుమతించాలని కూడా స్పష్టం చేసింది. నెలలోగా తమ ఆదేశాల అమలుకు సంబంధించిన పురోగతిని వివరిస్తూ నివేదిక ఇవ్వాలని కూడా ఇజ్రాయెల్‌కు తెలిపింది. గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడు తోందని ఆరోపిస్తూ దక్షిణాఫ్రికా వేసిన పిటి షన్‌పై శుక్రవారం 15 మంది న్యాయమూర్తుల ఐసిజె ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను టెల్ అవీవ్ ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడింది. గాజా నుంచి పూర్తిగా సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఇజ్రాయెల్‌కు ఆదేశాలివ్వాలని దక్షిణాఫ్రికా చేసిన వినతికి ఐసిజె సానుకూలంగా స్పందించలేదు. కాల్పుల విరమణ ఆదేశాలివ్వా లంటూ చేసిన విజ్ఞప్తినీ తిరస్కరించింది. ఈ ఉత్తర్వులను ఇజ్రా యెల్ పాటించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.

అయితే అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ చర్యలతో పాలస్తీనియన్ల హక్కులకు కోలుకోలేని హాని కలిగే ప్రమాదం ఉందని తీర్పును వెలు వరిస్తూ ఐసిజె అధ్యక్షుడు జడ్జి నవాఫ్ సలామ్ వ్యాఖ్యానించారు. 'గాజా స్ట్రిప్‌లోని పౌరుల భద్రతను మెరుగుపరచడానికి, ముఖ్యంగా ఇటీవల రఫా నుంచి తరలిన వారి భద్రత కోసం ఇజ్రాయెల్ చేపట్టిన ఏర్పాట్లు, ఇతర చర్యలు సరిపోతాయని ఈన్యాయస్థానం భావించడం లేదు.రఫాలో సైనికదాడి ఫలితంగా పాలస్తీనియన్ల ప్రమాదంఅంచునఉన్నారు'అని పేర్కొన్నారు.



### మరో ముగ్గురు బందీల మృతదేహాలు లభ్యం

టెల్ అవీవ్: గాజాలోని జబాలియా ప్రాంతంలో ముగ్గురు బందీల మృతదేహాలు లభ్యం అయ్యాయని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. వీరిని హనాన్ యొబ్లొంకా, మైకేల్ నిసెన్‌బామ్, ఒరియన్ హెర్నాండెజ్‌లుగా గుర్తించింది. అక్టోబరు 7న సూపర్‌నోవా ఫెస్టివల్‌పై దాడి చేసిన రోజే వీరిని హమాస్ హతమార్చిందని, మృతదేహాలను గాజాకు తరలించిందని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. మొత్తం 250 మందిని హమాస్ బందీలుగా గాజాకు తీసుకువచ్చింది. ఇందులో సగం మందిని నవంబరులో జరిగిన కాల్పుల విరమణ సందర్భంగా విడుదల చేసింది.

ఇంకా 100 మంది హమాస్ చెరలో ఉన్నారని, 39 మృతదేహాలు కూడా వారి దగ్గర ఉన్నాయని ఇజ్రాయెల్ చెబుతోంది.

# 'పోల్' పదనిసలు



శనివారం న్యూఢిల్లీలోని సిపిడబ్ల్యుడి సర్వీసు సెంటర్‌లో ఓటు వేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## తొలి ఓటర్‌గా కేంద్ర మంత్రి జైశంకర్‌కు సర్టిఫికెట్

**న్యూఢిల్లీ, మే 25:** లోక్‌సభ ఎన్నికల్లో ఆరో విడత జరుగుతున్న పోలింగ్‌లో కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ అరుదైన అవకాశం చేజిక్కించుకున్నారు. తొలి ఓటు వేసి ఎన్నికల సంఘంనుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను జైశంకర్ ఎక్స్‌వేదికగా షేర్ చేస్తూ సంతోషించారు. ఉదయం పోలింగ్‌బూత్ తెరవకముందే ఢిల్లీలోని పోలింగ్‌కేంద్రం వద్ద లైన్‌లో నిలుచున్న జైశంకర్ తొలి పురుష ఓటు వేసారు. పోలింగ్ బూత్‌లో ఓటేసిన మొట్టమొదటి పురుష ఓటరు కావడంతో సదరు పోలింగ్ బూత్ సిబ్బంది కేంద్ర మంత్రికి సర్టిఫికెట్ అందించారు. దానిని చూపిస్తూ జైశంకర్ ఫోటో దిగి తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు



చేసారు. ఓ చేతిలో ప్రౌడ్ టుబి ఫస్ట్‌మేల్ ఓటర్ సర్టిఫికేట్ మరో చేతివేలికి సిరా గుర్తును చూపిస్తూ కేంద్రమంత్రి ఫోటోలు వైరల్ అయ్యాయి. ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి ఢిల్లీ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.


## పోల్ అయిన ఓట్లలో మార్పులు అసాధ్యం:ఇసి




**న్యూఢిల్లీ,మే 25:** లోక్‌సభ ఎన్నికల తొలి ఐదు దశలకు సంబంధించి నమోదయిన ఓట్ల వివరాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నియోజకవర్గాల వారీగా మొత్తం ఓట్లు, పోల్ అయిన ఓట్ల గణాంకాలను తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. దేశంలో ఎన్నికల ప్రక్రియకు హాని కలిగించేలా ఒక క్రమపద్ధతిలో తప్పుడు కథనాల వ్యాప్తి దుర్మార్గపు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈసందర్భంగా ఆరోపించింది. పోల్ అయిన ఓట్ల సంఖ్యలో మార్పులు చేయడం అసాధ్యమని మరోసారి స్పష్టం చేసింది. ఓటింగ్‌పూర్తయిన 48గంటల్లోగా ప్రతిపోలింగ్ కేంద్రం వారీగా ఓటింగ్ శాతాన్ని ఈసీ వెబ్‌సైట్‌లో ఉంచాలని అభ్యర్థిస్తూ ఎడిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసి మరో రెండు దశలు మాత్రమే మిగిలి ఉన్న ప్రస్తుత పరి స్థితుల్లో దీనిపై ఈసీకి ఆదేశాలు జారీచేయ లేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకున్న వారి కచ్చితమైన సంఖ్యను వెల్లడించేందుకు ఓటర్ టర్నవుట్ డేటా ఫార్మాట్‌ను మరింత విస్తరిం చనున్నట్లు ఈసీ వెల్లడించింది. మొత్తం ఓటర్ల సంఖ్య నమోదయిన పోలింగ్‌శాతం ద్వారా ఎంత మందిఓటేశారనేది తెలుసుకోవచ్చని పేర్కొంది. ఈ రెండువివరాలు ఇప్పటికే ప్రజలవద్ద అందుబాటులో ఉన్నాయని గుర్తుచేసింది. పోలింగ్ శాతాన్ని విడుదల చేస్తున్న ఈసీ నమోదయిన ఓట్లసంఖ్యను వెల్లడించాలని వస్తున్న డిమాండ్లపై ఈసీ స్పందించింది.

## ఇవిఎంలకు 'బిజెపి ట్యాగ్'ల కలకలం

**కోల్‌కతా, మే 25:** సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ వేళ ఇవిఎంలకు బిజెపి ట్యాగ్‌లు పశ్చిమ బెంగాల్‌లో కలకలం సృష్టించాయి. బాంకురా జిల్లాలోని కొన్ని ఓటింగ్ యంత్రాలపై బిజెపి అని రాసి ఉందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దీనికి కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తూ ట్యాగ్‌లపై స్పష్టతనిచ్చింది. ఇవిఎంలను ట్యాంపర్ చేసి బిజెపి ఓట్ల రిగ్గింగ్‌కు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలుమార్లు చెప్పారు. ఈ రోజు అది బయటపడింది. బాంకురా జిల్లాలోని రఘునాథ్‌పుర్‌లో 5 ఇవిఎంలకు బిజెపి ట్యాగ్‌లు కనిపించాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో ఆరోపించింది. ఈ పోస్ట్‌కు ట్యాగ్‌ల ఫొటోలను జత చేసింది. దీనికి బెంగాల్ ఎన్నికల సంఘం స్పందించింది. పోలింగ్‌కేంద్రాల్లో ఇవిఎంలను పెట్టినప్పుడు కామన్ అడ్రస్ ట్యాగ్‌లను



ఇస్తుంటాం. వాటిపై అభ్యర్థులు, వారి ఏజెంట్ల సంతకాలు తీసుకుంటాం. మీరు పేర్కొన్న కేంద్రాల్లో ఇవిఎం, వివిప్యాట్లను పెట్టిన సమయంలో కేవలం బిజెపి అభ్యర్థికి చెందిన ఏజెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. అందుకే ఆయన సంతకం తీసుకున్నాం. ఆ తర్వాత పోలింగ్ జరుగుతున్న సమయంలో మిగతా ఏజెంట్ల సంతకాలు కూడా వాటిపై పెట్టించాం. పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంల ఏర్పాటు సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తాం. ఈ ప్రక్రియంతా వీడియోగ్రాఫ్ చేస్తాం. సిసిటివిల్లో రికార్డ్ అవుతుంది అని ఇసి స్పష్టం చేసింది.

## నియంతృత్వానికి వ్యతిరేకంగా ఓటువేసా:కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 25:** తాను ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఓటువేసినట్లు ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. శనివారం ఆరోవిడత పోలింగ్‌లో కుటుంబసభ్యులతోకలిసి కేజ్రీవాల్ ఓటుహక్కు వినియోగించుకున్నారు. తన తండ్రి, భార్య ఇద్దరుపిల్లలతోకలిసి ఢిల్లీలోని పోలింగ్‌కేంద్రానికి వచ్చిన కేజ్రీవాల్ తన ఓటువేసారు. నా తండ్రి, భార్య, ఇద్దరుపిల్లలతో కలిసివచ్చి ఓటువే సాను. అనారోగ్యం కారణంగా మా అమ్మ పోలింగ్ బూత్ వరకూ రాలేకపోయారు. నేను నియంతృత్వానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఓటువేసాను. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేజ్రీవాల్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలకు శనివారమే పోలింగ్ జరగుతోంది. గత ఎన్నికల్లో మొత్తం స్థానాలు బిజెపి గెలుచుకోగా ఈసారి కాంగ్రెస్‌తో పొత్తులతో ఆప్ సీట్ల సర్దుబాటుతో పోటీచేస్తోంది. అందువల్ల ఏడుస్థానాలు కూడా ఇండియా కూట మివేనని కేజ్రీవాల్ చెపుతున్నారు.

## రాంచిలో ఓటువేసిన ధోనీ

**రాంచి,మే 25:** భారత క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్‌మిస్టర్‌కూల్ మహేంద్రసింగ్ ధోనీ రాంచిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు పోలింగ్‌బూత్ వద్దకు వచ్చిన ధోనీ అక్కడ తన అమూల్యమైన ఓటువేసారు. బ్రౌన్‌కలర్ ఫుల్‌నెక్ టీషర్ట్‌తోపోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ధోనీని చూసిన స్థానికులు మిస్టర్ కూల్‌తో మాట్లాడేందుకు ఎగబడ్డారు. దీనితో పోలీసులభద్రత మధ్య ధోనీ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిపోయారు. దోనీ పోలింగ్ కేంద్రానికి వచ్చిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జార్ఖండ్‌లో శనివారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకూ కొనసాగింది. సామాన్యులతో పాటు ప్రముఖులు, వివిఐపిలు సైతం పెద్ద ఎత్తున ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూల్లో నిలుచున్నారు.



# సిసిఎస్ ఎదుట సాహితీ ఇన్‌ఫ్రా బాధితుల ధర్నా

## ఎసిబికి చిక్కిన ఉమామహేశ్వరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఫ్రీలాంచ్ ద్వారా వందలాది మంది అమాయకులను రెండు వేల కోట్ల రూపాయలకు పైగా మోసం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా అనే రియల్ ఎస్టేట్ సంస్థ బాధితులు మరోమారు సిసిఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయం ఎదుట శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున చేరుకుని సాహితీ ఇన్‌ఫ్రాతో పాటు ఈ గోల్‌మాల్ కేసును విచారించిన ఎసిపి ఉమామహేశ్వరరావుకు వ్యతిరేకం గా వారు నినాదాలు చేశారు. ఎసిపి ఉమామహేశ్వరరా వు ఇటీవలే అక్రమాస్తుల కేసులో ఎసిబికి పట్టుబడడం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు సిసిఎస్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ ను ఎసిపి ఉమా మహేశ్వర రావు ఎలా వేధిందిం చాదనే దానిపై సిసిఎస్ డిసిపితో పాటు ఇతర అధికారులకు వివరించారు. రెండు వేల కోట్ల రూపాయల స్కాం కేసును విచారించిన ఎసిపి ఉమామహేశ్వరరావు తమతో ఏమాత్రం మర్యాదగా మాట్లాడ లేదని, ఎప్పుడూ అమర్యాదగా, నిర్లక్ష్యంగా, అడ్డగోలుగా మాట్లాడే వాడని, తమను మో సం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ నిర్వాహకులను సమర్థిస్తూ మాట్లాడే వాడని బాధితులు వాపోయారు. సాహితీ ఇన్‌ఫ్రా కేసును విచారించిన ఎసిపి ఉమామ హేశ్వరరావు ఆ సంస్థకు అమ్ముడు పోయాడని, కేసును పూర్తిగా నీరుగార్చాడని, దీనిపై తాము గతంలోనే అనేకసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు.




వేదికపై ప్రసంగిస్తున్న మాజీ డిజిపి పూర్ణచంద్రరావు

# రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తాం

## బిఎస్‌పి స్టేట్ కోఆర్డినేటర్, మాజీ డిజిపి పూర్ణచంద్రరావు

**విజయవాడ, మే 25, ప్రభాత'వార్త' :** రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తాము కృషిచేస్తామని బిఎస్‌పి స్టేట్ కోఆర్డినేటర్, మాజీ డిజిపి పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం విజయవాడలో జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన పార్టీ రాష్ట్రాధ్యక్షులు బక్కా పరంజ్యోతితో కలిసి ప్రసంగిస్తూ ఈ ఎన్నికల్లో బిఎస్‌పి యొక్క శక్తిపాటవాలను ఆధిపత్య కులాల పార్టీలకు తెలిసెలా చేశామని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేలా బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా పోల్ చేసిన ఓటర్లను పార్టీ తరపున అభినందించారు. ఎన్నికల్లోనూ, ఎన్నికల తరువాత జరిగిన హింసకు బాధ్యులైన రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకోడంలో ఎన్నికల కమీషన్ విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎస్‌సీ, ఎస్‌టిలకు ఇవ్వాల్సిన సీట్లు మినహాయించి మిగిలిన సీట్లను తమ సామాజివర్గాలకు వైసిపి, టిడిపిలు కేటాయించుకుని బిసిలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవిని ఆ రెండు పార్టీలు ఇప్పటివరకు అధికారం చేపట్టని ఎస్‌సి, ఎస్‌టి, బిసి తదితర కులాల వారికివ్వాలని, డిజిపి, సిఎస్,మంత్రిపదవులతో పాటు ముఖ్యమైన పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం మంత్రి పదవులనయినా బహుజనులకు జనాభా దామాషాలో కేటాయించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సెంట్రల్ కోఆర్డినేటర్ ఎం బాలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి వందనకుమార్, మాజీ ఎమ్మెల్యే రాజారావు, రాష్ట్ర నేతలు పుష్పరాజు, గురప్ప, మల్లికల్, కాకి ప్రసాద్, పార్టీ తరపున 166 అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.



కుటుంబసభ్యులతో ముకేష్ అంబానీ

# అంబానీ చిన్న కుమారుడికి రూ.640 కోట్ల దుబాయ్ విల్లా గిఫ్ట్

**ముంబయి, మే 25:** తమ వారసులకు ఖరీదైన బహుమతులు ఇవ్వడంలో ముకేష్ అంబానీ దంపతులే నంబర్‌వన్ స్థానంలో నిలుస్తారు. తాజాగా ముకేష్‌అంబాని నీతా అంబానీలు తమ చిన్నకోడలికోసం దుబాయిలో కొనుగోలుచేసిన 640 కోట్ల విల్లాను అనంత్‌అంబానికి కేటాయించారు. తన పెద్దకుమారుడు వివాహంచేసుకున్న శ్లోకా మెహతాకు 451 కోట్ల విలువైనవజ్రాల నెక్లెస్‌ను అందించారు. కవలలుగా వచ్చిన ఇషా అంబాని, ఆకాశ్ అంబాని ఆయన చిన్న కుమారుడు అనంత్‌అంబానీలకు ఖరీదైన అత్యంత విలువైన బహుమతులు ఇచ్చారు. గత ఏడాది చిన్న కుమారుడు అనంత్ అంబాని వివాహ నిశ్చితార్థ వేడుకలకే 1259 కోట్ల రూపా యలు వెచ్చించినట్లు సమాచారం. అంతర్జాతీయ స్టార్ రిహాన్నా కచేరి కూడా ఉంది. ఇందుకోసమే 66 నుంచి 74 కోట్లవరకూ ఖర్చుచేసారని వినికిడి. ఇకరానున్న జులైలో జరిగే అనంత్ వివాహానికి రెట్టింపు ఖర్చుచేయవచ్చని అంచనా. ఎన్‌కోర్ ఫార్మా కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న రాధికా మర్చంట్‌తో అనంత్ అంబాని వివాహం నిశ్చయమైన సంగతి తెలిసిందే. దుబాయ్ విల్లాతోపాటు 4.5 కోట్ల విలువైన బెంట్లీ జిటి కారును కూడా అనంత్‌కు గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే 2018లో అంబాని ముద్దుల తనయ ఇషా అంబాని వివాహం పిరమల్‌గ్రూప్ ఆనంద పిరమల్‌తో జరిగింది. ప్రపంచంలోనే అత్యంత వ్యయం చేసిన వివాహంగా నిలిచింది. సుమారు 830 కోట్ల రూపాయలు ఈ వివాహం కోసం ఖర్చుచేసారు. ఒక్కో పెళ్లిపత్రిక మూడు లక్షల విలువైనదిగా ముద్రించారు. 33నుంచి 50 కోట్ల రూపాయలు ప్రపంచంలోని టాప్ ఆర్టిస్టులతో కచేరీల నిర్వహణ కోసం ఖర్చు చేసారు. ఇపుడు అనంత్ అంబానికి అదే రీతిలో 640 కోట్ల బీచ్ విల్లాతోపాటు 4.5 కోట్ల విలువైన బెంట్లీ కాంటినెంటల్ కారును బహూకరించారు.

# నిరాశ్రయుల కోసం లండన్‌లో తొలి మ్యూజియం

## దుర్భర జీవన పరిస్థితుల వల్లే అనాథలు

**లండన్, మే 25:** బ్రిటన్ రాజధాని లండన్‌లో నిరాశ్రయులుగా ఉన్నవారి కోసం ఒక ప్రత్యేక మ్యూజియం తెరిచారు. ఈ మ్యూజియంలో చేరినవారు వారి జీవనగాథలను ఒకరినొకరు పంచుకుంటూ సేద తీరుతున్నారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతూ లండన్‌వీధుల్లో దానం ఇచ్చిన దుస్తులు ధరిస్తూ అత్యంత చలి వాతావరణాన్ని గడిపిన నిరాశ్రయులందరికీ ఈ మ్యూజియం ఒక ప్రేరణ. ఈ కొత్త మ్యూజియంలో శరణార్థుల గాథలు చెప్పనలవిగాకుండా ఉన్నాయి. ఇప్పటివరకూ తమకు స్థింమైన ఆవాసం కల్పించలేదని, ఇపుడు శాశ్వత ప్రాతిపదికన ఒక వేదిక వచ్చిందని నిరాశ్రయులు సంతోషిస్తున్నారు. ఎడ్వర్డియన్ గ్రౌండ్స్‌మాన్ లాడ్జిలో ఒక శాశ్వత ప్రాతిపదికన ఈ నిరాశ్రయుల మ్యూజియం ఏర్పాటు చేసారు. లండన్‌లోని ఫిన్స్‌బరి పార్క్ ఉత్తరం వైపు ఈ మ్యూజియంను ఏర్పాటు చేసారు. బ్రిటన్ వ్యాప్తంగా మొత్తం 2.90 లక్షలమంది ఆవాస యోగ్యం లేనివారికి ఆశ్రయం కల్పించాలంటూ విజ్ఞప్తులు అందించారు. అనేకమందిని ఇప్పటికీ తాత్కాలిక వసతుల్లో ఉంచారు. గడచిన దశాబ్దంకంటే బ్రిటన్‌లో ఈసారి మరింతగా ఇలా నిరాశ్రయులు పెరిగారు. ఇప్పటికీ అనేక మందికి సాయం అందడంలేదు. బ్రిటన్‌లోని వీధుల్లో నిద్రిస్తున్న వారి సంఖ్య ఏటికేడాది 26శాతం పెరిగిందని తెలుస్తోంది. అద్దెలు శరవేగంగా పెరిగిపోవడం, కీలక ద్రవ్యోల్బణం పెరుగుదల, జీవన వ్యయం భారీగా పెరగడం వల్లనే నిరాశ్రయులు పెరిగిపోతున్నారు. 2023 చివరి మూడునెలల్లో మరింత దుర్భర పరిస్థితులు అలుముకున్నాయి. దేశవ్యాప్తంగా 16 శాతం మంది నిరాశ్రయు లైనట్లు తేలింది. ఈ మ్యూజియంలో పనిచేస్తున్న వలంటీర్లు నిరాశ్రయుల అనుభవాలు, వారు ఎదుర్కొన్న దుర్భర జీవన స్థితిగతులపై దృశ్య వేదికలను ఈ మ్యూజియంలో భద్రపరుస్తారని నిర్వాహకులు వెల్లడించారు.




# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు కొనసాగించాలి

## సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** ఏపీ విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు జూన్ 2న ముగియనుంది. 2014 నుంచి 2024 జూన్ 1 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ద్వారా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. సమయం దగ్గర పడింది. మరో వారం రోజుల్లో గడువు ముగియనుంది. దీంతో నగరంలో ఉన్న ఏపీ ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఏపీకి మార్చడుతున్నాయి. 2016లో 90శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి మారగా... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి కర్నూలుకు మార్చారు. గడువు ముగింపుపై సిబిఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్-5ను ప్రస్తావిస్తూ హైదరాబాద్‌ను మరో పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న వాదన తెరపైకి తెచ్చారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కనీసం పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని సెక్షన్-5 చెబుతోందని వెల్లడించారు. కానీ ఏపీ ఇంత వరకు రాజధానిని ఏరత్పాటు చేసుకోనందున మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పొడించాలని కోరారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ప్రత్యేకమైన ఆర్డినెన్స్ జారీ చేయాలని వీవీ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏపీలో టిడిపి ప్రభుత్వం రాగా.... ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి వచ్చేసి ఏపీలో అమరావతి రాజధానిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలపడంతో అమరావతి రాజధాని అంశం అగమ్యగోచరంగా మారింది. ఈ నేపథ్యంలో మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఈమేరకు ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీ యువకుడికి ప్రాణం పోసిన నిమ్స్





**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఓ ఆదివాసి యువకుడికి నిమ్స్ వైద్యులు ప్రాణం పోశారు. ప్రమాద వశాత్తు శరీరంలోని గుండెకు దగ్గరగా దిగిన బాణంతో మూడురోజుల ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని బ్రతికాడు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతానికి చెందిన సోది నంద (17) గోతికోయ తెగకు చెందిన వ్యక్తి. వారం రోజుల క్రితం అడివిలో ఉన్న సమయంలో ప్రమాద వశాత్తు శరీరంలోకి బాణం దిగింది. కుటుంబికులు వెంటనే భద్రాచలం లోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా పరిస్థితి విషమిస్తుందని డాక్టర్లు చెప్పడంతో ప్రాణాపాయస్థితిలో ఉన్న అతన్ని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌కు శుక్రవారం తీసుకు వచ్చారు.

అక్కడ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వర్‌రావు, డాక్టర్ గోపాల్ కేసును పర్యవేక్షించి గుండె, ఊపిరితిత్తుల మధ్య బాణం చొచ్చుకుపోయినట్లు గుర్తించారు.

**నాలుగు గంటలు శ్రమించి ..**

కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నందను కాపాడేందుకు అమరేశ్వర్‌రావు, గోపాల్ వైద్యబృందం ఆపరేషన్ చేసేందుకు ఏర్పాటు చేశారు నాలుగు గంటలపాటు శ్రమించి శరీరం నుంచి బాణాన్ని పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం ఆయువకుడు ఆరోగ్యంగా ఉన్నారని ఎలాంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. ఈసందర్భంగా నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ పక్కరాష్ట్రానికి చెందిన యువకుడి పరిస్థితి తమ దృష్టికి తీసుకురాగా ప్రత్యేక కేసుగా పరిగణించి ఉచితంగా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు.

# జూపార్కు అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీ

**హైదరాబాద్ (చార్మినార్), మే 25, ప్రభాతవార్త:** జూపార్కు అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహ్మద్ షబ్బీర్‌అలీ అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్‌అలీ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. జూపార్కు లోని సఫారీతో పార్కుతో పలు ఎన్‌క్లోజర్లలో ఉన్న జంతువులు, పక్షులను ఆయన తిలకించారు. ఈ సందర్భగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జూపార్కు అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్టుమెంట్ జిపి షాజియా ఫర్వీన్, న్యాయవాది మోసిన్‌ఖాన్, జూపార్కు క్యూరేటర్ సునీల్ ఎస్ హీరామత్, అసిస్టెంట్ క్యూరేటర్ నాగమణి, పిఆర్ఓ మహ్మద్ హనీఫ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.





# టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

**బెంగళూరు, మే 25:** టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు నోటీసులు జారీ చేసారు. బెంగళూరు శివార్లలోని ఒక ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ లో ఆమె ఉన్నట్లు ధృవీకరించిన పోలీసులు అందరికీ నార్కొటిక్‌పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో హేమకూడా డ్రగ్స్ తీసుకు న్నట్లు నిర్ధారించారు. ఫామ్‌హౌస్‌లో గుర్తించిన ఆమెను పోలీసులు పట్టుకునేలోపే ఆమె అక్కడినుంచి తప్పించుకుని తప్పుడు ప్రకటనలు ఇచ్చి చిక్కుల్లో పడ్డారు. బెంగళూరు సిటీ కమిషనర్ హేమ నుంచి సేకరించిన రక్త నమూనాల వివరాలతోపాటు రేవ్‌పార్టీలో నటి హేమ కూడా ఉందని నగర పోలీసులు ప్రకటన విడుదల చేసారు. ఆమె రక్తనమూనాల పరీక్షల్లో డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని ప్రకటించారు. దీనితో నటి హేమకు పోలీ సులు నోటీసులు జారీచేసారు. బెంగళూరు పోలీసులముందు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

రేవ్‌పార్టీపై సీరియస్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు మరికొందరిని రానున్న రెండురోజుల్లో అరెస్టులు చేయవచ్చని సమాచారం. విచారణను సైతం వేగవంతం చేసారు.

# రుణమాఫీ నిధులకై వేట

**ఆదాయంపై సర్కార్ ఫోకస్**
**వనరుల అన్వేషణలో నిమగ్నం**
**ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి**
**ఎఫ్ఆర్‌బిఎం లోబడి వీలైనన్ని ఎక్కువ అప్పులు**

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ తెలంగాణ సర్కార్‌కు పెద్ద సమస్యగా తయారైంది. తగినంత ఆదాయం లేక ఇప్పటికే ప్రారంభించిన గ్యారెంటీ పథకాల అమలులో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి రుణ మాఫీకి కావాల్సిన దాదాపు 25వేల కోట్ల రూపాయల సేకరణ మరింత కష్టాల్లోకి నెడుతోంది. రుణ మాఫీచేయకుండా ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆ అంశాన్ని ఎజెండాగా చేసుకుని ఒక పక్క విపక్షాలు ఆందోళనలు చేస్తుండగా, వచ్చే అగస్టు నాటికి ఎట్టి పరిస్థితుల్లోనే అమలు చేసి తీరతామని సీఎంతో సహా, మంత్రులు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రుణ మాఫీ అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం అందుకు అవసరమైన నిధుల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఒకే దఫా 2 లక్షల రూపాయల మేర రుణ మాఫీ చేయడం, అందుకు అవసరమైన రుణాలు సేకరించడం, వాటిని తిరిగి చెల్లించడం కోసం రైతు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఖజానాకు వివిధ రూపాల్లో ప్రతీ నెలా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఈ కార్పొరేషన్‌కు జమ చేసి తద్వారా బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు చెల్లింపులు చేయాలనే ప్రతిపాదన చేసింది. ఈ విధంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే దీన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతోంది.

కాగా మాఫీ నిమిత్తం కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం హామీ ఉండి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే అవి కూడా ఎఫ్ఆర్‌బిఎం (ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజన్‌మెంట్) పరిధిలో వస్తాయని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది.

అంతేకాకుండా ఇందుకు రిజర్వ్ బ్యాంక్ అంగీకరించకపోతే నిధుల సమీకరణ ఎలా అనే దానిపై ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా వివిధ పన్నుల చెల్లింపుల్లో లీకేజీలను అరికట్టడం, ఏళ్ల తరబడి ఉన్న మొండి బకాయిలను వసూలు చేయడం తదితర మార్గాల ద్వారా ఖజానాకు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై కసరత్తు చేస్తోంది. అంతేకాకుండా భూముల అమ్మకం, ఎల్ఆర్ఎస్ అమలు తదితర వాటిపై కూడా దృష్టి పెట్టింది. వీటితో పాట అవసరమైతే గుత్తేదార్లు, ఇతర బిల్లుల చెల్లింపులను కొంతకాలం పాటు నిలిపివేసి వాటిని రుణ మాఫీకి వినియోగించాలనే ఆలోచనలో ఉంది. ఇదే సమయంలో ఎఫ్ఆర్‌బిఎం పరిధికి లోబడి బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా వీలైనంత ఎక్కువ అప్పులు తీసుకురా వాలని మరో ప్లాన్ వేసింది.

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 59 వేల కోట్ల రూపా యలను రుణంగా సేకరించాలని అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. ఇందులో మొదటి 9 నెలల కాలంలో తీసుకునే రుణానికి ఇప్పటికే కేంద్రం అనుమతినిచ్చింది. ఈ మొత్తం దాదాపు 33 వేల కోట్ల రూపాయలుగా ఉండవచ్చని అంచనా.

ఇందులో ఇప్పటి వరకూ 8 వేల కోట్ల రూపాయల మేర అప్పు తీసుకుంది. మిగిలిన ఇండెంట్‌లో మరి కొంత రుణంగా తీసుకోవాలని భావిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# బిజెపి అభ్యర్థిపై టిఎంసి గూండాల దాడి: ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది తలకు గాయాలు

**కోల్‌కత్తా, మే 25:** ఆరోవిడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌సందర్భంగా బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్‌జిల్లాలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. గార్బేట సమీపంలో మంగలాపోటా ప్రాంతంలో బిజెపి అభ్యర్థిపై రాళ్లు రువ్వడంతో ఆయన పరుగులు తీసారు. ఝర్‌గ్రామ్ బిజెపి అభ్యర్థికొన్ని పోలింగ్ బూత్‌లు సందర్శించేందుకు రావడంతో టిఎంసికి చెందిన అల్లరిమూకలు ఆయనపై రాళ్లు రువ్వినట్లు తేలింది. బిజెపి అభ్యర్థి ప్రణత్ తుడును కొందరుయువకులు వెంబడించారు. అంతేకాకుండా ఆయన కేడర్‌ను చెల్లాచెదురు చేసేందుకు రాళ్లుసైతం రువ్వారు. ఒక పెద్దరాయి వచ్చి నేరుగా ఒక సీనియర్ నాయకుడి ముందు పడింది. మరికొన్ని రాళ్లకూడా బిజెపి కేడర్, రక్షణ సిబ్బందిచుట్టూ పడ్డాయి. దీనితో అక్కడికి వచ్చినబిజెపి అభ్యర్థితో సహా అందరూ పరుగు లుతీసారు. టిఎంసి గూండాలు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని బిజెపి అభ్యర్థి తుడు ఆరోపించారు. తన ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారని వారిని ఆసుపత్రిలోచేర్పించినట్లు తెలిపారు. అయితే బెంగాల్‌లోని టిఎంసి ఒకప్రకటన విడుదలచేస్తూ పోలింగ్ బూత్‌వద్ద ఓటువేసేందుకు క్యూలో నిలుచుని ఉన్న ఒక మహిళపై సెక్యూరిటీ సిబ్బంది దాడిచేసి హింసించారని అందువల్లనే ఉద్రిక్తతలు చెలరేగాయని అన్నారు. బెంగాల్ బిజెపి కో ఇన్చార్జి అమిత్ మాలవీయ కూడా టిఎంసి ఈ దాడికి బాధ్యత వహించాలనికోరారు. ప్రజలు ముఖ్యమంత్రి మమతా బెనర్జీని అధికారంనుంచి తరిమేసేందుకే కంకణం కట్టుకున్నారన్నారు. బిజెపి పోలింగ్ ఏజెంట్లను లోనికిఅనుమతించడంలేదన్న సమాచారంతో తాను ఆప్రాంతానికి వెళ్లానని ఒక్కసారిగా టిఎంసి గూండాలు రోడ్లను బ్లాక్‌చేసి ఇటుకలు విసరడం ప్రారంభించారని, తన సెక్యూరిటీ సిబ్బంది జోక్యంచేసుకోగా వారికిసైతం గాయాలయ్యాయన్నారు. ఇద్దరు సిఐఎస్ఎఫ్ జవాన్లు ఆసుపత్రిలో చేరారన్నారు. అయితే టిఎంసి మాత్రం తుడు సెక్యూరిటీ సిబ్బందే పోలింగ్ బూత్‌వద్ద లైన్‌లో ఉన్న మహిళపై చేయి చేసుకున్నారని దీనితో ఉద్రిక్తతలు ప్రారంభం అయ్యాయని ఆరోపించింది. గత ఎన్నికల్లో బిజెపి గెలుచుకున్న 19స్థానాల్లో ఝర్‌గ్రామ్‌స్థానం కూడా ఉంది. ఈసారి పోటీలో తుడుపై టిఎంసి అభ్యర్థి కాలిపాద సోరెన్ పోటీలో ఉన్నారు. సిపిఎం నుంచి సోనామాము ముర్ము పోటీలో ఉన్నారు.

## శ్రీవారి సన్నిధిలో వంశీకృష్ణ, పద్మజ దంపతులు



8లో

## అంపైర్లు, స్కోరర్ల వేతనాల పెంపు



8లో

- ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్ గోపినాథ్ రెడ్డి
- ఈనెల 25 నుంచి అమల్లోకి..
- కృతజ్ఞతలు తెలియజేసిన మ్యాచ్ అఫిషియల్స్

## నేత్రపర్వంగా ... సింహాద్రినాథుడి గరుడసేవ



**సింహాచలం, మే 25, ప్రభాతవార్త:** సింహగిరిపై కొలువుదీరిన వరాహాలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గరుడసేవ ఉత్సవాన్ని భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తులను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యాహవచనం పూజలు చేశారు. వేదమంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి పండుగలకు
## వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఆహ్వానం



8లో

### ఘనంగా కనకమహాలక్ష్మి
## అమ్మవారి వార్షిక జాతరోత్సవాలు



- 27న తోలేళ్లు ... 28న జాతర

**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త** నగరంలోని చినవాల్తేరులో వేంచేసియున్న శ్రీకనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి వార్షిక జాతర మహోత్సవములు ఈనెల ఆరు నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకూ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. గాయత్రి తెలియజేశారు. అమ్మవారి తోలేళ్ల ఈ నెల 27న అమ్మవారి జాతర 28న అత్యంత వైభవంగా జరుపబడుతుందన్నారు. శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారు చుట్టుపక్కల గ్రామాల నుంచి అమ్మవారి దర్శనార్థం భక్తులు వచ్చి తీర్థప్రసాదములు - మిగతా 8లో

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

- గంటకు 17 కి.మీ వేగంతో గాలులు - మరి కొద్ది గంటల్లో తుఫాన్‌గా మారే అవకాశం



**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త** ఐఎండి సూచనల ప్రకారం తూర్పుమధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం శనివారం రాత్రికి తుఫానుగా బలపడుతుందని ఉత్తరం వైపుగా కదులుతూ రేపు ఉదయానికి తీవ్ర తుఫానుగా మారి అర్ధరాత్రి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీరాల సమీపంలో సాగర్ తీరాల సమీపంలో సాగర్ ద్వీపం ఖేపుపరా మధ్య తీరం దాటే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వివరించారు. 27వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దన్న అధికారులు తీరం దాటే సమయంలో గంటలకు 120 కి.మీ వేగంతో గాలులు, శనివారం సాయంత్రం ఆరు గంటల నాటికి అనంతపురం రాయదుర్గంలో - మిగతా 8లో

## మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

- వివరాలు వెల్లడించిన అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



8లో

## డుంబ్రిగుడలో భారీ వర్షం

స్థానికులకు తప్పని ఇబ్బందులు ... రోడ్లన్నీ జలమయం



10లో

### శివలింగపురం స్టేషన్ యార్డును
## తనిఖీ చేసిన రైల్వే డీఆర్ఎం



8లో

### కంబోడియా సంఘటనలు
## పునరావృతం కాకుండా చూడాలి

- విశాఖ నగర పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి



**విశాఖపట్నం,మే 25, ప్రభాతవార్త** కంబోడియా, కిర్గిజిస్థాన్ సంఘటనలు పునరావృతం కాకుండా విదేశాంగశాఖ జాగ్రత్త వహించాలని పార్లమెంటు మాజీ సభ్యులు, విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి సూచించారు. శనివారం ఈ మేరకు ఆమె ప్రకటన విడుదల చేశారు. వైద్యవిద్య అభ్యసించాలని భారత్ నుంచి వెళ్లిన వేలాది మంది మాదిరిగా విశాఖపట్నం నుంచి వెళ్లిన విద్యార్థులు కిర్గిజిస్తాన్ వెళ్లారని అక్కడ యూనివర్సిటీలలో చెలరేగిన హింస వల్ల స్థానికులైన విద్యార్థులు - మిగతా 8లో

## చాపరాయికి పర్యాటకుల సందడి



10లో

## తాగునీటి కోసం అవస్థలు



10లో

- కొయ్యవారి కల్లాల్లో మహిళలకు తప్పని ఇక్కట్లు
- గత ఐదు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి
- సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి
- పట్టించుకోని అధికారులు

## ఏలేరు కాలువలో మృతదేహం లభ్యం

- కేసు నమోదు చేసిన పోలీసులు



8లో

## కోతకు గురైన డుడుమ రహదారి

భయభ్రాంతులకు గురవుతున్న వాహనదారులు



8లో

### రెండురోజుల పాటు
## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల స్పెషల్ డ్రైవ్



8లో

# అంపైర్లు, స్కోరర్ల వేతనాల పెంపు

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకిత భావం కృషి, నైపుణ్యాన్ని గుర్తించి అంపైర్ స్కోరర్లతో పాటు ఇతర మ్యాచ్ అఫిషియల్స్‌కు వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డి తెలిపారు. పెంచిన వేతనాలు ఈ నెల 25వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయన్నారు. వేతనాల పెంపువల్ల మ్యాచ్ అధికారుల అర్థిక శ్రేయస్సు ను పెంపోందిచడమే కాకుండా మెరుగైన క్రీడా ఈవెంట్‌ల నిర్వహణకు దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగేళ్ల తర్వాత వారికి వేతనాలు పెంచుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకోవడంతో మ్యాచ్ అఫిషియల్స్ అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఏసీఏ అధ్యక్ష కార్యదర్శులు పి.శరత్‌చంద్రారెడ్డి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డికు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా జోనల్ స్థాయి అంపైర్లకు రోజుకు రూ. 1,500 నుంచి రూ.2,500 స్కోరర్లకు రూ.800నుంచి రూ. 2,500 స్కోరర్లకు రూ.800 నుంచి 1,500 లకు వేతనం పెంచారు. టోర్నమెంట్ ఆర్గనైజ్ చేస్తే అంపైర్లకు రూ. రెండు వేల నుంచి రూ. రెండు వేలు స్కోరర్లకు రూ. వెయ్యి నుంచి రూ. రెండు వేలు అదేవిధంగా డైలీ అలవెన్స్ కూడా పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

# శ్రీవారి సేవలో వంశీకృష్ణ, పద్మజ దంపతులు

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారిని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీహరిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి విజయం సాధిస్తుందని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడుస్తుందని ప్రజలందరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజా పాలన వస్తుందని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

పాడేరు,మే 25,ప్రభాతవార్త:

పోలీస్ పార్టీ బలగాలను హతమార్చాలని లక్ష్యంతో సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నామని డంప్‌లో మందుగుండు పాత్రలు,పేలుడు పదార్థాలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ బావజాలాలతో కూడిన విప్లవ సాహిత్యాలు కరపత్రాలు లభ్యం అయ్యాయని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రింట్ అండ్‌మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎస్పీ డంప్‌లో స్వాదీనం చేసకున్న వివరాలనువెల్లడించారు.అల్లూరి జిల్లా జికెవీధి మండలం గాలికొండ పంచాయితీ సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పనసలబంద గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో మావోయిస్టులు కోసం కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను ముందస్తు సమాచారం మేరకు స్పెషల్ పార్టీతో బలగాలతో వెళ్లి గుర్తించి వెలికితీయడం జరిగిందన్నారు.ఈ భారీ డంప్‌లో స్టీల్‌క్యారేజ్ మందు పాత్రలు-6,డైరెక్షనల్ మైన్స్-2,పేలుడు పదార్థాలు-150 మీటర్లు పొడవుగల ఎలక్ట్రీకల్ వైర్,మేకులు మరియు ఇనుపనట్లు-5 కేజీలు,మావోయిస్టులు సాహిత్య పత్రాలు,కరపత్రాలతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టులు బావజాలాతో ఉన్న పుస్తకాలు లభ్యంఅయ్యియని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.అయితే ఈ భారీ డంప్‌లో ఉన్న పేలుడు పదార్థాలు మావోయిస్టులకు ఎలా లభించాయి దీనికి ఆర్థిక సహాయం ఎవరు అందించారనే కోణంలో ధర్యాప్తు జరుపుతున్నామని వివిధ ప్రాంతాలలో ఆధారాల కోసం గాలింపు చర్యలు పోలీస్ శాఖ చేపట్టినట్టు ఎస్పీ తెలిపారు.మావోయిస్టుల డంప్ పోలీస్ పార్టీల బలగాలను హతమార్చాలనే ఉద్దేశ్యంతోనే నిషేదిత సిపిఎం మావోయిస్టు పార్టీ సీనియర్ కేడర్ పెట్టినట్టు గుర్తించామని ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేసారు.అలాగే అల్లూరి జిల్లా పరిధిలో మావోయిస్టు పార్టీ దాచిన డంప్‌లన్నీ అతి త్వరలో రికవరీ చేస్తామని ఎస్పీ తెలిపారు.గిరిజన ప్రజలంతా ప్రశాంత జీవనాన్ని గడపాలని మావోయిస్టు పార్టీ సిద్దాంతాలకు కాలం చెల్లిందని,గిరిజన ప్రజలు కూడా ఈ మావోస్టు పార్టీకి దూరంగా ఉండి వారి కుట్రపూరిత ప్రణాళికలపై జాగ్రత్తగా ఉండాలని గిరిజనులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.మావోయిస్టుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని గిరిజన ప్రాంత యువతీ యువకులు గిరిజన ప్రాంత అభివృద్ధికి పాటు పడాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.ప్రభుత్వం మావోయిస్టుల కోసం జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియనుప్రారంభించిందని కొనసాగిస్తుందని మావోయిస్టులు మావోయిజాన్ని విడిచిపెట్టి స్వచ్ఛంధంగా లొంగిపోవాలని లొంగిపోయిన మావోయిస్టులకు,సభ్యులకు ప్రభుత్వం పరంగా వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు.అల్లూరి జిల్లాలో మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని వారికి గిరిజన ప్రజల నుంచి సహాయ సహకారాలు అందటంలేదని ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా డంప్ స్వాధీనం చేసుకున్న చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్,సీలేరు ఎస్ఐ రామకృష్ణ,చింతపల్లి ఆర్ఎస్ఐ జాన్ రోహిత్ జిమెయిల్,ఎస్ఐ శ్రీనివాసరావును ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.అంతేకాకుండా ఎస్ఐలకు ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులను ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు. సమావేశంలో ఎస్‌బి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.హిమగిరి,పాడేరు ఎస్ఐ రంజిత్ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..



విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.



## ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం. 108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహాలను ప్రదక్షిణాల ద్వారా చేరు కొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహాలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



## చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

# నేడు ఎన్టీఆర్, కృష్ణ చిత్ర గీతాల సంగీత విభావరి

జగదాంబ, మే 25, ప్రభాతవార్త

నటరత్న ఎన్టీరామారావు, సూపర్‌స్టార్ కృష్ణ జయంతులను పురస్కరించుకుని ఈనెల 26న దాబా గార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఎన్టీఆర్, కృష్ణ చిత్రగీతాలో దేవుడు చేసిన మనుషుల్లారా శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థినిలకు ఆటల పోటీలు



గాజువాక, మే 25, ప్రభాతవార్త

గాజువాక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. దీనిలో భాగంగా శని వారం విద్యార్థినులకు ఆటల పోటీలను నిర్వ హించారు. మ్యూజికల్ చైర్ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా ర్థులు నైతిక విలువలు కలిగి ఉండాలని స్థానిక గ్రంథా లయ అధికారిణి చంద్రకళ అన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె చెప్పారు.

# ప్రభుత్వ వెబ్ సైట్‌లో ఎస్టీ కొండదొర తెగలను తొలగించడం దారుణం

## తక్షణమే ప్రభుత్వ వెబ్ సైట్‌లో పున్నరుద్దరించాలి : రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు

పాడేరు, మే 25,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ ప్రభుత్వంలో ఆదివాసీ తెగకు కొండదొర తెగలకు ప్రభుత్వ వెబ్ సైట్‌లో తొలగించడం దారుణం అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తెగలైన కొండ దొర తెగలను గత తొంబై రోజులుగా ప్రభుత్వ వెబ్ సైట్‌లో తొలగించడం చాలా దారుణమని గతంలో కూడ వాల్మీకి, భగత తెగలను తొలగించడం వల్ల చదువుకునే పిల్లలకు కుల ధృవీకరణ పత్రం లేక అనేక మంది ఇబ్బందులు పడిన దుస్థితి ఏర్పడిందని వైసీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించి వెబ్ సైట్‌లో పెట్టాలని దీని ద్వారా షెడ్యూల్ తెగలకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు కొండ దొర తెగలకు రాకుండా నష్ట పోతున్నారని వెంటనే ప్రభుత్వ వెబ్ సైట్‌లో పున్నరుద్దరణ చేసి ప్రభుత్వ పథకాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాడని సమయం దగ్గరలో ఉందని పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి, బాకూరు సర్పంచ్ బాకూరు సర్పంచ్ బాకురు వెం కటరమణ రాజు, రాష్ట్ర ఎస్టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాం దురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్ పాల్గొన్నారు.

# కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

## కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లకు వేర్వేరు ఎంట్రీలు : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే25, ప్రభాతవార్త



కౌంటింగ్ హాల్స్‌లో చేపట్టిన ఏర్పాట్లను శనివారం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయ సునీత కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లకు వేర్వేరుగా ఎంట్రీలు ఉండాలని, వారు లోనికి ప్రవేశించే మార్గాలు కూడా వేరుగా ఉండాలని ఎట్టి పరిస్థితు ల్లోనూ ఏజంట్లు కౌంటింగ్ టేబుల్స్ వద్దకు వెళ్లకుండా వారికి కేటాయించిన స్థలంలోనే ఉండి కౌంటింగ్ పర్యవేక్షించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల ప్రతి రోజు తనిఖీలో భాగంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్స్‌ను పరిశీలించారు. పోలింగ్ ఏజంట్లకు ఏర్పాటు చేస్తున్న ఐరన్ మెస్ పనులు పూర్తి చేసి, సిసి కెమేరాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని, ప్రతి హాలులో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రదేశంలోను అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేని విధంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న భవనంలో మీడియా కేంద్రం ఏర్పాటు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అరకు వ్యాలీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, చింతూరు ఐటిడిఎ పీఓ చైతన్య, డిఆర్ఓ బి.పద్మావతి, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ ఎం.రాజు, డిఇఇ అనుదీప్, పలువురు తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగర గణపతి ప్రధమ వార్షికోత్సవం..!



భీమునపట్నం, మే 25, ప్రభాతవార్త

భీమిలి జోన్ ఎగువపేట గ్రామం మత్స్యకారుల ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సాగర గణపతి ఆలయం ప్రధమ వార్షికోత్సవ వేడుకలు గ్రామాభివృద్ధి సేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శనివారం తెల్లవారు జాము నుండే శ్రీ సిద్ధి వినాయకునికి గ్రామ పెద్దలు, గ్రామాభివృద్ధి సేవాసంఘం సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా 3 వేలమందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఊరు ప్రజలందరూ బాగుండాలని, స్వామివారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా హెూమాలు నిర్వహించామని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# ఏలేరు కాలువలో మృతదేహం లభ్యం

అనకాపల్లి, మే 25, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కసింకోట మండలం వెదురు పర్తి గ్రామానికి చెందిన బాలశంకర్ మృతదేహం శనివారం తుమ్మపాల సమీపంలోని ఏలేరు కాలువలో లభించిందని అనకాపల్లి పట్టణ సిఐ శంకరరావు తెలిపారు. ఫైర్యాధిదారుడైన నాగ వీర వెంకట సత్యనారాయణ మూర్తి సన్ ఆఫ్ సత్యనారాయణమూర్తి, దేవినగర్, అనకాపల్లి ఫిర్యాదు మేరకు అనకాపల్లి టౌన్ పోలీసులు, ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది కలిసి సెర్చ్ ఆపరేషన్ చేయగా ఏలూరు కాలవలో బాలాశంకర్ మృతదేహం లభ్యమైందని అన్నారు. అనకా పల్లి పట్టణ సిఐ శంకర రావు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోతకు గురైన రహదారి..

ముంచంగిపుట్టు, మే 25, ప్రభాతవార్త

మండల కేంద్రం నుంచి దుడుమ వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన మార్గంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల రహదారి కోతకు గురైంది. దీంతో రహదారి అంత ప్రమాదభరితంగా మారింది. ఇటీవల సెల్ టవర్ల నిర్మాణ పనుల నిమిత్తం రహదారి పక్కన తీసిన గోతులు వల్ల రహదారి అంచు అంతా పటుత్వం కోల్పోయింది. భారీగా కురిసిన వర్షపు వరదనీటితో సుమారుగా మూడు కిలోమీటర్లు రోడ్డులో అక్కడక్కడ అంచు కోతకు గురైంది. శనివారం అటుగా రాకపోకలు చేసే వాహన దారులు భయం భయంగా ప్రయాణం చేశారు. కొన్ని చోట్ల రోడ్లు అధికంగా కోతకు గురి అవ్వడంతో రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ప్రతి రోజు ఈ మార్గంలో అధికంగా వాహన రాకపోకలు జరుగుతున్నా నేపధ్యంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాలు తప్పవని, కోతకు గురైన ఆర్ అండ్ బి రహదారి వెంటనే బాగు చేయాలని వైఎస్ఎంపీపీ భాగ్యవతి, వనుగుమ్మ సర్పంచ్ మిల్కిలు కోరారు. కోతకు గురైన పలు చోట్ల అటుగా వాహనాలు వెళ్లకుండా స్థానికులు రాళ్లు అడ్డుపెట్టారు. ఇంత జరిగిన ఆర్ అండ్ బి అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆ ప్రాంత వాసులు మండిపడుతున్నారు.

# వారపు సంతలో జేబు దొంగలు హల్‌చల్

ముంచంగిపుట్టు, మే 25, ప్రభాతవార్త





మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో జేబు దొంగలు హల్‌చల్ చేశారు. పలువురు పర్సులు దొంగతనం చేశారు. దీంతో సంతకు వచ్చిన గిరిజనులంతా అప్రమత్తమయ్యారు. సంతబయలు సమీపంలో పర్సను దొంగతనం చేసేందుకు ఇద్దరు మహిళలు ప్రయత్నిస్తుండగా ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఇద్దరిని స్థానికులు దేహశుద్ధి చేశారు. వారు వివరాలు అడుగుతున్నా చెప్పకపోవడంతో స్థానికులు దొంగలను ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వెళ్లి అప్పజెప్పారు. సంతలో జరుగుతున్న దొంగతనాలపై ఎస్ఐ రవీంద్రకు తెలిపారు. దీంతో ఎస్ఐ రవీంద్ర ఇద్దరు మహిళలను విచారణ చేయగా ఒక మహిళ అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామానికి చెందిన గరిక రేఖ, మరొక మహిళ పశ్చిమ గోదావరి జిల్లా ముప్తపాడు గ్రామానికి చెందిన మానుపాటి ఈశ్వరిలుగా తేలింది. గత కొన్ని నెలలుగా వారపు సంతలో పర్సులు పోతుండడం ఎట్టకేలకు దొంగలు దొరకడంతో సంతకు వచ్చేవారంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జంతు సంరక్షణ జిల్లా నోడల్ అధికారిగా జోన్-2 క్రైమ్స్ ఏసీపీ శ్యామలరావు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

జంతు సంరక్షణ విశాఖ జిల్లా నోడల్ అధికారిగా జోన్-2 క్రైమ్స్ ఏసీపీ సిహెచ్ శ్యామలరావును నియమించినట్టు విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర జంతు సంక్షేమ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి జంతువుల అక్రమ రవాణా, గోవధ నిరోధానికి గాను నియమించడం జరిగిందన్నారు. ఇక నుంచి జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో న్యాయస్థానం ఆదేశాలు, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ఆంధ్రప్రదేశ్ గోవధ నిర్మూలన, జంతు సంరక్షణ చట్టం-1977, జంతు రవాణా నిబంధనల చట్టం-1978, జంతు రవాణా (సవరణ) నిబంధనలు-2001 చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నగరం నందు జంతువుల అక్రమ రవాణా, జంతువులను చంపడం ఆపడానికి, జంతు చట్టాలైన పీఏసీ చట్టం 1960, జంతు రవాణా నిబంధనలు 1978, జంతువుల రవాణా (సవరణ) రూల్స్ 2001, స్లాటర్ హౌస్ రూల్స్ 2001, మునిసిపల్ చట్టాలు, ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘించే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునేలా, జాతరలు, ఇతర పండుగల సీజన్లలో జంతువులను వధించడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మార్గదర్శకాలతో స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాలు ఉల్లంఘించే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

# రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల స్పెషల్ డ్రైవ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రెండు రోజుల పాటు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. త్వరలో రానున్న ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మందు బాబులు చిందులేయకుండా ముందస్తు చర్యలుగా పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్, జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ దాడులు జరగనున్నాయి. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 పాయింట్లు వద్ద ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. ట్రాఫిక్ పోలీ సులతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు, ఏఆర్ పోలీసులు ఈ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొననున్నారు. శని ఆదివారాల్లో సాయంత్రం ఏడు గంటల నుండి రాత్రి 11గంటల వరకు ఈ డ్రైవ్ నిర్వహించనున్నట్టు పోలీసు వర్గాలు శనివారం ఉదయం తెలిపాయి. సో మద్యం సేవించి వాహనాలు నడిపే మందుబాబులు బహు పరాక్..

# ప్రతీ ఒక్కరు సంయమనం పాటించాలి

## ఎటువంటి కార్యక్రమాలకు అనుమతి లేదు -144 సెక్షన్ అమలులో ఉంది : ఎస్ఐ విభూషణరావు



ఎస్.రాయవరం, మే 25, ప్రభాతవార్త

మండలంలో ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదని ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణ రావు అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఉప్పరాపల్లి గ్రామస్తులతో సమావేశంనిర్వహించిన ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున జనం గూమిగూడి ఉండటం గ్రామాల్లో కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించడం నిషిద్దమని పార్టీల పేర్లు చెప్పి ఏమైనా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికి జూన్ 6వ తేదీ వరకు 144సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి ప్రతీ ఒక్కరు సంయమనం పాటించాలని ఎవరైనా మితిమీరి ప్రవర్తిస్తే అరెస్ట్ చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో పేపరు క్రాఫ్ట్

నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త



వ్యర్థ కాగితాలతో విద్యార్థులు చేసిన పలు ఆకృతులు అందర్ని ఆకట్టుకున్నా యని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వై.వెంకట రమణ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథా లయంలో శనివారం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించిన కార్యక్ర మంలో రిసోర్స్‌పర్సన్‌గా ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటరమణ విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు రెండు రోజుల పాటు కాగితాలతో వివిధ రకాల బొమ్మలను తయారు చేసిన ప్రతి ఒక్కరికి అభినందించారు. విద్యార్థులతో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని చెప్పారు. ప్రతి రోజూ విద్యార్థులకు వివిధ అంశాలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జూన్ 7న బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల వార్షిక పండుగలకు వంశీకృష్ణకి ఆహ్వానం

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

శ్రీకృష్ణ ఉమామహేశ్వర సాయి దుర్గా యాదవ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇసుకతోటలో శ్రీ కనకదుర్గమాంబ, శ్రీ నెల్లి పోలమాంబ, శ్రీ ఎర్నిమాంబ అమ్మవార్ల వార్షిక పండుగ మహెూత్సవములు సందర్భంగా ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు జనసేన నగర విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కి శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జూన్ 16 నుంచి 18 వరకు అమ్మవారి పండుగ మహెూత్సవములు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు, అమ్మవారి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, కోలాటాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఈగల శివ, ప్రధాన కార్యదర్శి బొట్ట గణేష్ మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శివలింగపురం స్టేషన్‌యార్డును తనిఖీ చేసిన రైల్వే డీఆర్ఎం

విశాఖపట్నం,మే 24 ప్రభాతవార్త

రైల్వే స్టేషన్‌లో మార్పులు చేపట్టేందుకు శివలింగపురం స్టేషన్ యార్డును రైల్వే డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ శనివారం తనిఖీచేశారు. కొత్తవలస-కిరండూల్ (కెకె) లైన్ వెంబడి కార్యాచరణ సామర్థ్యం భద్రతా చర్యలను మెరుగుపరచడానికి స్టేషన్ యార్డ్‌లో ఐరన్ ఓర్ రవాణా కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడం ఈ పర్యటనలక్ష్యం సిగ్నలింగ్ , ట్రాక్ మెరుగుదలలు, పాయింట్లు క్రాస్‌ఓవర్‌లు ,ఓవర్‌హెడ్ ఎలక్రిఫికేషన్ (ఓహెచ్‌ఈ)తో సహా లేవుట్ సవరణలు ఇచ్చారు. ఏడీఆర్ఎం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సుధీర్‌కుఆమార్‌గుప్తా, సీనియర్‌డివిజనల్ విజేంద్ర కుమార్, సీనియర్ డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ దీప్తాన్షు శర్మ ,సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్) పొండి టామ్ సీనియర్ ఇంజనీర్ డివిజనల్ ఎలక్ట్రికల్‌తో సహా సీనియర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంబోడియా సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

7వ పేజీ తరువాయి..

అక్కడ ఇబ్బంది పడుతున్నారన్నారు. భారత విదేశాంగశాఖ వీరి భద్రత పట్ల మరిన్ని చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన వైద ్యవిద్య కొంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో కిర్గిజిస్తాన్‌లోని భారత ఎంబసి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.చ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి విశాఖ చుట్టుపక్కల 100 మంది అభ్యర్థులను మోసంతో కాంబోడియా దేశం పంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఝాన్సీలక్ష్మి కోరారు. ఈ రాకెట్‌ను చేధించి 60 మందిని సురక్షితంగా స్వదేశానికి రప్పించిన విశాఖ పోలీస్‌కమిషనరేట్ ను ఆమె అభినందించారు. విశాఖకు చెందిన మిగిలిన వారిని వెంటనే రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఝాన్సీలక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విదేశీ విద్య ఉద్యోగ అవకాశాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వాలు వీటి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు పెంచాలని ఝాన్సీలక్ష్మి కోరారు.

# ఘనంగా కనకమహాలక్ష్మి వార్షిక జాతరోత్సవాలు

7వ పేజీ తరువాయి..

స్వీకరిస్తారు. ఈ జాతర ఉత్సవములు సందర్భంగా విద్యుత్ అలంకరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు దర్శనం వారు క్యూలైన్లు ఏర్పాటు చేయుట దేవాలయ సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించినట్ల పేర్కొన్నారు. అమ్మవారి జాతరను ఈ సంవత్సరం ధ్రువ నేత్ర కల్చరల్ క్లబ్ వారు జరుపుతున్నారని చెప్పారు. తొలిపూజకు రూ.250 చెల్లించిన భక్తులకు అమ్మవారి పంచా మృతాభిషేకం జరిపించబడుతుంది. భక్తులకు ఉచిత దర్శనం ఏర్పాట్లు చేయబడింది. ఈ సంవత్సరం జాతర ఖర్చు నిమిత్తం రూ.4,50,000 వ్యయపరుస్తున్నట్లు కార్యనిర్వహణాధికారిణి కె. గాయత్రి తెలిపారు.

# బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

7వ పేజీ తరువాయి..

38.5కిమీ విజయవాడ తూర్పులో 34.5కిమీ విజయవాడ సెంట్రల్ లో 30.2మిమీ కృష్ణా జిల్లా ఉంగటూరులో 29.2మి మీ ఏలూరు జిల్లా నూజివీడులో 27.2 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 25 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు తెలిపారు.

## పైడితల్లిమ్మ వార్షిక పండుగ కోసం దేవస్థానం కమిటి

సింహాచలం మే25 ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మీనృసింహస్వామివారి సోదరిగా ఏడు గ్రామాలు ఆరాధ్య దేవత పూజలు అందుకుంటున్న శ్రీ పైడితల్లిమ్మ శ్రీబంగారమ్మువారు వారికి పండగ నిర్వహణ కోసం దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తితో కమిటి వేశారు. ఏఈఓలు ఆనంద్‌కుమార్ పాలూరి నర్సింగరావు ఈఈ రాంబాబు, పర్య వేక్షకులు కనకరాజు డివి రమణ కమీటిలో సభ్యులుగా ఉంటారు. సోమవారం గ్రామసభ నిర్వహించి గ్రామ పెద్దలుతో చర్చించి పండగ తేదీలను నిర్ణయించడంతో పాటు పండగ నిర్వహణ పై తుది నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

## ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు తప్పనిసరి

**క్రైమ్ డీసీపీ పి.వెంకటరత్నం**




ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త

తాళం వేసిన ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని క్రైమ్ డీసీపీ వెంకటరత్నం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఊర్లకు, తీర్థయాత్రలకు వెళ్లేవారు తప్పని సరిగా సీసీ కెమోరాలు అమర్చుకోవాలని, సీసీ కెమెరాలు ద్వారా దొంగలను సులువుగా గుర్తుంచవచ్చునన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, మన వస్తువులు మన బాధ్యతని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్లు ఎలా ఉపయోగిస్తున్నారో అదే విధంగా సీసీ కెమెరాలు కూడా ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వేసవి కాలంలో వృద్దులు బయటకు రావద్దని తెలియజేశారు. ఏ ప్రాంతంలోనైనా దొంగతానాలు జరిగినట్లేయితే కంట్రోల్ రూమ్ నెంబరు 9493336633 ఫోన్ చేసి పోలీస్‌వారు సేవలు వినియోగిం చుకోవాలన్నారు. ఊర్లకు వెళ్లే వారు మీ పరిధిలో ఉన్న పోలీసులు ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ అమర్చి మీ వస్తువులను భద్రపరుచుకోవాలని తెలిపారు .క్రైమ్ ఏసీపీ ఎ. వెంకటరావు, ఆరిలోవ సీఐ గోవిందరావుతో పాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న వరదలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి..!

**కూనవరం సిపిఎం మండల కమిటీ - ప్రతీ సచివాలయంలో బఫర్ స్టాక్ ఏర్పాటు చేయాలి**

కూనవరం, మే 25, ప్రభాతవార్త



రానున్న వరదలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని చర్యలు చేపట్టాలని, గత వరదలను దృష్టిలో పెట్టుకుని లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని కూనవరం సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం రోజున పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావులు మాట్లాడుతూ పోలవరం ముంపు ప్రాంత ప్రజలు ఏటా వస్తున్న వరదలకు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా వరదల సమయంలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంటుందని అన్నారు. వరదలను దృష్టిలో పెట్టుకుని ప్రతీ సచివాలయంలో బఫర్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని, బఫర్‌స్టాక్ పాయింట్లలో బియ్యం, పప్పులు, నిత్యవసర వస్తువులు, కిరోసిన్ లాంటివి నిల్వ ఉంచాలని అన్నారు. వరదలు సంభవిస్తే రిలీఫ్ కేంద్రాలలోని బాధితులకు మంచినీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల లాంటటి సౌకర్యాలను మెరుగు పర్చాలని కూడా అన్నారు. ముఖ్యంగా కోతులగుట్ట నుండి ఏడురాళ్ళపల్లి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా వరదల సమయంలో ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించేందుకు లాంచీలను, నాటు పడవలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని కూడా అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు ఆవుల మురళీ, తాళ్ళూరి శ్రీనివాసరావు, పాయం సత్యనారాయణ, కర్నాటి శ్రీనివాసరావు, సుబ్బయ్య, రామారావు, వెంకటేశ్వరరావు, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో 104 వైద్యశిబిరాలు

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త



శనివారం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల ఒకుర్తి, ఓగిపాలెం గ్రామాల్లో 104 వైద్యశిబిరాలు జరిగాయి. పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ65 మందికి వైద్యపరీక్షలను చేసి మందు లను ఇచ్చారు. వైద్యులు సూచనలు లేకుండా నొప్పులు మాత్రలు వాడటం వలన అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని డా. యామినిప్రియ సూచించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ప్రసవానికి ముందు పిహెచ్‌సిలో చేరి వైద్యసేవలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, యం.యల్.హెచ్.పి. లక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యాముల్, 104 డిఇఓ యం.శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఏఎన్ఎమ్ లీలావతి, ఆశవర్కర్లు మామిడి లోవకుమారి, గోము మల్లేశ్వరి పాల్గొని వైద్యసేవలకు సహకార విధులను అందించారు.

## సీజనులో వచ్చే వ్యాధులుపై అవగాహన కల్పించాలి : డా.నాగార్జున

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త



వర్షాలు తీవ్రంగా కురుస్తున్న నేపద్యంలో సీజనులో వచ్చే వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జెడ్డంగి పిహెచ్‌సి డా,నాగార్జునఅన్నారు. శనివారం పిహెచ్‌సిలో వైద్యసిబ్బందితో సెక్టార్ సమా వేశం జరిగింది. ఈసందర్భంగా డా.నాగా ర్జున మాట్లాడుతూ ప్రతీ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత లేకపోతే దోమలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దోమలు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారి నపడే అవకాశం ఉన్నదన్నారు. గర్భందా ల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రసవానికి ముందు పిహెచ్‌సిలో చేరి వైద్యసేవలు పొందటంతో బాటు ప్రోత్సా హాకాలపై వివరించాలన్నారు. క్షయవ్యాధి బారినపడకుండా 18సం. దాటిన వారికి ఇచ్చే బిసిజి వ్యాక్సిన్ తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యంపిహెచ్ఇఓ కె.లక్ష్మణరావు, హెల్త్‌విజిటర్ బి,రమణ, ఎఎన్ఎమ్‌లు కె.శేషారత్నం, పి.నూకాలమ్మ, పి.రాజులమ్మ, యం.కుమారి, పి.మంగయ్యమ్మ, పి.వి.లక్ష్మి, వి.సింహాద్రి, డి.మల్లేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ వినియోగదారులు ఇకెవైసి చేయించుకోవాలి : మేనేజర్ చంద్రశేఖర్

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త

మండలంలో భారత్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని మేనేజర్ చంద్రశేఖర్ తెలియజేస్తున్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగిగ్యాస్ సరఫరా ప్రాంతాల వద్ద తమ సిబ్బంది ఇకెవైసి చేస్తున్నారన్నారు. ముందుగా ఫోన్ చేయడం వలన వారి అందుబాటులో ఉండే సమాచారం తెలుస్తుందన్నారు. ప్రతీ రోజూ ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకూ ఇకెవైసి చేస్తారన్నారు. జెడ్డంగిలో ముంగారి శ్రీనివాస్ ఫోన్ నెంబరు..9441945328, రాజవొమ్మంగిలో బ్రహ్మాజీ 9052449296, వెంకటేష్. 6301924114కు సంప్రదించాలన్నారు.

## పదిపంట రక్షణ ఉత్పత్తులను విడుదల చేసిన కోరమాండల్ ఇంటర్నేషనల్

అల్లిపురం, మే 25, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ వ్యవసాయ పరిష్కారాల ప్రధాత కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నేడు పంట దిగుబడిని పెంపొందించడం చీడపీడలను నియంత్రించడం దేశవ్యాప్తంగా పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా 10కొత్త ఉత్పత్తులను విడుదల చేసింది. వీటిలో మూడు పేటెంట్ కలిగిన ఉత్పత్తులు ఒక వినూత్నమైన వేప పూతతో కూడిన బయోప్లాంట్ సాయిల్ హెల్త్ ప్రమోటర్ భారతీయ రైతుల కోసం అధిక ప్రభావవంతమైన సమగ్ర పంట రక్షణ పరిష్కారాలను అందించే ఐదు జెనెరిక్ ఫార్ములేషన్స్ ఉన్నాయి. కాండం తొలుచు పురుగులు ఆకు ముడత వంటి విధ్వంసక తెగుళ్ళు నుంచి వరిపంటను రక్షించడానికి ఆధునాతన జపనీస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే పేటెంట్ ఉత్పత్తి ప్రచండ్ ను విడుదల చేసేందుకు కంపెనీ ఐఎస్ కె జపాన్‌తో భాగస్వామ్యం చేసుకుంది ఇది రైతుకు 70శాతం వరక పంట దిగుబడి నష్టాలను తగ్గిస్తుంది.బంగళాదుంప ద్రాక్ష టయోటా పంటలలో సమగ్ర వ్యాధి నియంత్రణ కోసం కాంటాక్ట్ క్రమబద్ధమైన చర్య నియంత్రణ కోసం పంట ద్వారా గ్రహించబడుతుంది. రెండింటిని అందించే వినూత్న శిలీంద్ర సంహారిణి పరిష్కారం కంపెనీ ఐదు కొత్త జనరిక్స్‌ను కూడా విడుదల చేసింది. ఇందులో 3హెర్బిసైడ్‌లు ఉన్నాయి. ఈ పరిచయాలతో కోరమాండల్ యొక్క సొల్యూషన్ పోర్ట్‌ఫోలియో పలు రకాల తెగుళ్ళను నియంత్రించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటున్న భారతీయ రైతుల వివిధ వ్యవసాయ అవసరాల కోసం సమగ్ర పంట రక్షణ పరిష్కారాలను అందిస్తుంది.

## ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు

**సాధించిన స్పేసెస్ డిగ్రీ విద్యార్థులు**

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త




శ్రీప్రకాష్ అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ 2024 డిగ్రీ ఫలితాలలో బీఎస్సీ కంప్యూటర్స్ చదువుతున్న కే జయంతి 9.66 సిజిపిఏ సాధించి అనకాపల్లి జిల్లాలో మొదట ర్యాంకు సాధించింది అలాగే బీబీఏ చదువుతున్న బి తేజశ్రీ (హాల్ టికెట్ నెంబర్ 121172507005) 8.57 సిజిపిఏ సాధించి అనకాపల్లి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది ఈసందర్భంగా తమ డిగ్రీ కళాశాలలో అనుభవిజ్ఞులైన ఫాకల్టీ మరియు అత్యుత్తమమైన విద్యా విధానం వలన తమ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని విజయం సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థలు అధినేత సిహెచ్ వికె నరసింహారావు సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్‌ప్రకాష్ అభినందనలు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి అబినందనలు తెలియజేశారు.

## విశాఖలో మహిళల కోసం ఫెమిరైడ్ యాప్

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త




విశాఖ నగరంలోని మహిళలకు పూర్తి రక్షణ, భద్రత కల్పిస్తూ నూతనంగా ఓలా, ఊబర్ తరహాలోనే ఫేమిరైడ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు రాధిక బెహరా తెలిపారు. శనివారం నగరంలో గల సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాఫిడో, ఓలా, ఉబర్ సంస్థలు పురుషులు మహిళలకు కూడా యాప్‌లో వివరాలు అందిస్తే నచ్చిన వాహనాలను డ్రైవర్లు కూడా మహిళలే ఉంటారన్నారు. కేవలం పలువురి మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుండటంతో పాటు ప్రత్యేకంగా విద్యార్థునిలు గృహిణులు ఉద్యోగులు, వాహనాలు లేని వారికి సైతం పూర్తిస్థాయి భద్రతను కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం విశాఖ నగర పరిధిలో నే ఈ ఫెమిరైడ్ యాప్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎనిమిది కిలోమీటర్ల దూరం.....17స్పీడ్ బ్రేకర్లు...!

**ప్రమాదకరంగా ఆనందపురం, బోని రోడ్డు**

అనందపురం, మే 25, ప్రభాతవార్త



ఎనిమిది కిలోమీటర్లు దూరం ...17స్పీడ్ బ్రేకర్లు..! ప్రమాదకరంగా ఆనందపురం బోనీ రోడ్డు ఎక్కడైనా ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తారు. కానీ అలా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లే ప్రమాదాలకు కారణమవుతున్న విషయం ఇది. ఆనంపురం నెంచి బోని గ్రామం వెళ్లే మార్గంలో ఈ విచిత్ర పరిస్థితి నెలకొంది ఆనందపురం నుంచి బోని గ్రామం వరకు 8కిలోమీటర్లు పోడవుర తారు రోడ్డు ఉంది. ఈ మార్గంలో ఆనందపురం పొడుగుపాలెం చందక, ఏనుగులపాలెం గ్రామాల వద్ద మాత్రమే నివాస గృహాలు ఉన్నాయి అలాంటి ప్రదేశాలలో ప్రమాదాలు నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే అవశ్యకత ఉంటుంది. కానీ ఈ మార్గంలో అవసరం లేకపోయినా ఏకంగా 17స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ స్పీడ్ బ్రేకర్లపై ఏర్పాటు చేసిన తెల్లని చారలు కూడా పూర్తిగా చెరిగిపోయాయి దీంతో వాహన చోధకులు దగ్గరకు వచ్చేవరకు స్పీడ్ బ్రేకర్ల వద్ద వడిదుడుకులకు లోనై అదపుతప్పి పడిపో తున్నాయి ముఖ్యంగా రాత్రివేళ ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి దగ్గరకు వెళ్లేంతవరకు స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లు తెలియజేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ను సరిచేసి ప్రమాదాలను నివారించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## రాయితీపై పచ్చిరోట్ట విత్తనాలు సరఫరా



ఆనందపురం, మే 25, ప్రభాతవార్త

మండలంలోని రైతులకు రాయితీపై సరఫరా చేయడానికి పచ్చిరోట్ట విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ ఓ ప్రకటనలో తెలిపారు. జీలుగు 16.2 క్వింటాళ్ళు జునుము 7.5క్వింటాళ్ళు పిల్లి పెసర, 3.6క్వింటాళ్ళు చొప్పున విత్తనాలు సిద్ధంగా ఉన్నా యన్నారు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని ఆమె కోరారు. పచ్చిరోట్ట ఎరువును వాడడం వలన భూసారం పెరిగి యూరియా వినియోగం బాగా తగ్గించు కోవచ్చని వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ ఈ సందర్భంగా సూచించారు.

## బాల్యవివాహాలు వలన ప్రాణాలకే ముప్పు : కె.అనూష

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త



18సం.లోపు వివాహాలు వలన ప్రాణాలకు ముప్ప వాటిల్లే అవకాశం ఉందని విజయ వాహిని చారిటబుల్ సంస్థ మండల యాంకర్ పర్సన్ కోపూరి అనూష అన్నారు. రాజవొమ్మంగి మండలంలో ఐసిడియస్ సిడిపిఓ యల్. దేవమణి అధ్యక్షతన కౌమార బాలికల పరి శుభ్రత వారోత్స వాల కార్యక్రమాలు విజయ వాహిని చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్నారు. శనివారం మండలంలో గల చెరుకుం పాలెం, జెడ్డంగి, వంచంగి, చికిలింత, కింద్ర,కిర్రాబు అంగన్వడీ కేంద్రాల్లో కిషోరబాలికలకు ఋతుక్రమ ణలో పాటించాల్సి న జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా అనూష మాట్లాడుతూ 18సం.లోపు వివాహం చేస్తే గర్భాశయం ఎదుగుదల లేక ప్రసవ సమయంలో తల్లిబిడ్డ ప్రాణాలకు ముప్ప వచ్చే అవకాశం ఉందన్నారు. చెరుకుంపాలెంలో జరిగిన కార్యక్రమంలో సిఆర్పీ కె.భవాని మాట్లాడుతూ ఋతుక్రమణలో రెండుపూటలా స్థానం చేయాలని కిషోరబాలికల కు సూచించారు. వంచంగి, చికిలింతల్లో కార్యక్రమాల్లో సిఆర్పీలు సిహెచ్ లక్ష్మి, సి.హెచ్.నూకరత్నంలు మాట్లాడుతూ నెలసరి సమయంలో అన్నిరకాల పోషక విలువల గల ఆహార పదార్థాలను తినవచ్చునని, ఋతుక్రమణ సమయంలో దూరంగా ఉండాలనేమూ డనమ్మకాలను పట్టించుకోరాదని అన్నారు. కింద్ర, కిర్రాబు కార్యక్రమాల్లో సిఆర్పీ వి.రమణమ్మ మాట్లా డుతూ ఋతుక్రమణలో వాడే వస్తువులను ఎప్పటికప్పుడు దూరంగా పేపరుకి చుట్టిపడవేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ ఎల్.దేవమణి, విజయవాహిని చారిటబుల్ సంస్థ మండల యాంకర్ కె.అనూష, ఐసిడియస్ సూపర్ వైజర్లు నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ విజయవాహిని చారిటబుల్ సంస్థ సిఆర్పీలు కొసిరెడ్డి భవాని, వంతురమణమ్మ, చవల నూకరత్నం, చవల లక్ష్మీదుర్గ, అంగన్‌వాడీ హెల్పర్లుసిహెచ్.లక్ష్మి, యస్.తులాబాయ్, యం.కనక రత్నం, ఉల్లి కుమారి, జుర్రా బానుమతి, ఏ.పార్వతి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షక దేవస్థానంగా తీర్చిదిద్దుదాం

జగదాంబ, మే 25,ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానాన్ని బాలల హక్కుల పరిరక్షక దేవస్థానంగా తీర్చిదిద్దేందుకు అందరి సమన్వయంతో అడుగులు వేద్దామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం అన్నారు. ఇటీవల నిర్వహించిన చందనోత్సవంలో దేవస్థానం కార్యనిర్వా హణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, దేవస్థానం అధికారులు, సిబ్బం ది బాలలకు సంబంధిత హక్కులు వారి సంక్షేమానికి ఎనలేని కృషి చేసినందువల్ల వారి సేవలను ప్రశంసిస్తు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కేసలి అప్పారావు ఆదేశాలతో కమిషన్ సభ్యులు గొండుసీతారాం సింహగిరిపై ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను అందచేసి అభినందనలు తెలిపారు. గొండుసీతారాం మాట్లాడుతూ తమ కమిషన్ చైర్‌పర్సన్ అప్పారావు సారథ్యంలో తాము చందనోత్సవానికి ముందు బాలల హక్కులు, సంక్షేమంతో కూడిన సౌకర్యాలు ఏర్పాటుపై నిర్వహించిన సమీక్షాంశాలన్నిటిని కార్యనిర్వాహక్నాదికారి శ్రీనివాసమూర్తి నేతృత్వంలో అధికారులు అమలు చేసి చక్కని పనితీరు కనపర్చారని అన్నారు. నిత్యం దర్శనాలకు హాజరయ్యే బాలలకు, గర్భిణీలు, బాలింతలకు నిర్విరామంగా ప్రత్యేక ఏర్పాట్లుచే సేందుకు ఎనలేని కృషిచేయాలని సూచించారు. అనంతరం కార్యని ర్వాహణాధికారి ఎన్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ ఆదేశాలు సూచనలతో బాలల హక్కుల పరిరక్షణకు తమ పూర్తి దృష్టి నిలిపామన్నారు.

## సుస్వరగానామృతాన్ని పంచిన దేవీ సుస్వరాలు

జగదాంబ, మే 25,ప్రభాతవార్త



నగరానికి చెందిన న్యాయవాది గాయనీ శ్రీదేవి నిర్వహణలో దేవి సుస్వరాలు సంగీత సంస్థ సారథ్యంలో పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు హుషారైన గీతాలు ఆలపించి మెప్పించారు. ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్‌చైర్మన్ సన్‌మూర్తి, గాయకుడు పల్లా వెంకటేష్ మాస్టారు, భయ్యా శ్రీనివాస్,జెఎంఆర్ నెహ్రూ,సన్‌మూర్తి, మధురవాడ రమణమూర్తి దంపతులు, మంజుల తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుభారంభం చేసారు. గాయకులు మాధురి, సుజాత, భాగ్యలక్ష్మి, పావని,భయ్యాశ్రీనివా స్,మహమ్మద్‌కాన్, పల్లబాబ్జి, వెంకట్,బొట్టానాగేశ్వరరావు, వీరేంద్రయాదవ్ తదితరులు కలిసి యుగళగే తాలు ఆలపించారు.ముఖ్యఅతిధిగా కంచర్ల అచ్యుతరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. కార్యక్రమంలో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుదుచ్చేరి సీఎంను కలసిన ఈఎన్‌సీ వైస్ అడ్మిరల్

విశాఖపట్నం,మే 24 ప్రభాతవార్త



ఈఎన్‌సీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ పుదుచ్చేరి ముఖ్యమంత్రి నటేసన్ కృష్ణసామి రంగసామిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో భారత నౌకాదళం యొక్క సముద్ర కార్యకలా పాలు, సామర్థ్యాన్ని పెంపొందించే ప్రణాళికలు,తమిళ నాడు,పుదుచ్చేరి ప్రాంతాలలో ఔట్‌రీచ్ కార్యకలాపాలపై ఆయనకు వివరించారు.

## సద్గురు సాయినాథ్ బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీకాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ సాయినాథ్ మహారాజ్ ఆలయ బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 2,3,4 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బీవీ రమణ కుమార్ ఉదయలక్ష్మీ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగంగా కళశాలతో అభిషేకం, కుంభాభిషేకం, పల్లకి సేవా, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హర్యానా ప్రభుత్వ ప్రధాన సలహాదారు బ్రిడ్జి కిషోర్ హాజరకానున్నట్లు తెలిపారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకోవాలని కోరారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ఆలయ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## తెలుగుదేశంపార్టీకూటమికే మెజార్టీ స్థానాలు

**నారాచంద్రబాబునాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు - పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డి**

పాడేరు,మే25,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా తెలుగుదే శం పార్టీ కూటమికి పూర్తి మెజార్టీ స్థానాలు ఇవ్వ బోతున్నారని రాష్ట్రంలో ప్రజలకుమంచి పాలన ముఖ్యమంత్రిగా నారా చం ద్రబాబునాయుడు అందించనున్నారని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కడపజిల్లా టిడిపి అధికార ప్రతినిధికొత్తపు మునిరెడ్డి ధీమా వ్యక్తం చేసారు.శనివారం అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డికి అమ్మవారి ఆలయం వద్ద పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు స్వాగతం పలికా రు. అనంతరం కిండంగిలో ఉన్న శ్రీరామాలయాన్ని సందర్శించి సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపి సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునిరెడ్డి మాట్లాడారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ కూటమికి పూర్తి మెజార్టీ స్థానాలను ఇచ్చారని ప్రజలంతా నారా చంద్రబాబునాయుడను ముఖ్య మంత్రిని చేసి రాష్ట్రానికి చంద్రబాబునాయుడు నాయకత్వం కావాలని కోరుతున్నారని ఆయన తెలిపారు.తన పర్యటనలో భాగంగా అన్ని నియోజక వర్గాల్లో మెజార్టీ స్థానాలు తెలుగుదేశం పార్టీ కూటమికే ప్రజలంతా మద్దతు తెలిపారని ప్రజలు తమకు తెలియ జేసారన్నారు.జూన్ 4వ తేదీన రాష్ట్ర ప్రజలు టిడిపి కూటమికి ఇచ్చిన మెజార్టీ ఫలితాలను చూడబోతు న్నామని మునిరెడ్డి ధీమా వ్యక్తం చేసారు.అలాగే పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకుని కూటమికి అత్యధిక స్థానాలు కేటాయించి చంద్రబాబునాయుడును రాష్ట్రముఖ్యమంత్రిగా చేసి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించాలని అమ్మవారిని పూ జించడం జరిగిందన్నారు. పాడేరు,అరకు అలాగే జిల్లాలో ఉన్న అన్ని స్థానాలను,కూటమి స్థానాలను కైవశం చేసుకోబోతు న్నామని పంచాయి తీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ విలేకరుల సమావే శంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగ రాజు,టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధా నకార్యదర్శి బొర్రా విజయరాణి, కడప జిల్లా సర్పంచ్ కొత్తపు లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పాడేరు అమ్మవారిని దర్శించు కోవడానికి వచ్చిన మునిరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **KELLA HARIKA** W/O VIJJI HEMANTH KUMAR R/O 22-56/B, KOTAANA VEEDHI, S. KOTA, VIZIANAGARAM, changing my name from KELLA HARIKA to VIJJI HARIKA W/O VIJJI HEMANTH KUMAR henceforth being called as **VIJJI HARIKA** for all purposes. (Ro.No.8270)

★ **I, BOYINA SUDARSANA RAO** S/O BOYINA BABU RAO R/O 28-22-6/2, BODDUNAIDU THOTA, PRAKASH RAOPETA, VIZAG, changing my name from BOYINA SUDARSANA RAO to BOYINA SUDHARASHANA RAO S/O BOYINA BABU RAO henceforth being called as **BOYINA SUDHARASHANA RAO** for all purposes. (Ro.No.8401)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, పెదగంట్యాడ, ఆనందపురం, ఎన్ఏడి, పెందుర్తి, అడవివరం, విశాఖపట్నం సిటీ

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 27-05-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ : 9848306312

## బయ్యవరంలో బడిబాట ర్యాలీ

యలమంచిలి, మే 25, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పేట బయ్యవరం గ్రామంలో శనివారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో నమోదు చేయవలసిందిగా తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగులు బూట్లు, సాక్సులు, ట్యాబులు అందజేయడం జరుగుతుందని నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారని ఆంగ్ల విద్యా బోధన గుణాత్మకమైన విద్యను అందించుట మంచి వాతా వరణంలో బోధనా తరగతులు మంచినీటి సదుపాయం ఉన్నాయని ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం చేశారు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం యు.వరలక్ష్మి బొడ్డేట సత్యనారాయణ వీరభద్రరావు ధనలక్ష్మి కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో భారీ వర్షం

డుంబ్రిగుడ రూరల్, మే 24, ప్రభాతవార్త



మండలంలోని రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తుంది. మధ్యాహ్నం 12గం.ల నుంచి సాయంత్రం 6గం.ల వరకు భారీ వర్షం కురవ డంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీలు, సిసి రోడ్లు జలమయమై ఇళ్లల్లోకి చొరబడింది డ్రైనేజీలు పూర్తిగా నిర్మించకపోవడంతో గ్రామంలో చేరి ఇంట్లో చేరబోతుంది. పంచాయితీ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. వర్షపు నీరు డ్రైనేజీల్లో మళ్ళించకపోవడం డ్రైనేజీల్లో కూరుకుపోయిన మట్టితో వీధుల్లో చొరబడుతున్న నీరుని కట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ ఇన్ మరమ్మతులు చేసి గ్రామంలో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చాపరాయిలో పర్యటకుల సందడి

డుంబ్రిగుడ రూరల్, మే 24, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక చాపరాయి జలపాతం వద్ద శనివారం దేశ విదేశాల నుంచి పర్యటకులు సందర్శింత ప్రాంతాలను తిలకించేందుకు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. దీంతో చాపరాయిలో సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా సందర్శించి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ పర్యటకులు ఉల్లాసంగా గడిపారు. దీంతో చాపరాయి జలపాతం కలకల్లాడింది. అక్కడ వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు ఆర్థిక లాభాలు వచ్చినట్లుగా అంటున్నారు. అక్కడ విక్రయిస్తున్న బ్యాంబు చికెన్ పర్యటకులకు ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## ప్రభుత్వ వెబ్‌సైటులో ఎస్టీ కొండ దొర తెగను పునరుద్ధరించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు డిమాండ్



పాడేరు, మే25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ సచివాలయంలోని వెబ్‌సైటులో ఎస్టీ కొండ దొర తెగను పునరుద్దరించాలని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, అరకు నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి పాంగి రాజారావు డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం వెబ్‌సైటులో గిరిజన తెగలు కనిపించకుండా పోవడం పరిపాటిగా మారిందన్నారు, ఆదివాసీ గిరిజన తెగలపై కక్ష పూరిత వైఖరితోనే వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ దుస్సాహసానికి ఒడిగట్టిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనాలో గిరిజన ప్రాంతం అభివృద్ధి చేయపోగా, ఉన్న గిరిజన తెగలను అంతం చెయ్యటానికి కంకణం కట్టుకుని కూర్చుందన్నారు, గతంలో ఇదేవిధంగా వాల్మీకి తెగను ప్రభుత్వ వెబ్‌సైటు నుంచి తొలగించగా, వాల్మీకి కుటుంబ సభ్యుల ఆందోళనతో మళ్ళీ వాల్మీకి తెగను పురుద్ధరణ చేసిన ఘటనను అయన గుర్తు చేశారు. కొండ దొర ప్రజలు వైసీపీ పార్టీకి ఏం అన్యాయం చేశారని, వారిని ఇంత చిన్న చూపు చూస్తున్నారని అధికార వైఎస్సార్సీపీ ఎంపీ, ఏంఎల్ఏ, జడ్పీచైర్పర్సన్, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను సూటిగా ప్రశ్నించారు, వెబ్‌సైటులో కొండ దొర తెగ లేక పోవటంతో ఉన్నత చదువుల కొరకు, కులధృవీకరణ పత్రాల గూర్చి వెళ్లే విద్యార్థులు, యువత, తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి ఎస్టీ కొండ దొర తెగను యధావిధిగా ప్రభుత్వ వెబ్‌సైటులో పొందు పరచాలని డిమాండ్ చేశారు. లేనిచో కొండ దొర ప్రజలందరితో కలిసి భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అరకులోయలో ఘనంగా అన్న సమారాధన

## శ్రీ వెంకన్న కళ్యాణ మహొత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాట్లు

అరకులోయ, మే 25, ప్రభాతవార్త



అరకులోయలోని శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం మధ్యాహ్నం ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం అప్పలరాం, ఆలయ కమిటీ చైర్మన్ సమర్ది రఘునాథ్ ఆధ్వర్యంలో అన్న సమారాధన (నారాయణ సేవ) ఘనంగా జరిగింది. అరకులోయలో ఇటీవల వైభవంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆలయ, ఉత్సవ కమిటీ భారీ ఎత్తులో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసింది. సుమారు 6000 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పలరాం, రఘునాథ్‌లు మాట్లాడుతూ స్వామి వారి భక్తులు, ప్రజలు సహాయ సహకారాలతో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను వైభవోపేతంగా జరుపుకున్నట్టు వారు తెలిపారు. అలాగే అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 6000 మంది భక్తులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. కాగా శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, భాను గణేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ సేవ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కాపుగంటి కృష్ణారావు, ఉత్సవ కమిటీ కార్యదర్శి అప్పు, కామేష్, ఉత్సవ కమిటీ నాయకులు కొర్రా రామారావు, అర్జున్, గెమ్మెలి బాబురావు, కాపుగంటి హరిబాబు, పైదిరాజు, నాని, రంగా, గ్రంధి సత్యనారాయణ, నాగ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల దృష్ట్యా పశువర్ధక శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలి

### యాదవ సంఘం నేత మోడెం నరేష్

వి.ఆర్.పురం,మే 25,ప్రభాతవార్త



రానున్న గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని, పశువర్ధక శాఖవారు గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు అన్ని రకాల పశువులకు అవసరమైన మందులను అందు బాటులో ఉంచుకోవాలని, యాదవ సంఘం నేత, రైతు మోడెం నరేష్ సంబంధిత శాఖ అధికారులను పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వరదలప్పుడు అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని కారణంగా సంభవించిన మూగ జీవుల మరణాలను ఆయన ప్రస్తావించి, ఆవేదన వ్యక్తం చేశారు. వి.ఆర్.పురం మండలంలో పశు సంపద ఎక్కువని, జిల్లా అధికారులు విషయాన్ని గ్రహించి, తక్షణ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన గుర్తు చేశారు. మండలంలో వరదలప్పుడు రహదారులు ఎక్కడికక్కడ నీట మునిగి, రాకపోకల సౌకర్యం ఉండదని ముందుగానే గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లోని మూగజీవుల కొరకు మందులు, వ్యాక్సిన్లను సచివాలయాలకు చేర్చాలన్నారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిబిరం

గొలుగొండ, మే 25, ప్రభాతవార్త



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుంది. గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో విద్యార్థులను క్రోడీకరించి గ్రంథాలయంలో చదవడం, విశ్లేషించడం నేర్పిస్తున్నారు. గ్రంథాలయాల ద్వారా పుస్తక అంశాలు తెలుసుకోవచ్చని అన్నారు. చరిత్రలో ఎన్నో దాగివున్న పురాణ పోరాట విషయాలు గ్రంథాలయాలలో పొందుపరిచారని అన్నారు. విద్యార్థులు అన్ని విషయాలు తెలుసుకుని చదువు పట్ల శ్రద్ధ పెంచుకొని ఉన్నతమైన అంశాలను తమ జీవితాలకు ఉపయోగపడేలా క్రోడీకరించుకోవాలని గ్రంథాలయ అధికారి అన్నారు. ఈ శిబిరంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్య ఆరోగ్యానికి యోగ ఒక్కటే సరైన మార్గం

### పట్టణ సంచార ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు దొరమ్మనాయుడు

అనకాపల్లి, మే 25, ప్రభాతవార్త



పట్నంలోని జార్జ్ క్లబ్ యోగ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా పట్నంలోని ప్రధాన ప్రాంతాల్లో యోగపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పతాంజలి యోగా సమితి భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి దొరమ్మనాయుడు ఆధ్వర్యంలో నిత్యం యోగా చేసే సభ్యులతో సుమారు 100 మంది పైగా పాల్గొని పలు ప్రాంతాల్లో మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించాలంటే యోగా ఒకటే సరైన మార్గం అని, శ్వాసపై ధ్యాస సంబంధిత ప్రాణయాలతో ఎన్నో రోగాలకు చెక్ చెప్పే మార్గం యోగతోనే సాధ్యమని అన్నారు. ఆదివారం సాయంత్రం జరుగు ద్వితీయ వార్షికోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామి రితిదేవ్ జి, రాష్ట్ర అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్ తదితర అతిధులు పాల్గొని మహిళ సాధకులు యోగ పిరమిడ్స్ లో నైపుణ్యత కలిగిన వారికి బహుమతి ప్రధానోత్సవం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బిఎస్ఎంకె జోగి నాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి.చంద్రశేఖర్, జి.మంగయ్య, కెవివి.సత్యనారాయణ, కాంద్రేగుల చిన్న, కోలాపర్తి కన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, ఆడారీ చిన వీరనాయుడు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి (మహిళా యోగా), అన్ని ప్రాంతాల యోగ సాధకులతో పాల్గొన్నారు.

## చర్చ లేకుండా ముగిసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..

నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ప్రారంభమై ఎటువంటి చర్చ లేకుండా ముగిసింది. శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ప్రతి మూడు నెలలకు సమావేశం జరగాల్సి ఉన్న విషయం తెలిసినదే..! ఆ మేరకు ఈ సమావేశం నిర్వహించారు. సభ్యులు సమావేశానికి హాజరై ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో కోడ్ ముగిసిన వెంటనే తరువాత జరిగే సమావేశంలో పలు విషయాలపై చర్చించడం జరుగుతుందని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం తెలిపారు. ఈ సమావేశంలో ఏవో దెందుకూరు సీతారామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావుతోపాటు మండల స్థాయి అధికారులు నరేష్, కృష్ణ, ఎస్సై గఫూర్, సర్పంచులు, ఎంపీటీసీలు కొంద్రకాసులు, లోడగల చంద్రరావు, వీసం దేవి, కుంచె మధు, సాదిరెడ్డి శ్రీను, ప్రగడ వీరబాబు, వెదుళ్ళ వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

## దేశెట్టి పుట్టినరోజు వేడుకలు..

నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త



నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకను ఆ పార్టీ నాయకులు శనివారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎంపీటీసీ సభ్యులు కొలనాటి బుజ్జి, ఉప సర్పంచ్ వీసం రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దా శ్రీనివాసరావు, టైలర్ బుజ్జి, గంగిశెట్టి లోవరాజు, దేశెట్టి శీను, పోలినాటి వీరబాబు, వార్డు సభ్యులు కోల్నాటి నానాజీ తదితరులు ఉన్నారు.

## సచివాలయ కార్యదర్సులు టీం లీడర్లుగా వ్యవహరించాలి

సబ్బవరం (అనకాపల్లి), మే 25, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ సంస్థల కార్యదర్శులు ఆయా పంచాయితీల్లో అన్ని శాఖల ఉద్యోగులపై పర్యవేక్షణ అధికారాలు కలిగి ఉండాలని సబ్బవరం ఈఓపిఆర్‌డి కే.మహేష్ అన్నారు. శనివారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సచివాలయ కార్యదర్శిలు, ఇతర ఉద్యోగుల సమావేశంలోపై విధంగా ఆదేశించారు. కార్యదర్శి అందరినీ ఉద్దేశించి ఆయా గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సరఫరా, అంటువ్యాధులకు సంబంధించిన టీకాలు, ఆరోగ్య సమస్యలపై చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్బవరం మేజర్ గ్రామ పంచాయితీలో మురుగునీటిపారుదల సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఆ సమస్యను అధిగమించేందుకు పంచాయతీ పాలక వర్గం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని కార్యదర్శి మూర్తి బాబుని ఆదేశించారు. గతంలో సబ్బవరం మండల కేంద్రంలో నిర్మించిన డ్రైనేజ్ నిర్మాణం అసంపూర్తిగా చేపట్టటం వల్ల మురుగు నీటిపారుదలకు అవుట్లెట్ లేక గృహాల్లో వాడిన నీరు రోడ్లమీద ప్రవహిస్తుందన్నారు. ఇకపై ఎలాంటి సమస్యలను అధిగమించే విధంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ సంఘం ఆర్థిక నిధులు, కేంద్ర ప్రభుత్వ వాటా కింద వస్తున్న నిధులన్నీ నేరుగా పంచాయతీలకే అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఇలాంటి సమస్యల నుండి గ్రామపంచా యతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వీలుందని మీడియా అడిగిన ప్రశ్నకు జవాబుగా మహేష్ తెలిపారు. గ్రామ సచివాలయ కార్యదర్శిలు మూర్తి బాబు, బ్రహ్మ, ప్రేమ్, మహాలక్ష్మి నాయుడులు పాల్గొన్నారు.

## సబ్బవరంలో అనకాపల్లి డిఇఓ వెంకటలక్ష్మి సుడిగాలి పర్యటన

సబ్బవరం, (అనకాపల్లి), మే 25, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ శనివారం సబ్బవరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మణరావు, బివి సూర్యనారాయణలతో కలిసి, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు విద్యా కానుకగా మంజూరు చేస్తున్న పుస్తకాలను పరిశీలించారు. కొన్ని పాఠశాలల్లో నాడు-నేడు పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాథమిక పాఠశాలను అనుకుని ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, శాఖ గ్రంథాలయాన్ని డిఇఓ వెంకట లక్ష్మమ్మ పరిశీలించారు. ఆమెతోపాటు మండల విద్యాశాఖ కార్యాలయం ఎమ్మార్సీలు ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలతో వ్యక్తిత్వ వికాసం

గాజువాక, మే 25, ప్రభాతవార్త




చిన్నారులకు గ్రంథాలయాలలో నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాల వల్ల నూతన విషయాలు తెలుస్తాయని, కొత్త ఆలోచనలు వెల్లివిరుస్తాయని ప్రముఖ రచయిత, జర్నలిస్టు కొడిగంటి నరసింహం అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించి, మాట్లాడుతూ చిన్నారులు గ్రంథాలయాల్లో నిర్వహించే విజ్ఞాన శిబిరాలకు రావడం వల్ల వారిలో పఠనాసక్తి పెరుగుతుందని, అనేక మంది నూతన వ్యక్తుల పరిచ యాల వల్ల ఆత్మీయ బంధాలు ఏర్పడ తాయని, భాషా పరిజ్ఞానం, ఉపన్యాస కళ అభివృద్ధి చెందడం వల్ల వారు నాయకులుగా తయారవుతారని, ఇక్కడ నిర్వహించే వివిధ పోటీలలో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని, ఇవన్నీ అంతిమంగా వ్యక్తిత్వ వికాసానికి దారి తీస్తాయని అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరానికి హాజరవుతున్న చిన్నారులను ఆయన అభినందించారు. సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ చిత్రకారులు, పాత్రికేయులు ఎస్.చలపతిరావు మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని, చైతన్యం వస్తుందని, ఆ చైతన్యం మార్పుకు, అభివృద్ధికి దోహద పడుతుందనీ అన్నారు. పుస్తకాలను క్రమం తప్పకుండా చదవడం వల్ల సాహిత్యం పట్ల, కళల పట్ల, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల పట్ల, పరిశోధనల పట్ల ఆసక్తి, అవగాహన పెరిగి వ్యక్తి మేధావి అవుతాడని అన్నారు. అనంతరం కుమారి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో యోగ, ఎక్సర్‌సైజ్‌లను అంతా సాధన చేశారు. ఈ సమావేశంలో గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, యూత్ లీడర్ జాన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అతిథులను సత్కరించారు. కార్యక్రమాలన్నింటినీ సమన్వయం చేశారు.

## రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలి : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, మే 25, ప్రభాతవార్త

జూన్ 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్, 4వ తేదీన 6 అసెంబ్లీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌లో ఓట్ల లెక్కింపు, ఫలితాలు విడుదల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కోరారు. అచ్యుతాపురం, డీ స్క్వేర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి యలమంచిలి నియోజకవర్గంలోని 4 మండలాలైన యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాలకు చెందిన వై.సి.పి., టి.డి.పి, జనసేన., బి.జె.పి, ఇతర పార్టీల ముఖ్య నాయకులతో "శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు"ను జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించినందుకు గాను అభినందించారు. అదే విధమైన సంయమనం, సహకారం ఎగ్జిట్ పోల్స్, ఎన్నికల ఫలితాల రోజులలో కూడా పాటించాలని కోరారు. కౌంటింగ్‌కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటు వంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, ఫైర్ క్రాకర్స్‌ను కాల్చకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, అచ్యుతాపురం ఇన్స్‌పెక్టర్ ఎం.బుచ్చిరాజు, యలమంచిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ షేక్ గఫూర్, సబ్బవరం ఇన్స్‌పెక్టర్ పి.వెంకటరమణ, రాంబిల్లి ఇన్స్‌పెక్టర్ ఎస్.లక్ష్మణరావు, పరవాడ ఇన్స్‌పెక్టర్ ఎస్.బాలసూర్యారావు, పరవాడ సబ్ డివిజన్ అధికారులు మరియు వివిధ మండలాల రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీపై విత్తనాల పంపిణీ

### పద్మనాభ మండల వ్యవసాయ అధికారి ఎంవీఎస్ చలం

పద్మనాభం, మే 25, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలోని వ్యవసాయ రైతులకు 2024 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన విత్తనాలు సరఫరా చేయుటకు జిల్లా కార్యాలయాలకు ఇండెంట్లు పెట్టడం జరిగిందని పద్మనాభం మండల ఏవో ఎంవీఎస్ చలం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా పచ్చి రొట్టి విత్తనములైన జనుము 32 క్వింటాలు, పిల్లి పెసర 6, క్వింటాలు జీలుగ 50, కింటాలు, వరి విత్తనాలు సోనామసూరి 447 క్వింటాలు, సాంబ మసూరి 130.18 ఎంటియు 1121, (శ్రీధృతి) 685 క్వింటాలు, వేరుశనగ 15.2 క్వింటాలు, ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు ముందుగా పచ్చి రొట్టె విత్తనాలు మండలంలో ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాలకు చేరుకోవడం జరిగిందని కావున రైతు సోదరులు వారి ఆధార్ కార్డును రైతు భరోసా కేంద్రానికి పట్టుకొని వెళ్లి తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామని జనము పూర్తి ఖరీదు 10 కేజీలు ప్యాకెట్ 880, రూపాయలు సబ్సిడీ 440, రైతు వాటా 440, అవుతుందని ఉల్లి పెసర ఎనిమిది కేజీల ప్యాకెట్ రూ.1072 సబ్సిడీ రూ.536 రైతు వాటా రూ.536 అని రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## తాగునీటి కోసం అవస్తలు

భీమునిపట్నం, మే 25, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం నేరెళ్లలస గ్రామపంచాయితీ కొయ్య వారి కల్లాలలో నివాసం ఉంటున్న పది ఇళ్లకు గత ఐదు సంవత్సరముల నుండి మంచినీరు లేక నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు మా 10 ఇల్లుకు త్రాగునీటి సౌకర్యం లేకపోవుటచే సుదూర ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామని, మా గ్రామ పంచాయతీ నుండి చిన్నాపురం గ్రామపంచాయితీకి వేసిన పైపులైను మా ఇళ్ల ముందు చెట్టు కిందకన్నం పడి ఉండుటచే దాని ద్వారా వచ్చే మురుగనీరినే డొక్కులతో పట్టుకొని తాగుతున్నామని, ఆ నీటి ద్వారా వ్యాధులు కూడా సంక్రమి స్తున్నాయని వాపోయారు. కావున దీనిపై మండల స్థాయి అధికారులు నాయకులు మా ఇళ్లకు మంచినీటి సదుపాయం కలిగేటట్లు చేసి మా ఇబ్బందులకు మార్గం చూపిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నది..

## కౌంటింగ్ అనంతరం విజయం ఎవరిని వరించినా కవ్వింపు చర్యలు వద్దు : రూరల్ సీఐ హరి

గొలుగొండ, మే 25, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల అనంతరం కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ప్రారంభమవుతుందని విజయం ఎవరిని వరించినా కవ్వింపు చర్యలకు ఇరు పార్టీలు పాల్పడవద్దని నర్సీపట్నం రూరల్ సీఐ హరి సూచించారు. గొలుగొండ పోలీస్ స్టేషన్లో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ పలు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు ప్రకారం చట్టపరమైన సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సిఐ అన్నారు. ఎన్నికలు ఏ విధంగా సజావుగా సాగాయో కౌంటింగ్ అనంతరం కూడా అదే సమన్వయంతో వ్యవహరించాలని అందుకే ఈ ముందస్తు సమావేశం ఏర్పాటు చేసామన్నారు. మండలంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని అన్నారు. ఇక కౌంటింగ్ మిగిలి ఉందని కౌంటింగ్ అనంతరం ఎటువంటి విజయోత్సవాలు గాని, ర్యాలీలు కానీ నిషేధం అన్నారు. విజయోత్సవం పేరుతో గెలిచిన పార్టీ నాయకులు ఓడిన పార్టీ నాయకులపై కవ్వింపుకు గాని వ్యక్తిగత దోషంలకు కానీ చేయకూడదన్నారు. కౌంటింగ్ దాటి ఆరో తారీకు వరకు ఈ నిబంధనలు కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉందని నలుగురు కలవడం గానీ, గుమ్మిగోడడం చేయకూడదని అలా చేసిన ఎడల ఎన్నికల నియమాలని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై బి.కృష్ణారావు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పంచాయతీలు వారిగా పాల్గొన్నారు.

## చాపురాయి జలవిహారి అమోఘం : మంత్రి జోగి రమేష్



డుంబ్రిగుడ, మే 24, ప్రభాతవార్త

చాపురాయి జలవిహారి అమోఘమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. మండలంలోని అంజోడ సిల్క్ ఫాం పీనరి, చాపరాయి జలవిహారి అందాలను కుటుంబ సమేతంగా మంత్రి జోగి రమేష్ అరకు అందాలను శనివారం తిలకించారు. చాపరాయి అందాలను తిలకించిన ఆయన విలేకరులతో మాట్లాడ్డారు. అరకు అందాలు దేశానికే మణిహా రంగా నిలుస్తున్నాయని చెప్పారు. చల్లని గాలుల మధ్య పచ్చని కొండలు, లోయలు, జలపాతాలు కనువిందు చేస్తున్నాయని అన్నారు. గతంలో చాపరాయిలో సందర్శించానని అప్పట్లో ఇంత అభివృద్ధి లేదన్నారు. ప్రస్తుతం చాపరాయి జలవిహారిలో పచ్చని గార్డెన్‌తోపాటు పర్యటకులు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. అంజోడ సిలా ఫాంలో పైనరి చెట్లు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. అరకు అందాలు మన్యానికే సొంతమని ఆయన కొనియాడారు.

## విశాఖ పశ్చిమ వైకాపా అసెంబ్లీ అభ్యర్థి ఆడారి గెలుపును ఆకాంక్షిస్తూ బర్మాలో ప్రత్యేక పూజలు



గాజువాక, మే 25,ప్రభాతవార్త

విశాఖ పట్నం వైఎస్సార్సీపి నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నీరావు వేసవి సెలవుల్లో భాగంగా బర్మా దేశాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా అక్కడ బుద్ధుని దేవాలయాన్ని సందర్శించి పూజిస్తూ ఆంధ్రప్రదేశ్లో మరల వైసిపి ప్రభంజనం సృష్టించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేయాలని అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆయన ప్రార్థించిన్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## త్వరితగతిన నాడు-నేడు పనులు పూర్తి చేయండి : డిఈఓ



వీరఘట్టం, మే 25, ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ ఆదేశించారు. శనివారం మండలంలోని కంబర వలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడు-నేడు పనులను ఆమె స్వయంగా పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. వీరఘట్టం మండలంలో అన్ని పాఠశాలల్లోనూ వేసవి సెలవులు ముగిసేసరికి పనులన్నీ పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఈ పనులలో ఎవరు అశ్రద్ధ వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అలాగే జగనన్న విద్యాకానుకకు సంబంధించిన స్టాక్ పాయింట్‌ను ఆమె పరిశీలించారు. ఇంత వరకు ఏ మేరకు స్టాకు వచ్చింది, ఏమేమి ఉన్నాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా వారికి అవసరమయ్యే నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌టిలు ఉన్నారు.

## గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు : తహశీల్దార్

ఆముదాలవలస, మే 25, ప్రభాతవార్త



గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ వేణుగోపాలరావు అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇరు వర్గాల మధ్య ఘర్షణలకు దారి తీశాయి. 20వ వార్డు కుద్దిరాంలో పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు. శనివారం కుద్దిరాం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కోపాలకు పోయి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని వివరించారు. గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎక్కువ మంది గుమిగూడి ఉండవద్దని ప్రజలకు వివరించారు. చదువుకున్నవారు గ్రామంలో ఉంటే తగదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని సంఘాలకు రికార్డుల నిర్వహణ తప్పనిసరి : ఏపీఎం

ఆముదాలవలస, మే 25, ప్రభాతవార్త



మహిళలు స్వయంశక్తితో నిర్వహిస్తున్న పొదుపు సంఘాలన్నింటికీ పంచ సూత్రాల్లో భాగంగా రికార్డుల నిర్వహణ అతి ముఖ్యమైనదని, వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తమ సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలో గల 30 గ్రామ సంఘాలు మరియు 1178 స్వయంశక్తి సంఘాలకు ప్రతి నెలా సమావేశ తీర్మానంతో పాటు పొదుపు అప్పులకు సంబంధించి అన్ని ఆర్థిక లావాదేవీలను పుస్తకాలలో నమోదు చేసుకుని సభ్యులందరికీ పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ప్రతి సంఘానికి నెలవారీ వచ్చిన వడ్డీలు మరియు ఇతర ఆదాయ, వ్యయాలను ఖచ్చితంగా పుస్తకాల్లో నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా, చేయూత, సున్నావడ్డీ నిధులు అన్నింటి పట్ల సభ్యులందరికీ అవగాహన ఉండాలని, రికార్డుల నిర్వహణ జవాబుదారీగా కీలకంగా ఉండేటట్లు గ్రామాల్లో అన్ని సంఘాలకు అవగాహన కల్పించాలని అన్ని సమావేశాల్లో పుస్తక నిర్వహణే ప్రధాన ఎజెండాగా మాట్లాడి ఆర్థిక లావదేవీలన్నింటి పట్ల సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది అయిన అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్‌తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, విఓఏలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజు వేడుకలపై ఆంక్షలు

ఇచ్ఛాపురం, మే 25, ప్రభాతవార్త



జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అదే రోజు వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరెడ్డి చెప్పారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు, జనరల్ ఏజెంట్లు, పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 4న ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. బాణాసంచా విక్రయంపై నిషేదం విధిస్తున్నట్లు చెప్పారు. టపాసులు విక్రయించినా, కాల్చినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం, సోంపేట సీఐలు ఇమ్మాన్యూయెల్ రాజు, మల్లేశ్వరరావు, ఇచ్ఛాపురం టౌన్, రూరల్ కవిటి ఎస్సైలు సత్యన్నారాయణ, లక్ష్మణ్, రాములు పాల్గొన్నారు.

## చిన్నలక్ష్మీపురంలో ఉపాధికూలి మృతి

ఇచ్ఛాపురం, మే 25, ప్రభాతవార్త



మండలం బూర్జపాడు పంచాయతీ చిన్నలక్ష్మీపురంలో దున్న దుర్యోధన అనే ఉపాధి కూలి మృతి చెందాడు. ఉపాధిహామీ పనులకు ఉదయం వెళ్లిన దుర్యోధన అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అనంతరం మృతి చెందారు. ఇతనికి భార్య దాలమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## ఆక్రమణలపై మున్సిపల్ అధికారుల కొరడా



ఇచ్ఛాపురం, మే 25, ప్రభాతవార్త

బస్టాండ్‌లో కాలువలపైన పలు మున్సిపల్ షాపుల వద్ద ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. బస్టాండ్ జంక్షన్‌లో కాలువ పక్కన పక్కా భవనం నిర్మిస్తుండడంతో కూల్చి వేశారు. అలాగే బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఓ దుఖాణదారుడు ముందుకొచ్చి టెంట్ వేసి ఆక్రమణలకు పాల్పడుతుండడంతో ఇదే అదనుగా చూసి మిగిలిన షాపులు కూడా ముందుకు రావడంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది వాటిని కూడా కూల్చివేశారు. గతంలో ఇదే షాపింగ్ కాంప్లెక్స్‌లో మొట్టమొదట ముందుకు వచ్చింది మొదట బోరు వేసింది ఈ షాపు నుంచే ప్రారంభం కావడం విశేషం. పోలీసులు హెచ్చరించినప్పటికి ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి వెనుక ఓ కౌన్సిలర్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.

## బాలల సంరక్షణలో తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత

కోటబొమ్మాళి, మే 25, ప్రభాతవార్త



బాలల సంరక్షణలో తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషిస్తారని వారికి చదువు అదే విధంగా మంచి సంస్కారం నేర్పడంతో పాటు వారి రక్షణ బాధ్యతను కూడా ముందుగా తల్లిదండ్రులు స్వీకరించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బి.ఎం.ఆర్.ప్రసన్నలత తెలిపారు. శనివారం అంతర్జాతీయ తప్పిపోయిన బాలల కొరకు ప్రత్యేక రోజుగా గమనించడం సందర్భంగా మండలం అక్కయ్యవలస గ్రామ చెరువు గట్టు వద్ద ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పనులకు లేదా ఉద్యోగాల నిమిత్తం తల్లిదండ్రులు ఇల్లు వదిలి బయటకు వచ్చినప్పుడు వారి పిల్లలను పూర్తి నమ్మకం ఉన్నవారి దగ్గర ఉంచడం, చదువులకు మాత్రమే వారు పరిమితమయ్యేలా వారికి చిన్నప్పటి నుంచి మంచి జీవన విధానాలను నేర్పడం చేయాలని, పిల్లలు ఎవరెవరితో సాంగత్యం కలిగి ఉన్నారు. వారి యొక్క స్నేహితులెవరు వారందరితో మాట్లాడడం పిల్లల పరివర్తన మార్పులను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనించాలని ఆమె సూచించారు. మొబైల్ ఫోన్‌లోనే ఉండకుండా వాళ్ల మొబైల్ ఫోన్‌లు చేసినప్పుడు వారు ఏమి చూస్తున్నారు అనే విషయాన్ని ఏమి నేర్చుకుంటున్నారు అనే విషయాన్ని పూర్తిగా గమనించి వారిరి సక్రమమైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులు అదే విధంగా ఉపాధ్యాయులు కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఏపీఓ జి.హరిప్రసాద్, కొత్తపేట గ్రామ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలి



కోటబొమ్మాళి, మే 25, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష రాష్ట్ర సంచాలకుల ఆదేశాను సారం దివ్యాంగులైన విద్యార్థులను సర్వే ద్వారా గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పల రాజు, ఎల్.వి.ప్రతాప్‌లు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మండలంలో జరుగుతున్న సర్వేలో ఇప్పటి వరకు 19 మంది దివ్యాంగులను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించడమైనది. భవిత కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఇందులో భాగంగా కురుడు గ్రామంలో మెండ షర్మిలను గుర్తించి 6వ తరగతిలో చేర్పించడమైనది. సహిత ఉపాధ్యాయినిలు ఆరంగి దేవమణి, కొప్పల శంకర్, చంద్రికలు పాల్గొన్నారు.

## ఆగిన నిఘానేత్రం పట్టించుకోని అధికార్లు

### లక్షలు ఖర్చు లక్ష్యం శూన్యం - ఇది బొబ్బిలి సీసీ కెమేరాల దుస్థితి

బొబ్బిలి, మే 25, ప్రభాతవార్త



ప్రస్తుత తరుణంలో నేరగాళ్ళను పట్టించే నిఘానేంత్రంతో విస్తృత ప్రయోజనాలు ఉన్నావాటిని వినియోగించడంలో అధికార్లు అనాశక్తి చూపుతున్నారన్న సందేహం వస్తుంది. పోలీసు విభాగంకు అత్యంత క్లిష్ట సంధర్భాలలో అవలీలగా నేరస్తులను పట్టుకోవడంలో ఈ సిసి కెమోరాలు ఉపయోగపడుచున్నాయి. బొబ్బిలిలో రా ష్ట్రంలో మొట్ట మొదటిసారి అప్పటి సిఐ ప్రత్యేక చొరవతో ప్రస్తుత ఎమ్మెల్యే శంబంగి చినఅప్పలనాయుడు, ఎంపి బెల్లాన చంద్రశేఖరురావు శ్రద్ధతో ఎంపి ల్యాండు నిధులు 18లక్షలు సమకూర్చి బొబ్బిలి పట్టణ పలువీధులు కూడలిలో25 చోట్ల సిసికెమోరులు అమర్చారు. పోలీస్ స్టేషిన్‌లో పెద్దపెద్ద స్క్రీన్‌లు అమర్చారు.కంప్యూటర్లుకూడా అమర్చారు. అవి కొంత కాలం పనిచేసి నిద్రావస్థ లోకి చేరుకొన్నాయి. అయిన అలా నెట్టుకువస్తున్నారుతప్ప వాటిపై శ్రద్ధ చూపించకపోవడం లేదని పలు ఈరోపనులు వస్తున్నాయి. వీటితో పోలీస్‌శాఖకు నేరస్తుడు, సమాచారం తెలుసుకొనడంలో వీటి పాత్ర కీలకమైనా సంబందిత అధికార్లుకు పట్టనట్లు వ్యవహిరిస్తున్నారు. దేశంలో కీలక కేసులను చేధించడంలో సిసి కెమోరాలు పాత్ర ఎనలేనిదని చెప్పవచ్చు. ఎన్నికలో జరిగిన కీలక పరినామాలు సిసి కెమోరాలుదే ప్రధాన పాత్ర అందుచే కోర్టులు కూడా ప్రతీ పోలీస్ స్టేషన్లులో సిసికెమోరులు తప్పని సరిగా పెట్టాలని అంటున్నారు.ఇక్కడ ఉన్నవాటినే వినిమోగించ లేదు. ఇక్కడ పనిచేస్తున్నవి ప్రభుత్వం అమర్చిన కొన్ని సిసి కెమోరులు పని చేస్తున్నాయి. వీటితో జిల్లాకేంద్రానికి, అమరావతి రాజదాని కేంద్రానికి అనుసందానం ఉంది.వీటికి ఈ25తోడైతే బొబ్బిలి పట్టణంలోని అన్ని కేసును క్షేదించేయందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంపై ప్రస్తుత సిఐ మలిరెడ్డి నాగేశ్వరరావుతో ప్రస్థావించగా ప్రభుత్వం అమర్చినవి పని చేస్తున్నాయి. ఎంపి ల్యాండు నిధులతో పెట్టినవి పనిచేయలేదని అన్నారు. వాటి వైయిర్లు తెగిపడి ఉన్నాయని అన్నారు.

## వైసిపి వస్తే అధోగతే



చీపురుపల్లి, మే 25 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారులకు వస్తే రాష్ట్ర ప్రజలకు అధోగతి తప్పదని మాజీ ప్రభుత్వ విప్ గద్దె బాబురావు అన్నారు శనివారం స్థాని క నటరాజ్ రెసిడెన్సీలో ఆయన విలే కరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు విసిగిత్తి ఓటు హక్కును వినియోగిం చుకోవడం వలనే ఎక్కువ శాతం పోలింగ్ జరిగిందన్నారు ఉద్యోగస్తులు కూడా ఎన్నడూ లేని విధంగా ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఈసారి ఫలితాల్లో నాలుగవసారి కూడా ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నారా లోకేష్ ను ప్రకటించడం రాష్ట్ర భవిష్యత్తుకు మంచిదని, ఇది తన వ్యక్తిగత నిర్ణయమని గద్దె బాబురావు అన్నారు.టిడిపి నాయకులు దన్నాన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో చిత్రమైన రాజకీయాలు

### బెట్టింగ్ దారుల మధ్య అంతు చిక్కని పోటీలు

చీపురుపల్లి, మే 17, ప్రభాతవార్త

విజయనగరం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిలిచిన చీపురుపల్లి నియోజకవర్గం రాజకీయ సమీకరణలు రోజుకు చిత్రంగా మారుతున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ వైసిపి, కూటమి అభ్యర్థుల మధ్య నెలకొన్న పోటీ రాజకీయ పరిశీలకులు కూడా అంతుచిక్కకపోవడం విశేషం. లక్షలాది రూపాయలు పైన జరుగుతున్న బెట్టింగులలో చీపురుపల్లి నియోజకవర్గం నుండి అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బొత్స సత్యనారాయణ మాజీ మంత్రి పైన ఆ పార్టీ వర్గాలు ఎంతటికైనా బెట్టింగ్లకు సిద్ధమంటున్నప్పటికీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పైన అదే పార్టీలో గల నాయకులు బెట్టింగ్లకు వెనుకడుతున్నట్లు ఆ పార్టీ వర్గాల చర్చించుకోవడం విశేషం. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా కళా వెంకట్రావు ఎన్నికల బరి లోనిలిచినప్పటికీ అదే పార్టీలో పార్లమెంట్ అభ్యర్థి కలిసేట్టు అప్పలనాయుడు పైన బెట్టింగులకు మక్కువ చూపుతున్న తెలుగుదేశం నాయకులు కళా వెంకట్రావు గెలుపు పైన ధీమా వ్యక్తం చేయలేక బెట్టింగులకు వెనుకడుతున్నట్టు స్థానికంగా చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఇరు ప్రధాన పార్టీలు ఎన్నికలకు ముందు సీట్ల సర్దుబాట్లు చేసిన తప్పిదాలే రాజకీయాలను చిత్ర విచిత్రంగా మారుస్తున్నట్లు పలురారోపిస్తున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నుండి మంత్రి బొత్స సత్యనారాయణ తర్వాత తన మేనల్లుడు చిన్న శ్రీను ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ గా పార్టీ ప్రతిష్టను బుధస్కాంతాలపై వేసుకొని పార్టీ అభివృద్ధి కోసం అహన్ నిశలు కృషి చేసినప్పటికీ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎక్కడ ఆయనకు సముచిత స్థానం కల్పించకపోవడం తమ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ కార్యకర్తలతో పాటు చిన్న శ్రీను అభిమానులు కూడా బహిరంగని ఆరోపిస్తున్నారు.

దీని కారణంగానే గడిచిన ఎన్నికలలో చీపురుపల్లి నియోజకవర్గంలో మెరకముడిగా మండలం నుండి వైసిపి నాయకులు కుటుంబాలతో తెలుగుదేశం పార్టీకి వలసలు కొనసాగినప్పటికీ ఏ ఒక్కరు అడ్డుకోలేక పోయారన్నది బహిరంగ ఆరోపణ. ఇదే మరకముడుదాం మండలం నుంచి గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ పార్టీ నుండి ఎన్నికల బడిలో నిలిచిన చిన్న శ్రీను ఆ మండలం నుండి పోటీ లేకుండా ఏకగ్రీవంగా జడ్పిటిసి తోపాటు మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలను కూడా ఆయన రాజకీయ చాతుర్యంతో దక్కించుకున్నారన్నది బహిరంగ రహస్యం. వైసీపీకి కంచుకోటగా మారిన మెరక ముడదాం మండలం నుండి ఎంతోమంది వైసీపీ కుటుంబాలు తెలుగు దేశం పార్టీకి వలసలు పోయినప్పటికీ చిన్న శ్రీను వాటిపై దృష్టి సారించలేదన్నది రాజకీయ విశ్లేషకుల భావన. అదేవిధంగాతెలుగుదేశం పార్టీ నుండి కూడా చీపురుపల్లి నియోజకవర్గంలో ఆ పార్టీ కుదేవులవు తున్న సమయంలో మాజీ మంత్రి కిమిడి మృణాలని తనయుడు కిమిడి నాగార్జున ఆ పార్టీ బాధ్యతలను బుధస్కందాలపై వేసుకొని సీనియర్ నాయకులను కలుపుకుంటూ నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలను కలియ కలుపుకొని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నదిబహిరంగ రహస్యమే. అయినప్పటికీ తాజాగా జరిగిన ఎన్నికల్లో కిమిడి నాగార్జునకు సముచిత స్థానం కల్పించకపోవడం పట్ల ఆ పార్టీ వర్గాలు కూడా తెలుగుదేశం పార్టీ అధిష్టానం తప్పిదాలను ఎండ కొడుతున్నారు.

దీని కారణం గానే నియోజకవర్గంలో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉన్నట్లు దేశం పార్టీ వర్గాలే చర్చించుకోవడం విశేషం. దీని కారణంగానే చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి నీకు చిత్రమైన బెట్టింగ్ జరుగు తున్నట్లు ఇరు పార్టీవర్గాలే చర్చించుకుంటున్నారు వైసిపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్య నారాయణ పైన బెట్టింగులు కాయడానికి సిద్ధపడుతున్న ఆ పార్టీ వర్గాలు ఎంపీ అభ్యర్థి బెల్లాన్ని చంద్ర శేఖర్ పైన బెట్టింగులు కాయడానికి వెనుకడుతున్నట్లుఆ పార్టీ వర్గాలే ఊహాగానాలు వినిపిస్తున్నారు. అదేవిధంగా తెలుగుదేశం నుండి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు పైన బెట్టింగులు కాయడానికి సిద్ధపడుతున్న తెలుగుదేశం వర్గాలు ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు పైన బెట్టింగులకు వెనుకడుతున్నట్లు అదే పార్టీలో చర్చ జరుగుతుంది.

2004 2009 2019 సంవత్సరాలలో వరుసగా మూడుసార్లు మంత్రి బొత్స సత్యనారాయణ విజయం సాధించారు. ఈసారి కూడా చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతంపై ఎన్నికల బరిలో దిగిన మంత్రి బొత్స సత్యనారాయణ గెలుపు దేమాతో ఉన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కిమిడి కళా వెంకట్రావు కూడా సూపర్ సిక్స్ పథకాలతో పాటు నియోజకవర్గంలో తమ పార్టీలోకిపెరిగిన వలసల కారణంగా విజయంసాధించగల మన ధీమాతో ఆ పార్టీ వర్గాలు ఫలితాలు కోసం వేచి చూస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో 20,54,85 మొత్తం ఓటర్లు ఉండగా వీరిలో 17153 మంది ఓటర్లు ఈసారి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గడిచిన ఎన్నికల కంటే భారీగా 83.48 మంది శాతం ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఇరు ప్రధాని పార్టీలు విజయాల పట్ల అంచనాలు వేసుకుంటున్నారు.

అధిక శాతం యువత ఉద్యోగ ఉపాధ్యాయులు. వలస కూలీలు మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వినియోగించు కోవడంతో ఇరు పార్టీలు గెలుపు దేమాలో ఉన్నారు. ఏ పార్టీ విజయం సాధించిన స్వల్ప మెజార్టీతోనే చీపురుపల్లి నియోజకవర్గంలో విజయం సాధిస్తారంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆవు పేడతో ఘనజీవామృతం తయారీపై శిక్షణ



గరివిడి మే,25 ప్రభాతవార్త

గరివిడి పశు వైద్య కళాశాలలో దేశీ ఆవుపేడతో ఘన, ద్రవ జీవామృతంపై పశు వైద్య విద్యార్థులకు శనివారం కళాశాలలో యాజమాన్య ప్రతినిది బృందం శిక్షణ అందించి పలు మెళకు వలు తెలిపింది. దేశి ఆవు పేడ, మూత్రముతో 100 కేజీల ఘనజీవా మృతం తయారు చేసేందుకు శిక్షణ అందించారు. ఆలాగే ఘనజీవామృతం తయారీకి 100 కేజీల దేశీ ఆవు పేడ, 2 కేజీల ద్విదల పప్పుల పిండి, రెండు కేజీల నల్లబెల్లము, గుప్పెడు పుట్ట మట్టి, వీటన్నిటిని కలపడానికి సరిపడే దేశీ గోమూత్రంతో ఘనజీవామృతము తయారు చేయు విధానమును తెలిపారు. 200 లీటర్ల సామర్థ్యం కలిగిన డ్రమ్ములో ద్రవ జీవామృతం తయారు చేసేందుకు 10 కేజీల దేశి గోవు పేడ, 10 లీటర్లు దేశీ గోమూత్రము, 2 కేజీల నల్ల బెల్లం, 2 కేజీల ద్విదల పప్పుల పిండి, గుప్పెడు పుట్ట మట్టిని డ్రమ్ములో వేసి అన్నిటిని సవ్య దిశలో ఉదయం సాయంత్రము కనీసం నాలుగు రోజులు తిప్పి, అనంతరం అన్ని రకాల పంటల్లో 1:10 నిష్పత్తిలో పిచికారి చేయాలని సూచించారు. ఈ విదం గా చేయడం వలన అన్ని రకాల పంటలు బాగా ఎదిగి మంచి ఉత్పత్తులను అందించేందుకు దోహ దకారిగా నిలుస్తుందని మెరకముడిదాం మండల ఎపిసీఎన్ ఎఫ్.గరుగుబిల్లి యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు శిక్షణలో విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శిరీష, డాక్టర్ కె.జగదాంబ, డాక్టర్ షేక్ మస్తాన్ భీ, గెడ్డపువలస యూనిట్ ఇన్‌చార్జ్ జి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఘన, ద్రవ జీవా మృతంపై అవగాహన కల్పించాలని అసోసియేట్ డీన్ శ్రీను విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

## రాజన్న దొర అనే నేను" ప్రమాణ స్వీకారం పక్కా : రాపాక

సాలూరు, మే 25, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికలలో విజయఢంకా మోగించినట్లు మరల ఇప్పుడు 2024లో కూడా చారిత్రాత్మక విజయం సాధించి వచ్చేనెల 8వ తారీఖున వైజాగ్‌లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డి అలాగే అందరివాడు మా రాజన్న "పీడిక రాజన్నదొర అనే నేను" అని ప్రమాణ స్వీకారం చేయడం పక్కా అని వైసీపీ సీనియర్ లీడర్ రాపాక. మాధవరావు సవాల్ విసిరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు రాజన్నదొర ఎప్పుడు పదవుల కోసం అర్రులు చాచి ఆశించలేదని ఆయన కోసం ఎమ్మెల్యే పదవి పుట్టిందా లేక ఎమ్మెల్యే పదవి కోసం ఆయన జన్మించారా అన్నట్టుగా గత నాలుగు సార్లు ఎమ్మెల్యే పదవిని అలంకరించడం అలాగే గిరిజన సంక్షేమ శాఖమంత్రి, డిప్యూటీ సీఎం పదవులు ఆయన్ని వెతుక్కుంటూ వచ్చినవే అని చెప్పడం అతిశయోక్తి లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం జగన్ రాష్ట్రంలో చేసిన అభి వృద్ధి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అలాగే రాజన్నదొర నియోజకవర్గంలో చేసిన అభివృద్ధే వారిని గెలిపించి తీరుతుందని జోష్యం చెప్పారు. అంతేకా కుండా ఈ మాయా కూటములు ఎన్ని వచ్చినా వైసిపి ప్రభుత్వ కోటను బద్దలు కొట్టలేవని అలాగే విజయానికి మారుపేరుగా ఉన్న రాజన్నదొర అయిదో సారి విక్టరీ ఎవరూ ఆపలేరని, ఏదైనా జనాల మావైపు ఉన్నారని వచ్చే నెల నాలుగో తేదీ ప్రజా తీర్పులో తేలిపోతుందన్నారు. జెండాలు జతకట్టడమే మీ ఎజెండా పాటలోని పరమార్థం సింహం ఎప్పుడు సింగిల్‌గా వస్తుందన్న డైలాగ్ అప్పుడు అందరికీ అర్థమవుతుందననారు.



## షిరిడిలో శ్రేయ నృత్య ప్రదర్శన

పాతపట్నం, మే 25, ప్రభాతవార్త

పాతపట్నం హౌసింగ్ బోర్డ్ నివాసి శ్రేయ మిశ్రా షిరిడిలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. షిరిడి ఆలయ దేవాదాయ శాఖ ఆహ్వానం మేరకు ఆలయ కళా ప్రాంగణంలో శ్రేయ నృత్య ప్రదర్శన గురువారం రాత్రి జరిగింది. నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. షిరిడి ఆలయ నిర్వాహకులు సునీల్, విశాల్‌లు పాల్గొన్నారు. ఆమె నృత్యాన్ని అభినందిస్తూ కొని ఆడారు. నృత్య ప్రదర్శనను వేలాది మంది భక్తులు ఆద్యంతం తిలకించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ బీమా రూ.3,99,000 అందజేత



శ్రీకాకుళం, మే 25, ప్రభాతవార్త

మన్యం పార్వతీపురం జిల్లా సాలూరు పట్టణానికి చెందిన ఎం.అప్పలనాయుడు 21వేల రూపాయలతో శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీలో పాలసీ తీసుకున్నారు. పాలసీ కట్టిన 40ర ఓజుల తర్వాత అనారోగ్యంతో చనిపోవడంతో అందుకు గాను బీమా మొత్తం నామిని అయిన ఆయన భార్య దేవీ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. పేద కుటుంబాలకు శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ ఎంతో అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీలు చేయించి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని బీమా చెక్ అందజేత కార్యక్రమంలో ఎజిఎం డి.రామకృష్ణ తెలిపారు. ప్రతి మనిషికి బీమా పాలసీ తప్పనిసరిగా ఉండాలి. పిల్లల చదువుకు లేదా పెళ్లిళ్లకు మరియు వృద్ధాప్య సమయంలో ఎంతగానో దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అక్యాన ఈశ్వరమ్మ, అల్లం శ్యామల విజయనగరం జిల్లా శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ ఆర్.రాంబాబునాయుడు, యూనిట్ మేనేజర్ బెవర నాగార్జున, ఎస్.ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, గ్రామపెద్దలు, శ్రీరామ్ లైఫ్ ఏజెంట్ మిత్రులు,పాల్గొన్నారు.

## బాలుడుని అప్పగించిన గరివిడి పోలీసులు

గరివిడి, మే 25, ప్రభాతవార్త



మండలంలోని వెదుళ్ల వలస గ్రామానికి చెందిన నెమ్మాదిసురేష్ అనే బాలుడుని కుటుంబీకులకు శనివారం గరివిడి పోలీసులు అప్పగించారు. సురేష్ అనే(13) ఏళ్ల బాలుడు శుక్రవారం పరారయ్యాడు. ఆచూకీ కోసం పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. శనివారం విశాఖపట్నంలో బాలుడుని పట్టుకుని బాలుడు తండ్రి రామారావుకి అప్పగించినట్లు గరివిడి ఎస్. ఐ.దామోదర్ రావు తెలిపారు.

# నేడే ఫైనల్ సమరం



## ఐపిఎల్ విజేత ఎవరు?

## కోల్‌కతాతో హైదరాబాద్ ఢీ

### బలాబలాల్లో రెండు జట్లూ సమ ఉజ్జీలే

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 నేటి ఫైనల్ మ్యాచ్‌తో ముగియబోతోంది. చెన్నైలోని చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు మధ్య ఆదివారం కీలక తుది పోరు జరనుంది. రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో ఐపీఎల్-2024 విజేత ఎవరనేది తేలిపోనుంది. ఈ టోర్నీని దక్కించుకునేందుకు కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ రెండు జట్లూ పట్టుదలతో ఫైనల్ సమరంలో ఎదుర్కొనబోతున్నాయి. ఆల్ రౌండ్ ప్రదర్శనతో క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రయల్స్‌ను మట్టికరిపించిన సన్ రైజర్స్ ఫైనల్‌లోకి దూసుకొచ్చింది. తుది పోరులో కూడా అదే జోరు కొనసాగించి 8 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలనే కృతనిశ్చయంతో సిద్ధమవుతోంది. ఇక బలాబలాల పరంగా కోల్‌కతా, హైదరాబాద్ రెండు జట్లూ దాదాపు సమ ఉజ్జీలుగా ఉన్నాయి. దీంతో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగనుంది. ఈ నేపథ్యంలో టోర్నీ సాధించేందుకు తుది జట్టులో కీలక మార్పు చేసే దిశగా సన్ రైజర్స్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ సీజనులో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోతున్న క్వాలిఫయర్-2లో ఒకే పరుగుతో ఔట్ అయి దారుణంగా విఫమైన ఎయిడెన్ మార్‌క్రమ్‌పై వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సీజనులో 10 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో కేవలం 200 పరుగులు మాత్రమే అంటే సగటున 10 పరుగులు చేశాడు. సహచర బ్యాటర్లు పరుగులతో వరద పారిస్తున్నా మార్‌క్రమ్ మాత్రం ఫామ్ లేక తంటాలు పడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో అతడి స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్, పవర్ హిట్టర్ గ్లెన్ ఫిలిప్స్‌ను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలవోకగా సిక్సర్లు బాదే నైపుణ్యం ఉన్న ఫిలిప్స్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. దీంతో చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అతడి సేవలను ఉపయోగించుకోవాలని చూస్తోంది. ఈ సీజనులో అతడికి ఒక్క మ్యాచ్‌లో కూడా అవకాశం రాలేదు. ఈ మార్పుతో ఐపీఎల్ కప్‌ను దక్కించుకోవాలనే ప్లాన్‌తో సన్ రైజర్స్ ఉంది. మరోపక్క క్వాలిఫయర్-2 ఆడి విజయం సాధించిన వేదిక చెన్నైలో ఫైనల్ జరగడం సన్ రైజర్స్‌కు కలిసొచ్చే అంశమే అయినా ఇక్కడొక సెంటిమెంట్ బలంగా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరును ఇక్కడ టోర్నీ నుండి బయటకు పంపిన జట్టు ఇప్పటి వరకూ ట్రోఫీని ముద్దాడ లేదు. 2010 ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించి బెంగుళూను ఇంటికి పంపింది. కానీ ఫైనల్‌లో ముంబయి ఓడిపోయింది. 2015లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు అదే పరిస్థితి ఎదురైంది. 2020లో బెంగుళూరును రిటర్న్ పంపిన హైదరాబాద్ క్వాలిఫైయిర్-2లోనే పరాజయం అందుకుంది. ఇంకా 2021, 2022 సీజన్లలోనూ బెంగుళూరును ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ఫైనల్‌లో ఓడి కప్‌ను చేజార్చుకున్నాయి. అందుకే ఇప్పుడు ఈ సెంటిమెంట్‌పై ఇప్పుడు అందరి దృష్టి పడింది. అయితే దీన్ని అధిగ మించేందుకు హైదరాబాద్ ఇప్పుడు పట్టుదలతో వ్యూహాత్మకంగా ఆడాలని గట్టి నిర్ణయంతో ఉంది.



## పాక్ టీమ్ కెప్టెన్‌గా బాబర్

### వరల్డ్ కప్‌కు జట్టు ప్రకటించిన పిసిబి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీకి పాక్ తన జట్టును ప్రకటించింది. ఈ మెగా టోర్నీ కోసం కెప్టెన్‌గా బాబర్ ఆజం నేతృత్వంలో 15 మందితో కూడిన బలమైన టీమ్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఎంపిక చేసింది. రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న సీనియర్లు మహ్మద్ అమీర్, ఇమాద్ వసీంలు ఈ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపికైన 18 మంది సభ్యులలో హసన్ అలీ, సల్మాన్ అఘా, మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్‌లను తప్పించింది. మిగిలిన వారిని యదాతథంగా కొనసాగించింది. న్యూజిలాండ్‌తో టీ 20 సిరీస్‌కు దూరమైన హారీస్ రవూఫ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు పేర్కొంది. అతను ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌లకు ఎంపికైనప్పటికీ బరిలోకి దిగ లేదు. అబ్దుల్ రజాక్, అసద్ షఫీక్, బాబర్ అజం, బిలాల్ అఫ్జల్, గ్యారీ కిర్‌స్టన్, మహ్మద్ యూసుఫ్, వాహబ్ రియాజ్ తో కూడిన సెలక్షన్ ప్యానెల్ చర్చించి ఈ జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టులో బాబర్ ఆజం (కెప్టెన్), సయీద్ అయూబ్, మహమ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్, ఇఫ్తీకర్ అహమ్మద్, ఆజాం ఖాన్, షాదబ్ ఖాన్, ఇమాద్ వసీం, అబ్రార్ అహ్మద్, హారీస్ రవూఫ్, మహమ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ అమీర్, నసీమ్ షా, షాహీన్ అఫ్రిది ఉన్నారు. ఐసిసి టీ 20 వరల్డ్ కప్ కోసం పోటీ పడుతున్న 20 జట్లలో ఇప్పటికే 19 దేశాలు తమ తమ టీమ్‌లను ప్రకటించగా, చివరి దేశం పాకిస్థాన్ టోర్నీ మరో వారం రోజుల్లో ప్రారంభం అవుతుందనగా ఇప్పుడు ప్రకటించింది. జూన్ 2 నుండి వెస్టిండీస్, అమెరికా వేదికలుగా ప్రారంభం కానున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఈ జట్టు పాల్గోనుంది. జూన్ 9న న్యూయార్క్‌లోని నాసాపు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్‌తో పాక్ తలపడనుంది.



## ప్రీతి స్మిత ప్రపంచ రికార్డు

### మూడు పసిడి పతకాలు సాధించిన 15 యేళ్ల అమ్మాయి

**న్యూఢిల్లీ:** ప్రపంచ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి ప్రీతి స్మిత భోయ్ మూడు స్వర్ణ పతకాలు సాధించింది. ఈ క్రమంలో క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. పెరూలోని లిమాలో జరిగిన మహిళల 40 కేజీల విభాగంలో బరిలోకి దిగిన ఒడిశాకు చెందిన 15 ఏళ్ల ప్రీతి స్మిత మొత్తం 133 కేజీలు (క్లీన్ అండ్ జెర్క్‌లో 76 కేజీలు, స్నాచ్‌లో 57 కేజీలు) బరువు ఎత్తి విజేతగా నిలిచింది. మూడు విభాగాల్లో క్లీన్ అండ్ జెర్క్, స్నాచ్, టోటల్‌లో వేర్వేరుగా పతకాలు అందించగా, ఈ మూడింటిలోనూ ప్రీతి స్మిత అగ్రస్థానంలో నిలిచి మూడు పసిడి పతకాలను సొంతం చేసుకుంది. ఇక 40 కేజీల విభాగంలోనే పోటీ పడ్డ భారత్ లిఫ్టర్ జోష్నా సబర్ రెండు రజతాలు, ఒక కాంస్యం సాధించింది. 45 కేజీల విభాగంలో పాయల్ ఒక రజతం, రెండు కాంస్యాలు గెలిచింది. అలాగే పురుషుల 49 కేజీల విభాగంలో బబూలాల్ రెండు కాంస్య పతకాలు దక్కించుకున్నాడు.

## వరల్డ్ కప్ ఆర్చరీలో భారత్‌కు మరో పతకం ఖాయం



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్-2లో భారత్‌కు మన ఆర్చర్లు మరో పతకాన్ని ఖాయం చేశారు. దక్షిణ కొరియాలోని యోచియోన్‌లో జరిగిన కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ, ప్రియాన్ష ఫైనల్‌కు దూసుకెళ్లడంతో భారత్ ఖాతాలో మరో పతకం చేరినట్లయింది. సెమీస్‌లో భారత్ జోడీ 158-157తో కొరియాకు చెందిన హాన్ సుయింజియోన్, యంగ్ జేవోన్‌ను ఓడించిన జ్యోతి, ప్రియాన్ష ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ఇక యూఎస్ఏ ఆర్చర్లు ఒలివియా డీన్-సవ్యైర్‌ను ఢీకొట్టనున్నారు. ఈ టోర్నీలో భారత మహిళల కాంపౌండ్ జట్టు ఇది వరకే ఫైనల్ చేరారు. సీనియర్ ఆర్చర్ దీపికా కుమారి, ప్రథమేశ్ సైతం సెమీస్ చేరుకున్న నేపథ్యంలో వీరిపైనా భారీ ఆశలు ఉన్నాయి.

# వాణిజ్యం

## టొరెంట్ ఫార్మా రూ.5వేల కోట్ల నిధుల సమీకరణ

**ముంబయి, మే 25:** ఔషధరంగంలోని దిగ్గజ తయారీ సంస్థ టొరెంట్ ఫార్మా ఈక్విటీషేర్ల జారీ ద్వారా ఐదు వేల కోట్ల నిధుల సమీకరణకు ఉపక్రమిస్తోంది. ఈక్విటీ షేర్లు, కన్వర్టిబుల్ బాండ్ల ద్వారా అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్ల ద్వారా ఈ నిధుల సమీకరణ చేపట్టింది. క్యూఐపి కోసం త్వరలోనే జరిగే బోర్డు సభ్యుల సమావేశంలో ఆమోదం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నాలుగో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 56.4శాతం పెరిగి 449 కోట్లకు చేరాయి. రాబడులు కూడా 10.2 శాతం పెరిగి 2745 కోట్లకు చేరాయి. కంపెనీ తుదివిడత డివిడెండ్ ఒక్కో షేరుకు ఆరు రూపాయలు ప్రకటించింది. అంతకు ముందే కంపెనీ తాత్కాలిక డివిడెండ్ 22 రూపాయలు ప్రకటించింది. మొత్తంగా ఈ ఏడాది ప్రకటించినకంపెనీ డివిడెండ్ 28 రూపాయలుగా ఉంది. త్రైమాసిక ఫలితాల పరంగా చూస్తే కంపెనీ రాబడులు గత ఏడాది ఇదే కాలంలో 2491 కోట్లుగా ఉన్నాయి. అదే ఈ ఏడాది 10.2శాతంపెరిగి 2745 కోట్లకు చేరింది. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాలు 21.5శాతం పెరిగి 727 కోట్ల నుంచి 883 కోట్లకు పెరిగాయి. మార్జిన్29.2 శాతం నుంచి 32.2శాతంగా ఉంది. నికరలాభం 56.4శాతం పెరిగి 287కోట్లనుంచి 449కోట్లకు చేరింది. సంస్థాగతంగా ఆర్థిక పరిపుష్టి, కంపెనీ వివిధవిభాగాలకు విస్తరణకోసం కొత్తనిధులను సమీకరిస్తోంది. ఇందుకోసం క్యూఐపిద్వారానే ఐదువేల కోట్లు సమీకరించేలక్ష్యంతో ఉన్నట్లు టొరెంట్ ఫార్మా ప్రకటించింది.




## రికార్డ్ స్థాయిలో పెరిగిన విదేశీ నిల్వలు..

**ముంబై, మే 25:** దేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు దాని ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి 648.70 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది అంతకు ముందు వారంలో 644.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏప్రిల్ 12న, విదేశీ మారక నిల్వలు 648.56 బిలియన్ డాలర్లతో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల డేటాను విడుదల చేసింది. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. విదేశీ కరెన్సీ ఆస్తులలో కూడా బలమైన పెరుగుదల నమోదు అయింది. ఇది 3.36 బిలియన్ డాలర్లు పెరిగి 569.009 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగాయి. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్లకు చేరుకుంది. ఎస్టీఆర్ 113 మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లకు, ఐఎంఎఫ్ నిల్వలు 168 మిలియన్ డాలర్లు తగ్గి 4.32 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2021 సంవత్సరంలో కూడా విదేశీ మారక నిల్వలు రికార్డుస్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైంది. దీని కారణంగా వస్తువుల ధరలు బాగా పెరిగాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయిని స్థిరీకరించడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో పోలిస్తే క్షీణతనుఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీ మారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. అంతకు ముందు కరెన్సీ మార్కెట్లో ఒక డాలర్‌తో రూపాయి బలపడింది. 20పైసలు బలపడడంతో డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.09 వద్ద ముగిసింది.




## భారీ రిటర్న్‌లకు ఫ్లెక్సీకాప్ ఇన్వెస్ట్

**ముంబై, మే 25:** ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ ఫ్లెక్సిబిలిటీని అందిస్తాయి. ఇవి మ్యూచువల్ ఫండ్స్‌లోనే ఒక రకం. ఇవి వివిధ మార్కెట్ కేపిటలైజేషన్‌ల కంపెనీలలో పెట్టుబడి పెట్టేందుకు మిమ్మల్ని అనుమతిస్తాయి. ఈ ఫండ్ నిర్దిష్ట మార్కెట్ క్యాప్ సెగ్మెంట్‌పై దృష్టిసారించే సంప్రదాయ మ్యూచువల్ ఫండ్స్ కాకుండా, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ లేదా స్మాల్-క్యాప్‌పై దృష్టిసారించే సంప్రదాయ మ్యూచువల్ ఫండ్స్ కాకుండా, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-మిక్స్‌లో ఇన్వెస్ట్ చేసే స్వేచ్ఛను కలిగి ఉంటాయి. ఇది మార్కెట్ పరిస్థితులు, అవకాశాలు, వారి పెట్టుబడి వ్యూహం ఆధారంగా పోర్ట్‌ఫోలియోను డైనమిక్‌గా సర్దుబాటు చేయడానికి ఫండ్ మేనేజర్లకు అవకాశం ఇస్తుంది. ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లలో బెస్ట్ ఫీచర్ వివిధ మార్కెట్ కేపిటలైజేషన్‌లలో పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పించడమే. ఇదిమార్కెట్ పనితీరు, క్రమానుగత వృద్ధి అవకాశాల ఆధారంగా పెట్టుబడులనుమార్చడం ద్వారా ఫండ్ మేనేజర్ రాబడిని పెంచేందుకు అనుమతిస్తుంది. ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లు వివిధ రంగాలలో వైవిధ్యభరితంగా ఉంటాయి. వీటి సాయంతో ఫండ్ మేనేజ్‌మెంట్‌లో సహజక్రమశిక్షణలో సహాయపడే సెక్టార్ రొటేషన్‌ను చేపట్టవచ్చు. సంబంధిత సెక్టార్ ఫండ్‌లు స్థూల, వ్యాపారం, మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి సంబంధిత రంగ టెయిల్‌విండ్‌ల ఆధారంగా విస్తృత మార్కెట్‌లలో అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉండవచ్చు. వివిధ రంగాలు వేర్వేరు చక్రాల గుండా వెళతా యి. అందువల్ల సెక్టార్ ఫండ్స్ రిటర్న్ డైవర్సిఫైడ్ ఫండ్స్ కంటే ఎక్కువ అస్థిరతతో ఉండవచ్చు. మార్కెట్‌క్యాప్ మ్యాన్ డేట్ లేనందున ప్రతి రంగం కింద మార్కెట్స్ క్యాప్‌ను మరింత సౌలభ్యంతో నిర్వహించవచ్చు. లార్జ్ క్యాప్ వాల్యుయేషన్ మెరుగ్గా అనిపించినప్పుడు, ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లు లార్జ్ క్యాప్‌లపై లోడ్ అవుతాయి. ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లు సెక్టార్‌ల అంతటా వైవిధ్యభరితంగా ఉన్నప్పుడు వాల్యుయేషన్ కర్వ్‌లో వైవిధ్యభరితంగా ఉండవచ్చు. ఫ్లెక్సిక్యాప్ ఫండ్స్ వంటి డైవర్సి ఫైడ్ ఫండ్ కేటగిరీల విషయంలో డైవర్సిఫైడ్ ఫండ్‌ల కోసం బెంచ్‌మార్క్‌లు విస్తృతంగా ఉన్నందున వాటి సంబంధిత బెంచ్‌మార్క్‌ల నుంచి సెక్టార్, స్టాక్‌స్థాయి డీవియేషన్ లార్జ్‌క్యాప్ ఫండ్ల కంటే ఎక్కువగా ఉండవచ్చు.




## మారిషస్‌కు బియ్యం, ఖతార్‌కు ఉల్లి ఎగుమతి

**న్యూఢిల్లీ, మే 25:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పలు ఉత్పత్తుల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని సడలించడంతో వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలకు బియ్యం, ఉల్లిపాయలను అందించడానికి అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత్ నుంచి మారిషస్‌కు 14వేల టన్నుల బాస్మతీయేతర బియ్యాన్ని, ఖతార్‌కు 7,500టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేయాలని చూస్తున్నారు. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఏ) నుంచి ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు వెళ్లినట్లు తెలిసింది. మారిషస్‌కు 24వేల టన్నుల బాస్మతీయేతర బియ్యాన్ని, రాబోయే రెండు నెలల్లో ఖతార్‌కు 15వేల టన్నుల ఉల్లిపాయలను సరఫరా చేయాలని సిఫార్సు చేసినప్పటికీ, 14వేల టన్నుల బియ్యాన్ని మారిషస్‌కు ఎగుమతి చేయాలని కమిటీ నిర్ణయించింది. అయితే నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సిఇఎల్) ద్వారా చివరి నిర్ణయాన్ని ఉన్నత అధికారులు తీసుకుంటారని ఒక అధికారి తెలిపారు. దేశంలో బియ్యం, ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి, ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా అందించడానికి వాటి ఎగుమతులపై నిషేధం విధించారు. అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందు దీనిని ఎత్తివేసింది. బియ్యంపై నిషేధం ఉన్న కాలంలో భారత్ 2024 ఏప్రిల్ నుంచి మే మధ్యకాలంలో 1.75 మిలియన్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ఎగుమతి చేయగలిగింది. గత యేడాది ఇదే కాలంలో 2.35 మిలియన్ టన్నులుగా ఉంది. ఇక ఉల్లి విషయాన్ని వస్తే, 99,150 టన్నులకు ఆరు పొరుగు దేశాలకు, బంగ్లాదేశ్, యుఎఇ, భూటాన్, బహ్రెయిన్, మారిషస్, శ్రీలంకలకు ఎగుమతి సంస్థ ఎన్ఇసిఎల్ ద్వారా అందించింది.



## జీ-సోనీ డీల్ రద్దు..రూ.748 కోట్లు కట్టాల్సిందే!

**ముంబై, మే 25:** విలీన ఒప్పందాన్ని రద్దు చేసినందుకుగాను సోనీ పిక్చర్స్ నుంచి జీ ఎంటర్‌టైన్‌మెంట్ రూ.748 కోట్లు కోరుతుంది. ఈ మేరకు జీ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ ప్రకటన విడుదల చేసింది. 2021 డిసెంబర్ 22న జీ, సోనీ విలీనానికి ఒప్పందం కుదిరింది. 2023 ఆగస్టు 10న ఎన్‌సిఎల్‌టి ముంబై ధర్మాసనం సోనీ గ్రూప్ సంస్థలైన కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్, బంగ్లా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌తో విలీనానికి ఆమోదం కూడా తెలిపింది. ఇది 10 బిలియన్ డాలర్ల విలువైన మీడియా సంస్థ ఏర్పాటు చేస్తుందనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే డీల్ కుదిరిన రెండేళ్ల తర్వాత ఈ యేడాది జనవరి 22న విలీన ఒప్పందాన్ని సోనీ కార్పొరేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జెడ్ఇఇఎల్ విలీన షరతులను పాటించడం లేదని తెలిపింది. ఇన్వెస్టర్లను నమ్మించి చివరకు ఇలా డీల్‌కు రద్దు చేసుకోవడం పట్ల సోనీ నెట్‌వర్క్స్ ఇండియా నుంచి 90 మిలియన్ డాలర్ల టర్మినేషన్ ఫీజును జెడ్ఇఇఎల్ డిమాండ్ చేస్తుంది.




## వయాకామ్-స్టార్ ఇండియా విలీనం..

**న్యూఢిల్లీ, మే 25:** మీడియా వ్యాపారాలైన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనానికి ముందడుగు పడింది. ప్రతిపాదిత విలీనానికి సంబంధించి ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అనుమతి కోరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్ 18, ది వాల్ట్ డిస్నీ కంపెనీకి చెందిన స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వినోద వ్యాపారాలను విలీనం చేయనున్నామని, తద్వారా జాయింట్ వెంచర్ ఏర్పాటు కానుందని సిసిఐకు సమర్పించిన నోటీసులో పేర్కొంది. ఈ లావాదేవీల వల్ల దేశంలోని పోటీ వ్యాపారాలపై ఎలాంటి ప్రభావం పడబోదని రిలయన్స్ పేర్కొంది. దేశంలో స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పలు టివి ఛానెళ్లతో పాటు, ఒటిటి ప్లాట్‌ఫామ్‌ను నిర్వహిస్తోంది. వయాకామ్18 కూడా బ్రాడ్‌కాస్టింగ్ టెలివిజన్ ఛానెళ్ల వ్యాపారాలతో పాటు, ఓ ఒటీటీని కూడా నడుపుతోంది. దీంతో పాటు ప్రొడక్షన్, మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్‌లోనూ ఉంది. ఇరు సంస్థలు కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయాలని ఈ యేడాది ఫిబ్రవరిలో రిలయన్స్, వాల్ట్ డిస్నీ ఓ ఒప్పందానికి వచ్చిన విషయం విదితమే. ఈ డీల్ పూర్తయితే వివిధ భాషల్లో వందకుపైగా ఛానెల్లు, 2 ఓటీటీలు విలీన సంస్థ చేతిలో ఉంటాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.